



www.voodyam.com
Estd :1999

# వుదయం

శనివారం, అక్టోబర్ 25, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 251 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal





# అగ్నికి ఆహుతైన ట్రావెల్ బస్సు... దాదాపు 19 మంది సజీవ దహనం.

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వేమూరి కావేరి బస్సులో అగ్ని ప్రమాదం.
కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘటన.





కర్నూలు ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): అర్ధరాత్రి సమయం... అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయం... ఒక్కసారిగా అరుపులు కేకలు... ఏమి జరిగిందో తెలియక పోవడంతో దట్టంగా అలుముకున్న మంటలలో చిక్కుకొని దాదాపు 19 మంది సజీవ దహనం అయిన విషాద ఘటన కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వేమూరి కావేరి ఏసీ ట్రావెల్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్దకు వచ్చేసరికి ఓ బైకును ఢీకొంది. ఈ ఘటనలో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు చెలరేగడంతో బస్సులో ఉన్న తలుపులు తెరచుకోకపోవడంతో బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మంచి గాఢ నిద్రలో ఉన్నారు. ఈ క్రమంలో బస్సులో ఒక్కసారిగా మంటలు రావడంతో ఏమి జరిగిందోనని దిగ్గున మేలుకోవడంతో అప్పటికే మంటలు బస్సులో వ్యాపించాయి. బస్సులో ప్రయాణిస్తున్న వారిలో క్రింది సీట్లలో నిద్రిస్తున్న వారు బస్సు అద్దాలను పగలగొట్టి బయటకు వచ్చారు. పైన ఉన్న సీట్లలో నిద్రిస్తున్న ప్రయాణికులు బయటకు రాలేక అగ్నిలో సజీవ దహనమయ్యారు. ఈ ఘటనలో బస్సు నడుపుతున్న డ్రైవర్లు పరార్ అయినట్లు సమాచారం. అందరూ తేరుకునే సమయానికి దాదాపు 19 మంది సజీవ దహనమయ్యారు. ఈ ఘటనలో నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన ఒకే కుటుంబ సభ్యులు నలుగురు సజీవ దహనం కావడం విషాదఛాయలు అలముకున్నాయి. ఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకునే లోపే బస్సు పూర్తిగా కాలిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన వారిని కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. బస్సులో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నప్పటి సమయానికి దాదాపు 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. అగ్నికి ఆహుతైన బస్సులో సజీవ దహనమైన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**తరచుగా ప్రైవేటు బస్సుల్లో జరుగుతున్న ప్రమాదాలపై కొరవడిన పర్యవేక్షణ.**

ఇటీవల కాలంలో రాష్ట్రంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు ఉన్నాయి. రవాణా శాఖ అధికారులు మామూళ్లకు అలవాటు పడి ప్రైవేట్ బస్సులను తనిఖీలు చేయడం మరిచిపోయారనే విమర్శలు ఉన్నాయి. రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యానికి సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న సంఘటన అధికంగా ఉంది. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో ఇన్సూరెన్స్, ఫిట్నెస్ తదితర పత్రాలను తర్జుమా చేయించి ట్రావెల్ బస్సులను యాజమాన్యాలు తిప్పుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఒకే నంబర్ తో పదుల సంఖ్యల్లో బస్సులను యాజమాన్యాలు నడుపుతున్నా రవాణా శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో ప్రయాణికులకు భద్రత కరువైందని వాదన వినిపిస్తుంది. అర్హత లేని డ్రైవర్లు బస్సులు నడపడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారని వాదనా వినిపిస్తుంది. రాత్రి వేళల్లో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా బస్సులు నడుపుతుండడం ప్రమాదానికి ప్రథమ కారణమనే చర్చ నడుస్తుంది.



# భారత్‌లో పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా మార్చి, సాంకేతిక ఆవిష్కరణలు, సుస్థిరమైన సమగ్రాభివృద్ధి ద్వారా ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ సంకల్పమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా పర్యటనలో చివరి రోజు మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడిపారు. ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో మెల్ బోర్న్‌లో నిర్వహించిన సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర శ్రమ దాగి ఉందని తెలిపారు. భారతదేశంలో పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను పరిగణించాలని కోరారు. ఏపీలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉందన్నారు. రాష్ట్రంలో తాము చేపట్టిన పనులు పూర్తిచేయాలనే దృఢసంకల్పంతో ఉన్నామని, ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అధికారులు, నాయకులతో నిరంతరం ప్రాజెక్ట్ పురోగతిపై రోజువారీ పద్ధతిలో చర్చిస్తామని వెల్లడించారు. తమది జాతీయ దృక్పథం కలిగి ఉన్న పార్టీ అని, దేశ అభివృద్ధికి తోడ్పడే విధంగా తాము ఎప్పుడూ జాతీయ విధానాలపై సానుకూల ప్రభావం చూపామని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కలిసి రాష్ట్ర, కేంద్ర స్థాయిలో చేయాల్సిన విధానపరమైన మార్పులు గుర్తించి, వాటిని అమలుచేసే పనిలో ఉన్నామన్నారు.

## జమ్మూకశ్మీర్ రాజ్యసభ ఫలితాలు.. నేషనల్ కాన్ఫరెన్స్‌కు 3, బీజేపీకి 1

శ్రీనగర్ : జమ్మూకశ్మీర్ లో 370వ అధికరణ రద్దు తర్వాత రాజ్యసభ కు తొలిసారి శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగగా.. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని అధికార నేషనల్ కాన్ఫరెన్స్ 3 సీట్లు గెలుచుకుని సత్తా చాటింది. నాలుగో సీటును బీజేపీ దక్కించుకుని తమ ఉనికిని చాటుకుంది. మొత్తం 88 మంది ఎమ్మెల్యేలలో 86 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిర్బంధంలో ఉన్న ఎమ్మెల్యే మెహ్రాజ్ మాలిక్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. శ్రీనగర్ లెజిస్లేటివ్ అసెంబ్లీ కాంప్లెక్స్‌లో పోలింగ్ జరుగగా, సాయంత్రం ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించారు.



వుదయం



# క్రమశిక్షణతో విద్యను అభ్యసిం చినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలరు.

## ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

### సీఐ రాంనర్సింహారెడ్డి




ధర్మపురి, అక్టోబర్ 24(వుదయం విలేకరి):క్రమశిక్షణతో విద్యను అభ్యసిం చినప్పుడే ఉన్నత స్థాయికి చేరు కోగలరని సీఐ రాం నరసింహా రెడ్డి అన్నారు.శుక్రవారం ధర్మపురి పోలీస్ స్టేషన్లో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు పురస్కరించుకొని, సీఐ రాంనరసింహా రెడ్డి ఆధ్వర్యం లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించగా ప్రభుత్వ బాలికొ న్నత పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులు పోలీస్ స్టేషన్లో గల ఎస్ హెచ్ ఓ కార్యా లయం,రిసెప్షన్ సెంటర్, లాకప్, బెల్ ఆఫ్ ఆర్మ్,విహెచ్ఎఫ్ సెట్, డయల్ 100 సేవల పనితీరును ప్రత్యక్షంగా వీక్షించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థినులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి నప్పుడే ఉన్నత స్థాయి కి చేరుకోగలరని,శ్రద్ధగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు ఉదయ్ కుమార్, రవీందర్,100 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ

## రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొరిడే. విశ్వనాథ శర్మ




ధర్మపురి అక్టోబర్ 24(వుదయం విలేకరి): పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్ విజ్ఞప్తి మేరకు గతంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పని చేసి రిటైర్డ్ అయిన కొరిడే విశ్వ నాథశర్మ పాఠశాల అవసరాల నిమిత్తం సుమారు 20 వేల రూపా యల విలువ గల కంప్యూటర్ సిస్టమ్ ని బహుమతిగా అందజే శారు.ఈ సందర్భంగా వారికి పాఠశాల తరుపున కృతజ్ఞ తలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో దాత కుమారుడు కొరిడే అభిరా మ్,పాఠశాల ఉపాధ్యాయ బృందం కాసర్ల నరసింహ మూర్తి, వెంకట స్వామి, గొల్లపెల్లి గణేశ్, జాడి పద్మ, జ్యోతి, అతియా బేగం, ఆఫీస్ స్టాఫ్ సాయి,శ్రీనిధి తదిత రులు పాల్గొన్నారు.

# ఘనపురం మండలంలో పాఠశాలల తనిఖీలు



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలంలోని ఎం. జె. పి స్కూల్ మోడల్ స్కూల్ లను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్ మరియు తరగతి గదులను జడ్జి పరిశీలించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంచి నాణ్యతమైన భోజనం అందించాలని ,మంచి చదువు బోధించాలని, స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు.

అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలన్నారు. లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడంకోసం పరిశ్రమించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఘనపురం ఎస్ఐ ఆర్. అశోక్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మాగంటి సునీత గెలుపు కోసం విస్తృత ప్రచారం..

## ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు..



ములుగు ,అక్టోబర్ 24 (వుదయం ప్రతినిది) :జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాగంటి సునీతమ్మ గెలుపు కోసం ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుయూసిగూడ డివిజన్ వెంకటగిరి ఇన్చార్జి గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. మాగంటి సునీతమ్మ గెలుపు కోసం మాగంటి సునీతమ్మ బిడ్డలు మాగంటి అక్షర దిశర లతోపాల్గొని ప్రతి గడపకు ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించి తెలంగాణ జాతిపిత కెసిఆర్ నాయకత్వాన జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతమ్మ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య ఎండి వలీ బాబా వేల్పురి సత్యనారాయణ సాని కొమ్ము ఆదిరెడ్డి చిట్టిమల్ల సమ్మయ్య యలవర్తి శ్రీనివాసరావు కవ్వంపల్లి బాబు కొండూరి నరేష్ ఓదేలు అంకుష్ ప్రకాష్ రెడ్డి మరియు స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# 22 బ్రాండ్ షాపులకు గాను 755 అప్లికేషన్లు.

## నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి.



నర్సంపేట ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): నర్సంపేట డివిజన్లో నర్సంపేట ఎక్సైజ్ పరిధిలో2025 - 27 సంవత్సరాలకు వైన్ షాపుల నిర్వహణ కొరకు 22 షాపులకు గాను 755 దరఖాస్తులు వచ్చినట్లు నర్సంపేట ఎక్సైజ్ సిఐ నరేష్ రెడ్డి తెలియజేశారు. తేదీ 27- 10- 2025 సోమవారం రోజున వరంగల్ కలెక్టర్ ఆధ్వర్యంలో నాని గార్డెన్స్, ఉర్సుగుట్ట దగ్గర, వరంగల్ నందు దరఖాస్తుదారులందరి సమక్షంలో డ్రా తీయడం జరుగుతుందని దరఖాస్తుదారులందరు 27- 10- 2025 సోమవారం రోజున ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

# సంగెం కాలువ కట్టకు పడ్డ గండిని పూడ్చాలా ఆయకట్టు రైతుల ఆవేదన.



ఖానాపురం, అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):మండలంలోని బుధరావుపేట శివారు సంగె%శీ% కాల్వ మూల చుక్క బుర్ర దగ్గర గండి పడి వారం రోజులు కావస్తున్న నేటి వరకు ఇరిగేషన్ అధికారులు సందర్శించిన దాఖలాలు లేవని గండిని పూడ్చే అధికారులే లేరని చుట్టుపక్కల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి తక్షణమే గండిని పూడ్చి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆర్డీఓ



వరంగల్, అక్టోబర్ 24(వుదయం జిల్లా ప్రతినిధి): వరంగల్ ఆర్డీఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన టి.సుమా శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ను. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆర్ డి ఓ కు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రస్తుతం వరంగల్ ఆర్ డి ఓ గా నియమితులైన సుష్మా గతం లో పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా సేవలు అందించారు.

# జిల్లా గ్రంథాలయంలో మొక్కలు నాటవేత...

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ..



ములుగు అక్టోబర్ 24 (వుదయం ప్రతినిది) ములుగు జిల్లా గ్రంథాలయ కేంద్రంలో సిబ్బంది పాఠకులతో కలిసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మొక్కలు నాటడంజరిగింది.ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ కేంద్రంలో కొద్ది రోజుల క్రితమే రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా నూతన భవనాన్ని ప్రారంభించామని,గ్రంథాలయ కేంద్రంని మరింత అభివృద్ధి చేస్తామని వేసవి కాలంలో పాఠకులకు అనుకూలంగా వెచ్చదనం నుండి అలసటను దూరం చేయడానికి ఈ రోజు మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,సమ్మక, నిఖిల్,రాకేష్,జిల్లా నాయకులు లక్కీ, యూత్ నాయకులు గూడెపు రాకేష్ ,గ్రంథాలయంలో చదువుకునే పాఠకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి ఎస్సీ జాతీయ కోఆర్డినేటర్ గా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం నియామకం..



వర్ధన్నపేట అక్టోబర్ 24( వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నగారి ప్రీతీమ్ ఇటీవల అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం నేషనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన శుభసందర్భంగా హైదరాబాద్ లోని వారి స్వ గృహములో కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం రాష్ట్ర నాయకులు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమందించి శాలువాతో సన్మానించి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమములో టీపీసీసీ ఎస్సీ విభాగం కార్యదర్శి వరంగల్ ఉమ్మడి జిల్లాల ఎస్సీ విభాగం ఇంచార్జి దబ్బెట రమేష్ , ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్షం అశోక్ ,ఎస్సీ విభాగం జిల్లా నాయకులు ఆరూరి సాంబయ్య లు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బారి నుండి ప్రజలను కాపాడలేరా.?

## ప్రజా పాలనపై అధికారులకు పట్టింపు ఉన్నట్టా లేనట్టా.?



జయశంకర్ భూపాలపల్లి ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి):కోతుల బారి నుండి ప్రజలను కాపాడలేరా అంటూ అధికారుల నిర్లక్ష్యం పై మండలవ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి.ప్రతినిత్యం కోతులు నానా హంగామా సృష్టిస్తున్నా కళ్ళారా చూస్తున్న అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడంపై ప్రజా పాలనపై అధికారులకు పట్టింపు ఉన్నట్టా లేనట్టా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత ప్రభుత్వం హయాంలో పాలకులు స్పందించి కోతుల బెడదను ప్రజల ప్రధాన సమస్యగా గుర్తించి ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను పరిష్కరించేందుకు ముందుకు సాగారని,ప్రస్తుతం గ్రామాల్లో ప్రజాప్రతినిధి వ్యవస్థ లేకపోవడంతో అధికారుల చేతుల్లో నడుస్తున్న పాలన అస్తవ్యస్తంగా మారిందని ప్రజల సమస్యలను పట్టించుకునే నాధుడే లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.రోజూ ఎక్కడో ఒక చోట కోతుల బారిన పడి గాయపడుతున్న సంఘటనలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఏదో ఒక అవసరానికి మహిళలు వృద్ధులు చిన్నారులు బయటికి వెళ్లాలంటే ఎప్పుడూ కోతులు దాడి చేస్తాయో అంటూ జంకుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే కాక ఇంటి తలుపులు తెరిచి ఉంటే ఇంతో చొరబడి నానా హంగామా సృష్టిస్తున్నాయని,ఇంటి ఆవరణలో కూరగాయలు పండించుకుందామన్నా కోతులతో ఎలాంటి చెట్లు పెంచుకోలేని పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యాపారులు సైతం వ్యాపారం చేసుకోలేని పరిస్థితి కోతుల వల్ల దాపురించిదని చిరు వ్యాపారులు పండ్లను అమ్ముకోలేని పరిస్థితి తలెత్తుతోందని పళ్ళు అమ్మితే వచ్చే లాభం కన్నా కోతుల ద్వారా జరిగే నష్టం అధికం కావడంతో చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకమార్లు అటవీ, రెవెన్యూ శాఖ, గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా అధికారులలో ఎలాంటి చలనం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ అధికారులు తీరు చేతకానితనంగా పట్టి పట్టనట్టుగా ఉంటుందని కోతుల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా ప్రజల సమస్యలతో మాకేంటి అంటూ వ్యవహరించడం పట్ల అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తమౌతుంది.ఇదిలా ఉంటే ప్రజలంతా ఏకమై దశల వారి ఉద్యమాల ద్వారా కోతుల బెడద నుండి విముక్తి పొందడానికి సంఘటితంగా పోరాటాలు చేసి సమస్యను పరిష్కరించుకోవాలనే వాదనలు ప్రజల్లో వినిపిస్తున్నాయి ఏదేమైనాప్పటికీ సంబంధిత శాఖ అధికారులు కోతుల బెడద నుండి ప్రజలను కాపాడే విధంగా చర్యలు చేపడతారా లేక తమకు అవకాశం రాదా అంటూ ఎదురు చూస్తున్న ప్రజల ఆగ్రహానికి ఎవరు ఈ విధంగా బలి కావాల్సి వస్తుందో వేచి చూడాలి మరి.?

# బిట్స్ పాఠశాలలోని విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి..

## ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరసన.




భూపాలపల్లి ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బిట్స్ స్కూల్ లోనే విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన మెసేజ్లు పంపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ ముందు నిరసన.. టౌన్ అధ్యక్ష కార్యదర్శులు నందకిషోర్ వికాస్ మాట్లాడుతూ.జిల్లా కేంద్రంలోని బిట్స్ స్కూల్లోని విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తక్షణమే వారిని విధుల్లో నుంచి తొలగించాలని దాంతోపాటు విద్యార్థినిలను మెసేజ్లు పెట్టి ఇబ్బందికి గురి చేసిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి టౌన్ కమిటీ గా డిమాండ్ చేస్తున్నాము.తాము చదువు చెప్పే విద్యార్థినీల పట్ల విద్యార్థులను టార్గెట్ చేసుకొని వారిని సోషల్ మీడియాలో ఇబ్బందికరమైన మెసేజ్లు పెట్టి ఇబ్బంది గురి చేసిన వారిని తక్షణమే చట్టపరమైన చర్యలు వారిపై తీసుకోవాలని వారు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటన మరొకసారి జరగకుండా చూడాలని కోరారు.

# బాలాజీ ఇంటి గ్రేటెడ్ పాఠశాలను వెంటనే మూసివేయాలి.

## తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్.

## అక్రమఅరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.



భూపాలపల్లి ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బిట్స్ స్కూల్ ను వెంటనే మూసివేయాలని తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. పాఠశాలలో చదువుతున్న కొంతమంది విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా మెసేజ్లు పెడుతూ ఇబ్బందులకు గురిచేసిన ఉపాధ్యాయులను శిక్షించాలని, పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్కూల్ లైసెన్సును తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంటు ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి ఎస్పీ కే సాగర్ జిల్లా అధికారులు కోరారు. బిట్స్ స్కూల్ యాజమాన్యం అనుసరిస్తున్న విధానం పట్ల తెలంగాణ తెలుగుదేశం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ అందె భాస్కర చారి,తీవ్రంగా మండిపడ్డారు. ఈరోజు పాఠశాలను ముట్టడించే కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కే సాగర్ మాట్లాడుతూ తెలంగాణలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా బిట్స్ పాఠశాలపై పలుమార్లు జిల్లా విద్యాధికారి కి ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో పుట్టగొడుగుల ప్రైవేట్ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థులతో చెలగాటమాడుతున్నారని ఈ వ్యవహారాన్ని అధికార పార్టీ చూస్తూ మిన్న కుండిపోతుందన్నారు. పాఠశాలలో అర్హతలు లేకున్నా తక్కువ జీతాలతో ఉపాధ్యాయులను రిక్రూట్ చేసుకుని పిల్లల వద్ద అనేక రకాల ఫీజులు గుంజుతూ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులతో ఆటలాడుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు పాఠశాల యాజమాన్యాలకు తలొగ్గి విద్యార్థులు భవిష్యత్తు ను అగమ్య గోచరంగా మారుస్తున్నారన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులను నానుడి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాజ్ పురోహిత గణేష్ , తెలుగుదేశం పార్టీ తెలుగు నాడు విద్యార్థి విభాగం జిల్లా నాయకులు,ముఖ్య వంశీ కృష్ణ, తెలుగు యువత నాయకులు, గంధం రాకేష్, మామిడి శ్రీకాంత్,మహమ్మద్ అబ్బు, గంట అనిల్, ఓర్స్ పవన్, దారంగుల నితీష్, ఓర్స్ అరుణ్, దారంగుల జస్వంత్, వల్లపు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# చమురు కొనుగోళ్లను నిలిపివేయనున్న భారత్



రష్యా నుండి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేసేందుకు అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పునరుద్ఘాటించారు. ఈ ఏడాది చివరినాటికి చమురు కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేస్తుందని అన్నారు. ఇది ఒక ప్రక్రియ అని, నిలిపివేసేందుకు కొంత సమయం పడుతుందని అన్నారు. చమురు కొనుగోళ్లు, సుంకాలు సహా పలు అంశాలపై ట్రంప్ బుధవారం మీడియాతో మాట్లాడారు. చైనాను కూడా కొనుగోళ్లు నిలిపివేసేలా ఒప్పించేందుకు ప్రయత్నిస్తానని ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుతం రష్యా నుండి చైనా, భారత్‌లు అధికంగా చమురును కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. ''భారత్ రష్యా నుండి చమురు కొనుగోళ్లను నిలిపివేయనుంది. ఇది ఒక ప్రక్రియ. వెంటనే పూర్తి చేయడం సాధ్యం కాదు. ఈ ఏడాది చివరి నాటికి కొనుగోళ్లను నిలిపివేస్తారు. సుమారు 40శాతానికి పడిపోతాయి. నిన్న ప్రధాని మోడీ తనతో మాట్లాడారు'' అని అన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో జరగనున్న సమావేశంలో.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే మార్గాల గురించి చర్చిస్తానని ట్రంప్ పేర్కొన్నారు. ఈ చర్యను జిన్‌పింగ్ స్వాగతిస్తారని భావిస్తున్నానని అన్నారు. ఈ ఏడాది చివరలో దక్షిణ కొరియాలో జరగనున్న ఆసియా -పసిఫిక్ ఆర్థిక సహకార (ఎపిఇసి) శిఖరాగ్ర సమావేశంలో ట్రంప్, చైనా అధ్యక్షుడితో సమావేశం కానున్నారు. అమెరికా ఆర్థికంగా బలోపేతం కావడానికి సుంకాలు చాలా ముఖ్యమని అన్నారు. సుంకాలు లేకపోతే అమెరికా మూడవ ప్రపంచ దేశంగా మారుతుందని అన్నారు. సుంకాల విధింపుతో అమెరికా ధనిక, సురక్షితమైన దేశంగా నిలిచిందని .. లేకపోతే నవ్వులపాలయ్యేమని అన్నారు. సుంకాల విధింపుతో యుద్ధాలు కూడా నిలిచిపోయాయని అన్నారు. తాను ఎనిమిది యుద్ధాలను పరిష్కరించానని, ఎనిమిదింటిలో ఐదు లేదా ఆరు యుద్ధాలు సుంకాలతోనే అడ్డుకున్నానని అన్నారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని నిలిపివేసేందుకు కూడా తాను సహాయం చేశానని అన్నారు.

# పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌కి సవాల్ విసిరిన తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్



పాకిస్థాన్‌ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌ను లక్ష్యంగా చేసుకుని తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) తీవ్రవాదసంస్థ సవాల్ విసిరింది. ''సాధారణ సైనికులను చనిపోయేందుకు పంపడం ఆపి, ధైర్యముంటే ఉన్నతాధికారులు యుద్ధ క్షేత్రంలోకి రావాలి'' అంటూ ఆ సంస్థకు చెందిన ఓ కీలక కమాండర్ హెచ్చరికలు జారీ చేశాడు. ఈ మేరకు విడుదల చేసిన వరుస వీడియోలు పాకిస్థాన్ సైనిక నాయకత్వాన్ని తీవ్ర ఇరకాటంలోకి నెట్టాయి. పాక్ అధికారుల సమాచారం ప్రకారం, వీడియోలో కనిపించిన వ్యక్తిని టీటీపీ సీనియర్ కమాండర్ కాజిమ్‌గా గుర్తించారు. ''నువ్వు నిజమైన మగాడివైతే మాతో పోరాడు. తల్లిపాలు తాగిన వాడివైతే మాతో యుద్ధం చెయ్'' అంటూ అతడు నేరుగా ఆర్మీ చీఫ్‌ను ఉద్దేశించి సవాలు విసిరాడు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన పాకిస్థాన్ ప్రభుత్వం, ఈ నెల 21న కమాండర్ కాజిమ్ ఆచూకీ తెలిపిన వారికి 10 కోట్ల పాకిస్థానీ రూపాయల (పీకేఆర్) రివార్డును ప్రకటించింది. ఈ నెల 8న ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం జిల్లాలో పాక్ సైన్యంపై జరిపిన మెరుపుదాడికి సంబంధించిన దృశ్యాలను కూడా టీటీపీ విడుదల చేసింది. ఈ దాడిలో 22 మంది సైనికులను హతమార్చామని, వారి ఆయుధాలు, వాహనాలను స్వాధీనం చేసుకున్నామని టీటీపీ ప్రకటించింది. అయితే, ఈ ఘటనలో 11 మంది సైనికులు మాత్రమే మరణించారని పాకిస్థాన్ సైన్యం అధికారికంగా అంగీకరించింది.

# ఆయుధాలు, సైనిక హార్డ్‌వేర్ కొనుగోలుకు కేంద్రం ఆమోదం



న్యూఢిల్లీ : రూ. 79 వేల కోట్ల విలువైన ఆయుధాలు, సైనిక హార్డ్‌వేర్ కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం గురువారం ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా క్షిపణులు, యుద్ధ నౌకలతో పాటు ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్, అధునిక నిఘా వ్యవస్థలు మొదలైనవి కొనుగోలు చేయనున్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన డిఫెన్స్ ఎక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్ తరువాత ఆయుధాల కొనుగోలుకు సంబంధించి ఇది భారీ నిర్ణయం. ఆగస్టు 5న రూ. 67 వేల కోట్ల విలువైన ఆయుధాల కొనుగోలుకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. గురువారం ఆమోదించిన కొనుగోలులో నౌకాదళం కోసం ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్ (ఎల్‌పీడీలు), 30 మీమీ నావల్ సర్ఫేస్ గన్స్ (ఎన్ఎస్‌జిలు), అడ్వాన్స్‌డ్ లైట్ వెయిట్ టార్పెడోలు (ఎఎల్‌డబ్ల్యూటీలు) వంటి ఆయుధాలు వున్నాయి. వీటిలో ఎల్‌పిడిలను నౌకదళం, వైమానిక దళం కూడా కార్యక్రమలను నిర్వహించడానికి ఉపయోగపడతాయని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే సైన్యం కోసం నాగ్ క్షిపణి వ్యవస్థ (ట్రాక్డ్) ఎంకె-2 (ఎన్ఎఎంఐఎస్), గ్రౌండ్-బేస్డ్ మొబైల్ ఇఎల్ఐఎన్‌టి (ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్ సిస్టం), హై-మొబిలిటి వెహికల్స్ (హెచ్ఎంవిలు) కొనుగోలుకు ఆమోదం తెలిపారు. అలాగే, వైమానిక దళం కోసం సహకార లాంగ్ రేంజ్ టార్గెట్ సాచురేషన్/డిస్ట్రక్షన్ సిస్టమ్ (సిఎల్ఆర్‌టిఎస్/డిఎస్) కొనుగోలుకు కూడా డిఎసి ఆమోదం తెలిపింది.

# 10 కంటే ఎక్కువ రాష్ట్రాల్లో పాన్-ఇండియా 'సర్'




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటర్ల జాబితా అమలు కోసం భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ ప్రక్రియ ప్రకారం.. మొదటి దశ ఎన్నికలు జరగనున్న అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌తో సహా 10 కంటే ఎక్కువ రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అమలు చేయనున్నట్టు సంకేతాలిచ్చింది. గురువారం ఢిల్లీలో ముగిసిన రెండు రోజుల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల (సీఈఓ) సమావేశంలో పాన్-ఇండియా సర్ కోసం అన్ని రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల సంసిద్ధతను ఈసీఐ సమీక్షించింది. ఈ విషయాన్ని చర్చించి షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకుంటుందని, ఇది త్వరలో ప్రకటించబడుతుందని ఈసీ వర్గాలు తెలిపాయి. 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ ,పశ్చిమ బెంగాల్‌లతో ప్రారంభించి ఈ ప్రక్రియను రెండు దశల్లో ప్రారంభించాలని భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న , శీతాకాలంలో కఠినమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉన్న రాష్ట్రాలను తరువాతి దశల్లో పరిష్కరిస్తారు.

# రష్యాపై ట్రంప్ కఠిన చర్యలు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు విషయంలో ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు. రష్యాను ఎలాగైన కట్టడి చేయాలనే ఆలోచనలో ఉన్న డోనాల్డ్ ట్రంప్.. మాస్కోపై కఠిన చర్యలకు దిగారు. రష్యాలోని రెండు అతిపెద్ద ఆయిల్ కంపెనీలు రోస్నెఫ్ట్, లుకోయిల్‌లపై ఆంక్షలు విధించారు. రష్యా ఆయిల్ కంపెనీలను టార్గెట్ చేసుకుంటూ విధించిన ఈ ఆంక్షలపై యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకటన చేసింది. ఇప్పటి వరకు రష్యా ఎనర్జీ సెక్టార్ (ఆయిల్, గ్యాస్ వంటివి)పై భారీ ఆంక్షలు విధించేందుకు యుఎస్ ప్రభుత్వం వెనుకాడేది. ట్రంప్, పుతిన్ ల మధ్య హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో జరగాల్సిన భేటీ అనూహ్యంగా రద్దు కావటం, మరోపక్క రష్యా అణువిన్యాసాలు చేపడుతున్న తరుణంలో అమెరికా నుంచి ఈ ఆంక్షల నిర్ణయం రావటం గమనార్హం. తాజా ఆంక్షలతో యుఎస్ కంపెనీలు, వ్యాపారవేత్తలు సదరు ఆయిల్ కంపెనీలతో వ్యాపారం చేయలేరు. యుఎస్ రెండోసారి ఆంక్షలు విధించేందుకు కూడా సంకేతాలు పంపుతున్నది. అమెరికా ఆంక్షల నిర్ణయంతో చమురు ధరలు పెరిగి అంతర్జాతీయ మార్కెట్‌పై ప్రభావం పడిందని విశ్లేషకులు, నిపుణులు చెప్తున్నారు. రష్యా ఆదాయ వనరును దెబ్బ కొట్టాలని ట్రంప్ భావిస్తున్నాడు. చమురు ద్వారా రష్యాకు వచ్చే రెవెన్యూను క్రమంగా తగ్గించాలని ప్రయత్నిస్తున్నాడు. రష్యా నుంచి చమురు కొంటున్న పలు దేశాలపై ఆంక్షలు, సుంకాలు విధిస్తున్నాడు. భారత్, చైనాలపై అమెరికా సుంకాలు విధించిన విషయం విదితమే. ప్రస్తుతం అమెరికా ఆంక్షలు విధించిన రోస్నెఫ్ట్, లుకోయిల్‌లు రష్యా ఆయిల్ అవుట్‌పుట్‌లో భారీ వాటాను కలిగి ఉండటమేగాక ఆ దేశానికి పెద్ద ఎత్తున రెవెన్యూకు కారణమవుతున్నాయి.

# అమెరికాలో రోడ్ ఆక్సిడెంట్.. భారతీయుడు అరెస్ట్

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదానికి కారణం అయిన జషన్‌ప్రీత్ సింగ్ అనే భారతీయుణ్ణి పోలీసులు అరెస్ట్ చేసారు. కాలిఫోర్నియాలో జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఆ ఘటనలో సింగ్ కూడా గాయపడగా... ట్రక్ నడుపుతోన్న సమయంలో అతడు డ్రగ్స్ మత్తులో ఉన్నాడని వైద్యులు నిర్ధారించారని హైవే పెట్రోలింగ్ అధికారి తెలియజేసారు. అలాగే ట్రాఫిక్‌లో కూడా బ్రేక్స్ వేయలేదని ట్రక్ డ్యాష్‌క్యామ్ రికార్డింగ్‌ను బట్టి తెలుస్తోందన్నారు. జషన్‌ప్రీత్ సింగ్ అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించాడని అని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. 2022లోనే అమెరికాకు రాగా.. అప్పుడు కాలిఫోర్నియాలోని బోర్డర్ పెట్రోల్ ఏజెంట్లు అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ పెండింగ్‌లో ఉండటంతో అతడిని విడుదల చేశారు. అతడి వద్ద లీగల్ పేపర్స్ ఏవీ లేవని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తాజాగా ధ్రువీకరించింది. ఇదిలా ఉంటే.. ఆగస్టులోనూ ఇదే తరహా ఘటన జరిగింది. ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఘటనకు కారణమైన హర్జిందర్ సింగ్ కూడా ఇల్లీగల్ ఇమిగ్రెంట్ అని పోలీసులు గుర్తించారు. అప్పటినుంచి విదేశీ ట్రక్ డ్రైవర్లపై అమెరికా మరిన్ని కఠిన నిబంధనలు విధించింది.

# లడఖ్ చర్చలు పున:ప్రారంభం


లడఖ్ : అనేక నిరసనలు, అల్లర్ల అనంతరం లడఖ్ చర్చలు పున:ప్రారంభమయ్యాయి. ఆర్టికల్ 371 కింద ప్రత్యేక నిబంధనలను పరిగణలోకి తీసుకుంటామని కేంద్రం తెలిపింది. కేంద్ర హెూం మంత్రిత్వశాఖ అధికారులతో సమావేశం తర్వాత అపెక్స్ బాడీ లేహ్, కార్గిల్ డెమొక్రాటిక్ అలయన్స్ ఈ విషయాన్ని తెలిపాయి. లడఖ్‌కు రాజ్యాంగ రక్షణలు కోరుతూ ఈ రెండు పౌర సమాజ సంకీర్ణాలు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న విషయం విదితమే. లడఖ్‌కు రాజ్యాంగ రక్షణలు కోరుతూ జరిగిన నిరసనల్లో పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగిన దాదాపు ఒక నెల తర్వాత ఈ రెండు పౌర సంఘాలు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశమయ్యాయి. దీంతో తిరిగి చర్చలు ప్రారంభమయ్యాయి. గత మూడేండ్ల నుంచి కేంద్ర పాలనకు వ్యతిరేకంగా లడక్ ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు చేస్తున్నారు. రాష్ట్ర హెూదా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ భూభాగం, సంస్కృతి, వనరులకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని కోరుతున్నారు. దీంతో ఈ డిమాండ్ల విషయంలో తాజాగా నిరసనలు తీవ్ర రూపం దాల్చిన విషయం విదితమే. 2019 ఆగస్టు 5న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం.. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హెూదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసి.. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అందులో ఒకటి జమ్మూ కాశ్మీర్ కాగా.. ఇంకోటి లడఖ్. ఆ సమయంలో లేహ్‌లో చాలా మంది ఈ నిర్ణయాన్ని స్వాగతించినప్పటికీ.. ఏడాదిలోపే కేంద్రం నేతృత్వంలోని లెఫ్టినెంట్ గవర్నర్ పాలనలో రాజకీయ శూన్యత ఏర్పడిందని పేర్కొంటూ ఆందోళనలు మొదలయ్యాయి. అయితే తాజా పరిణామంపై పౌర సంఘాలు తమ వైఖరిని స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రహెూదా, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ కింద చేర్చాలన్న తమ డిమాండ్లను వారు పునరుద్ఘాటిస్తున్నారు.

# న్యూజిలాండ్‌లో ఉద్యోగుల మెగా సమ్మె..




న్యూజిలాండ్‌లో ఉద్యోగులు మెగా సమ్మె చేపట్టారు. గురువారం దేశ వ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ప్రధాన పట్టణాల్లో నిరసనకారులు ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని వారు నినదించారు. సమ్మెతో ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. ప్రధాన పట్టణాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రభుత్వ హాస్పటల్స్, పాఠశాలలు, నగర కౌన్సిల్ కార్యాలయాలు, సలహా విభాగాలు, స్థానిక సేవా కేంద్రాలతో పాటు అగ్నిమాపక కేంద్రాలు మూతపడ్డాయి. గత నాలుగు శతాబ్దాల కాలంలో ఇదే అతిపెద్ద సమ్మెగా రికార్డు సృష్టించింది. ఈ సమ్మెకు అసోసియేషన్ ఆఫ్ మెడికల్ స్పెషలిస్టు (ఎఎస్ఎంఎస్), ది న్యూజిల్యాండ్ నర్స్ ఆర్గనైజేషన్ (ఎన్‌జెడ్ఎన్ఒ), పబ్లిక్ సర్వీస్ అసోసియేషన్ (పిఎస్ఒ), ఉపాధ్యాయ, పాఠశాల సిబ్బంది యూనియన్లు నాయకత్వం వహించాయి. ఈ సందర్భంగా ఎఎస్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ సిల్వియా అక్లాండ్‌లోని అయోటియా స్కేర్‌వద్ద జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో నిధులు తగ్గించడంతో ప్రమాణాలు పడిపోయాయని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ మీడియాతో మాట్లాడుతూ దేశం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఆందోళనలు చేయడం సరికాదని అన్నారు. ప్రధాని వ్యాఖ్యలపై యూనియన్ నేతలు స్పందిస్తూ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ ఆందోళనలు కొనసాగుతాయని ప్రకటించారు.

# వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమిస్తే శాంతి ఒప్పందానికి ముప్పే!



వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించుకోవడానికి ఇజ్రాయిల్ తీసుకుంటున్న చర్యల వల్ల గాజా శాంతి ఒప్పందానికి ముప్పు ఎదురవుతుందని అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో హెచ్చరించారు. వెస్ట్‌బ్యాంక్‌ను స్వాధీనం చేసుకునే దిశగా ఇజ్రాయిల్ పార్లమెంట్ తీసుకుంటున్న చర్యలతో గాజాలో యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ చేపట్టిన ప్రణాళిక ప్రమాదంలో పడుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో జరిగేది ఓటింగ్ అయినా, తాము ఈ చర్యకు ఇప్పుడు మద్దతు ప్రకటించలేమని ట్రంప్ స్పష్టం చేశారని తెలిపారు.. దీనివల్ల శాంతి ఒప్పందానికి ముప్పు కలిగించే అవకాశం వుందని భావిస్తున్నామన్నారు. బుధవారం ఆయన ఇజ్రాయిల్‌కు బయలుదేరే ముందు మీడియాతో మాట్లాడారు. గాజాకాల్పుల విరమణఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత మార్క్ రూబియో ఇజ్రాయిల్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌పై ఇజ్రాయిల్ సార్వభౌమత్వాన్ని రుద్దేందుకు ఉద్దేశించిన ప్రాథమిక బిల్లును ఇజ్రాయిల్ పార్లమెంట్ ఆమోదించింది.

పాలస్తీనా భూభాగాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఉద్దేశించిన ఈ బిల్లు అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోంది. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ, ఆయన నేతృత్వంలోని లికుడ్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు నటిస్తున్నప్పటికీ, బిల్లు రెండో దశకు చేరుకుంది. బిల్లు చట్టంగా మారాలంటే నాలుగు సార్లు పార్లమెంటు ఆమోదం పొందాల్సి ఉంటుంది. మొదటి సారి జరిగిన ఓటింగులో బిల్లును 25 మంది సమర్థించగా, 24 మంది వ్యతిరేకించారు. ఇజ్రాయిల్ పార్లమెంటులో 120మంది సభ్యులు ఉన్నారు. నెతన్యాహూ భాగస్వామ్య పార్టీలకు చెందిన కొందరు సభ్యులు బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. జాతీయ భద్రతా శాఖ మంత్రి ఇతామర్ బెన్-గ్విర్ నేతృత్వంలోని జెవిష్ పవర్ పార్టీ, ఆర్థిక మంత్రి బెజాలెల్ స్మోట్రిచ్ నాయకత్వంలోని రెలిజియస్ జియోనిజం ఫ్యాక్షన్ సభ్యులు కొందరు బిల్లును సమర్థించారు. లికుడ్ పార్టీకి చెందిన పలువురు సభ్యులు గైర్హాజరయ్యారు. కొందరు సభలో వున్నప్పటికీ ఓటేయలేదు. ఒక సభ్యుడు నెతన్యాహూను ధిక్కరించి బిల్లుకు అనుకూలంగా ఓటేశారు.

# విమానాల్లో పవర్‌బ్యాంక్ తీసుకెళ్లొద్దు!




న్యూఢిల్లీ: ఇటీవల ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానంలో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రయాణికుల భద్రత దృష్టిలో ఉంచుకుని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా విమానాల్లో పవర్‌బ్యాంకులు తీసుకెళ్లడంపై నిషేధం విధించే దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. పవర్‌బ్యాంక్‌ను అనుమతించడంపై ఇకపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు మార్గదర్శకాలు రూపొందించేందుకు.. అంతార్జాతీయంగా వివిధ దేశాలు అనుసరిస్తున్న పద్ధతులు, సాంకేతిక అంశాలను డీజీసీఏ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఢిల్లీ విమానాశ్రయంలో ఇండిగో విమానంలో పవర్‌బ్యాంక్ కారణంగా స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. విమానం రన్‌వైకి వస్తున్న సమయంలో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. మంటలను ఆర్పేయడంతో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. అయితే ఓ ప్రయాణికుడి వద్ద ఉన్న ఎలక్ట్రిక్ పరికరం పేలడం వల్లే విమానంలో మంటలు చెలరేగాయని అధికారులు తెలిపారు. తర్వాత విమానంలో భద్రతా తనిఖీలు పూర్తి చేసి అనుమతించామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే విమానాల్లో పవర్‌బ్యాంక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలా లేదా వాటి సామర్థ్యంపై పరిమితులు విధించాలా అనే విషయంపై డీజీసీఏ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా భద్రతా ప్రమాణాలు పాటించని పవర్ బ్యాంకులను మాత్రమే నిషేధించడం వంటి అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ ఇప్పటికే కఠిననిబంధనలు అమలు చేస్తున్నాయి. తమ విమానాల్లో పవర్ బ్యాంకుల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ ఇటీవల ఎమిరేట్స్ సంస్థ నిర్ణయం తీసుకుంది. 100 వాట్-అవర్‌ల కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌లకు మాత్రమే అనుమతి ఇచ్చింది. కాగా, ప్రయాణ సమయంలో వాటిని ఛార్జ్ చేయడం.. వాటితో వివిధ పరికరాలకు కనెక్ట్ చేయడంపై నిషేధం విధించింది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ కూడా ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇలాంటి నిబంధనలే అమలులోకి తీసుకొచ్చింది. పసిఫిక్, ఖతార్ ఎయిర్‌వేస్ సంస్థలు విమానాల్లో పవర్‌బ్యాంక్‌ల వినియోగంపై మార్గదర్శకాలు జారీ చేశాయి.

# ఇండియా బ్లాక్ సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్



న్యూఢిల్లీ: బీహార్‌లో ఎన్నికల వేడి రాజుకుంది. నేతల ప్రచారాలు, అభ్యర్థుల నామినేషన్లు కోలాహలంగా జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీలు ప్రచారాలను ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష ఇండియా బ్లాక్ తమ సీఎం అభ్యర్థిని ప్రకటించింది. దీంతో అధికార ఎన్డీఏకు సవాల్ విసిరింది. ఎన్డీఏ సీఎం అభ్యర్థి ఎవరంటూ ప్రశ్నిస్తోంది. అలాగే ఎన్నికలకు ముందు ఇండియా బ్లాక్ భాగస్వామ్య పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలకు ముగింపు పలికి ఐక్యతను ప్రదర్శించేందుకు ప్రయత్నంగా దీనిని భావిస్తున్నారు. ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ పేరును కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్‌గెహ్లాట్ ప్రకటించారు. గురువారం పాట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలను సంప్రదించిన అనంతరం తేజస్వీయాదవ్‌ను ప్రతిపక్ష కూటమి తరపు సీఎం అభ్యర్థిగా ఎన్నుకోవాలని నిర్ణయించామని తెలిపారు. వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అధ్యక్షుడు ముఖేశ్ సహానీని ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నుకున్నట్టు తెలిపారు. అలాగే ఇతర వర్గాల నుంచి మరో డిప్యూటీ సీఎం ఉంటారని తెలిపారు. సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ యువకుడని, ఆయనకు సుదీర్ఘ భవిష్యత్తు ఉన్నదని అన్నారు. బీహార్‌లో సంక్లిష్ట సామాజిక నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. దేశంలో అనేక సమస్యలు ఉన్నాయని, అయినా అధికార ఎన్డీఏ కూటమికి పట్టింపులేదని విమర్శించారు. ఎన్డీఏ సర్కారు పాలనాతీరు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ సర్కారు తీరుతో నిరుద్యోగం పెరిగిపోయిందని విమర్శించారు. అధికార కూటమి పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, మార్పు కోరుకుంటున్నారని అన్నారు. తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ ఇది తమకు పెద్ద సమస్య కాదని, కానీ మీడియా ఊహాగానాలు అధికంగా ఉన్నందున, తాము సీఎం అభ్యర్థిపై స్పష్టత ఇవ్వాలని నిర్ణయించు కున్నామని తెలిపారు.

# తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్!

న్యూఢిల్లీ: తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ప్రస్తుత సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో తదుపరి ప్రధాన న్యాయమూర్తిని నియమించే ప్రక్రియను ప్రభుత్వం గురువారం ప్రారంభించిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సిజెఐ జస్టిస్ గవాయ్ తదుపరి సిజెఐని పేర్కొనమని కోరుతూ రాసిన లేఖను శుక్రవారం అందించనున్నట్టు తెలిసింది. సంప్రదాయకంగా సిజెఐగా ఉన్నవారు 65 ఏళ్ల వయసు పూర్తయి, పదవీ విరమణ చేయడానికి ఒక నెల ముందు లేఖ పంపుతారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రస్తుత సిజెఐ తరువాత అత్యంత సీనియర్ న్యాయమూర్తి కావడంతో ఆయనే సుప్రీంకోర్టు సిజెఐ అయ్యే అవకాశం ఉంది. ఆయన నవంబర్ 24న నియమితులై, 2027 ఫిబ్రవరి 9 వరకు దాదాపు 15 నెలల పాటు ఆ పదవిలో ఉండే అవకాశముంది.

హృదయం



## సంపాదకీయం

# ఆందోళనకరంగా ప్రపంచ ఆర్థికం

కోవిడ్ –19 దాపురించిన నాటి నుంచి నేటి వరకు దాదాపు అన్ని దేశాలు ఆర్థిక అస్థిరత్వంతో తల్లడిల్లుతున్నాయి. నేటికీ చాలా దేశాల్లో పూర్తి స్థాయిలో వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాలు పుంజుకోలేదు..ప్రజల్లో కొనుగోలు శక్తి క్షీణించింది.. ముఖ్యంగా మన దేశంలో పేద మధ్యతర గతి ప్రజలు కరోనా వైరస్ సృష్టించిన విలయతాండవం నుంచి నేటికీ తేరుకోలేదు..వలస వెళ్లిన వారు స్వస్థలాలకు చేరుకుని, తిరిగి వెళ్ళలేదు.. దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారు...అల్ప ఉపాధితో కాలం గడుపు తున్నారు. దీనికి తోడు అధిక ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుదలతో బ్రతుకులు బహు భారంగా మారాయి.. నిన్నటి వరకూ జీఎస్‌టీ భారం.. ఇదే సమయంలో విద్యా, వైద్య వైద్యం ప్రైవేటీకరణ కారణంగా, సంపాదించిన ఆదాయం కాస్త వీటిపై ఖర్చు చేయడం ద్వారా, దాదాపు డెబ్బై శాతం కుటుంబాలు అప్పులు ఊబిలో చిక్కుకుపోయాయి.. దేశంలో నేటికీ ఎనభై శాతం మంది ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్, ఉచిత బియ్యం పథకంపై జీవనం సాగిస్తున్నారు.. అయితే విచిత్రంగా దేశంలో మిలియనీర్లు, బిలియనీర్ల సంఖ్య పెరిగింది.. సంపద కేంద్రీకృతం అయింది. ముఖ్యంగా జీడీపీ పెరుగుతోంది.. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోంది.. వాస్తవానికి ఈ జీడీపీకి, దేశంలో ఎనభై శాతం ఉన్న పేద మధ్యతరగతి ప్రజల ఆదాయానికి, జీవన ప్రమాణాలకు, ఆర్థిక పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉంది. నేటికీ పేదరికం భారీ స్థాయిలో ఉంది. చాలా మంది వేతనాలు కనీసం మూడు పూటలా భోజనం చేయడానికి సరిపోవడం లేదనేది కఠోర వాస్తవం... ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0తో పలు వస్తువులపై పన్నులను తగ్గించినా, ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగలేదు అని గణాంకాలు చెబుతున్నాయి.. దీనిని బట్టి చూస్తే మన దేశంలో ప్రజల ఆర్థిక పరిస్థితిని, కొనుగోలు శక్తిని అంచనా వేయవచ్చు. మొదటగా కరోనా వైరస్ సృష్టించిన విలయ తాండవం.. తదుపరి రష్యా – ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ – పాలస్తీనా గాజాపై యుద్ధం, ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలు.. మొత్తం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయి... అమెరికా డాలర్ విలువ క్షీణిస్తుంది. అమెరికా ఆంక్షల వల్ల యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. చైనాలో పరిస్థితి గోప్యంగా ఉన్నా, కొంతమేరకు అక్కడ వస్తు ఎగుమతులు లేక పరిశ్రమలు మూతపడ్డాయి అని నిఘా వర్గాలు తెలుపుతున్నా యి.. ఇక 'జపాన్' లో వృద్ధ జనాభా ఎక్కువగా ఉండడంతో శ్రామిక శక్తి తగ్గుతుంది.. ఇక మన ఇరుగు పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్, మయన్మార్ రాజకీయ అస్థిరత్వంతో వాటి ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. కొన్ని దేశాలు మినహా, దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలు ఇదే పరిస్థితి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ దేశాల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగు పరుచుకోవాలి అంటే ముఖ్యంగా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, స్నేహ సంబంధాలు మెరుగు పరుచుకోవాలి. ఆధిపత్య ధోరణి తగ్గించుకోవాలి.. అన్ని దేశాలు ఒకరికి ఒకరు సహకరించుకోవాలి. ఎగుమతి దిగుమతి సుంకాలు అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో ఉండాలి. వలస వ్యతిరేకత ఉండరాదు.. ప్రతీకార సుంకాలతో పగలు పెంచుకోరాదు.. ముఖ్యంగా యుద్ధాలు జోలికి పోకుండా, సమస్యలను చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలి. అగ్రదేశాలు ఆదర్శంగా ఉండాలి.. అంతేకాని అజమాయిషీ, ఇతర దేశాలపై అధికారం చెలాయించడానికి ప్రయత్నం చేయరాదు. అలాగే ఆయా దేశాల్లో ఉన్న అంతర్గత బహిర్గత సమస్యలను చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలి.. ఇరుగు పొరుగు దేశాల మధ్య సత్ సంబంధాలు కలిగి ఉండాలి.

ప్రభుత్వ రంగ ఆధీనంలో కీలక రంగాలు ఉండాలి. ఉచిత పథకాలకు స్వస్తి పలకాలి.. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంచాలి. విద్యా, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి.. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. రైతులకు భరోసా కల్పించాలి.. అప్పుడు మాత్రమే ప్రతీ దేశం స్వయం సమృద్ధి చెందుతాయి.. ప్రజలు యువత ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతాయి.. ఆర్థిక అస్థిరత్వం తొలగిపోవాలంటే అన్ని దేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలి.. అప్పుడు మాత్రమే గ్లోబల్ ఎకానమీ గ్లోరిగా ఉంటుంది..

## తెలంగాణకే తలమానికమైన

# ధర్మపురి నాటక సంస్థ



తెలంగాణలోనే మొదటిదిగా, తెలంగాణకే తలమానికంగా, ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీలక్ష్మనరసింహ నాట్యమండలి గత 90 సంవత్సరాలుగా, కళామతల్లికి ఎనలేని సేవలందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సనాతన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు నిలయమైన ఈ క్షేత్రంలో, 1936లో ప్రారంభమైన నాటక సంస్థ 3 తరాల నటులతో పలు పౌరాణిక సాంఘిక చారిత్రక నాటకాలు–నాటికలు ప్రదర్శిస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ప్రజాభిమానాన్ని చూర గొన్నది. గోదావరి తీరస్థ ప్రాచీన తీర్థము, పుణ్య క్షేత్రము అయిన ధర్మపురి పట్టణం, వేల సంవత్సరాల నుండి ఉజ్వల సాంస్కృతిక, వైదిక, నాగరికత, కలిగివున్న క్షేత్రంగా... ఆర్ష విద్యతో పాటు, సంగీతాది లలిత కళలకు నిలయంగా వాసికెక్కింది. తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యం అంతగా లేక, స్తబ్దంగా ఉన్న రోజుల్లో, స్థానికుల సహకారంతో స్థాపించబడిన నాటక సంస్థ, తెలంగాణ లోనే మొదటిదిగా నిలువ కలిగింది. ఇది ప్రారంభం అయ్యే నాటికి తెలుగు భాషకు విలువ లేని "ఉర్దూ రాజభాష"గా గల నిజాం రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు... భారతీయ సంస్కృతికి, సాంప్రదాయాలకు, కళలకు విలువ ఇవ్వని కేంద్ర ఆంగ్ల ప్రభుత్వం మరోవైపు, అననుకూల వాతావరణం ఉండేది. అయినా స్థానికుల అభిమానం, ధనం, సేవాభావం, ఈ సంస్థకు ఊపిరి పోసాయి. కీర్తిశేషులు కాసర్ల వెంకట రాజయ్య శిక్షణలో, దర్శకత్వంలో, తొలి తరం నటులు "సతీ సావిత్రి" నాటక ప్రదర్శనతో ప్రారంభించి, అనంతర కాలంలో వెను తిరిగి చూడకుండా, సుమారు పాతిక పౌరాణిక నాటకాలు... ద్రౌపతి వస్త్రాపహరణం, భక్త ప్రహ్లద, శ్రీకృష్ణ తులాభారం, లవకుశ, భక్త రామదాసు, సతీ సక్కుబాయి, సతీ తులసి, శ్రీకృష్ణ రాయబారం, పాండవోద్యోగం వంటి అనేక నాటకాలు ప్రదర్శించారు. ఆరోజుల్లో ఈ నటులు ప్రదర్శించని పౌరాణిక నాటకమే లేదంటే అతిశయోక్తి లేదేమో. కాకెరి లక్ష్మీ కాంత శాస్త్రి, రొట్టె చంద్రశేఖరశాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రి, తెలంగాణ త్యాగయ్య చాచం కృష్ణయ్య, జగన్నగారి విశ్వనాథశాస్త్రి లాంటి ఉద్దండులు, వారి సరసన దెమ్మ బాలకృష్ణయ్య స్త్రీ పాత్ర ధారిగా తొలి తరం నటులు బహు ప్రశంసా పాత్రులు అయినారు. నాటక సంస్థ రథసారథులలో ఒకరైన కే. వీ. కేశవులు ( రాష్ట్ర మాజీ మంత్రి), 1946 లో మంచిర్యాలలో ఆంధ్ర సారస్వత పరిషత్తు మహా సభలలో, శ్రీకృష్ణ తులాభారం నాటకాన్ని ప్రదర్షింప చేయగా, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, నార్ల వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు నాటకాన్ని కాంచి, బహుథా ప్రశంసించారు.

తర్వాత కాలంలో దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, పివి నరసింహారావు, స్థానం నరసింహారావు లాంటి మేధావుల ప్రశంసా పాత్రమైంది. స్థానిక దైవం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో, ప్రత్యేక ఓపెన్ థియేటర్ లో ప్రదర్శిత నాటకాలకు జనం టిక్కెట్టు కొని మరీ చూసేవారు. ఆ రోజుల్లోనే సొంత నాటక ప్రదర్శన శాల ఉండేది. రకరకాల సీనరీ పరదాలు, మేకప్ సామగ్రి, గదలు, కిరీటాలు, ఉయ్యాలలు, నిచ్చెనలు, ఫైర్ వర్క్స్, వగయిరా సకల హంగులతో అట్టహాసంగా ఉండేది. మొదటి తెరపై భారతమాత చిత్రపటం కలిగి ఉన్న ఈ సంస్థ ఆ రోజుల్లో పెద్ద సాహసమే చేసింది. ఎందుకంటే ఇది రాజ ద్రోహం కిందకు వచ్చేది. ఫైర్ వర్క్స్ లో యముని రాక, నారదుని మబ్బుల్లో ప్రయాణం, శిశుపాలుని శిరచ్ఛేదం, ప్రహ్లాదుని అగ్నిగుండంలో వేయడం, ద్రౌపదికి కృష్ణుడు చీరలు అందించడం, వంటి ఎన్నో అద్భుతాలను కశో జ్జల శివరామయ్య పర్యవేక్షణలో చూపారు. రెండవ తరం నటులు దశాబ్దకాలం ప్రదర్శన ఇవ్వగా, నాటి సీనియర్ నాయకులు దాద గారి కిషన్ రావు నిర్వహణలో, సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలకు ప్రారంభ నిధుల సేకరణ గావించారు. గయోపాఖ్యానం నాటకం తెలంగాణ లోని చాలా ప్రాంతాల్లో రొట్టె విశ్వనాథశాస్త్రి, గుండయ్య శాస్త్రి, పెండ్యాల శంకర్, ఓజ్జల రామచంద్రం, నరసింహ చారి, గుండి హనుమాన్లు, భోగం పురుషోత్తం వంటి మేటి నటులతో ప్రదర్శించారు. మూడవ తరంలో పౌరాణిక నాటకాలతో పాటు వీరపాండ్య కట్ట బొమ్మన, వీర కాపయ, నాగమ నాయకుడు లాంటి చారిత్రక నాటకాలు పెక్కు సాంఘిక నాటకాలు ప్రదర్శనలను కొనసాగిస్తున్నారు. 1984 లో జిల్లా కలెక్టర్ కె ఎస్ శర్మ, 1991 లో కలెక్టర్ బన్వర్ లాల్ ఆహ్వానం మేరకు, వారి సమక్షంలో కరీంనగర్ కళాభారతిలో ప్రదర్శనలిచ్చి బహుమతులు అందుకున్నారు. 1989 లో తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన, సాంప్రదాయ పద్య నాటక పోటీలలో సూర్యాపేటలో "కట్టబొమ్మన" ప్రదర్శించారు. 2016లో వరంగల్ లో, వేణుమాధవ్ ఆడిటోరియంలో... అనంతరం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో.. ప్రదర్శన ఇవ్వడం జరిగింది. నిధులు ప్రోగు చేసి సొంత సామగ్రిని సమకూర్చు కున్నారు. ప్రస్తుత నటులలో కొందరు వీడియో, చలన చిత్రాలలో అవకాశాలు పొందారు. విద్యావేత్త విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బహుముఖ ప్రజ్ఞాశాలి, నటులు కొరిడె నరహరిశర్మ, కాకెర్ల దత్తాత్రేయ, ఎస్ రామకృష్ణయ్య, మునిగాల కిషన్ తదితరులు చారిత్రక నటులుగా మిగుల గుర్తింపు పొందారు 1993 లో తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పేర్వారం జగన్నాథం ద్వారా నిధులు పొంది, స్వర్ణోత్సవాలు జరిపి, గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు దివంగత బి. ఎస్. నారాయణ చేత కళాకారులకు సన్మానాలు చేయించారు. సావనీర్ విడుదల చేశారు. 1955 లో ఈ సంస్థ కళాకారులకు ఆంధ్ర నాటక పరిషత్తు 1983 లో ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ కాకర లక్ష్మీకాంత శాస్త్రికి, పెండ్యాల సీతారాములకు ఘనంగా సత్కారం చేశాయి. స్థానిక డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య నాటక రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా గ్రామీణ కళా జ్యోతి అవార్డు లభించింది. నలుగురు వృద్ధ కళాకారులకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పథకాలను మంజూరు చేసింది.

ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా కళామతల్లికి సేవ చేస్తూ సాంప్రదాయక పద్య నాటకాలను బ్రతికిస్తున్న అపురూప అరుదైన నాట్యమండలి 2017 ఏప్రిల్ 2,3 తేదీలలో నాటి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి, నాటి ప్రభుత్వ చీఫ్ విప్, గత రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ బీసీ కమిషన్ ఛైర్మన్ బీ. ఎన్.రాములు తదితర ప్రముఖులు హాజరు కాగా, 80 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ప్రస్తుతం నరహరి శర్మ ఆధ్వర్యంలో, నర్సయ్య పర్యవేక్షణలో, దత్తాత్రి నిర్వహణలో, రామకిష్టయ్య, చంద్రమౌళి, వెంకట రమణ, కిశోర్, మహేందర్, సురేశ్, బాలకృష్ణ, శేఖర్, నర్సింహమూర్తి, జన్మంచి నరసయ్య, వంశీ కృష్ణ, నరహరి, అమర్, అనిల్, శ్రీనివాస్, రాజ గోపాల్, రాంకిషన్ లకు తోడు కాకెరి అరుణ, సంగనభట్ల ప్రతిభ తదితరులు స్త్రీ పాత్రలను పోషిస్తూ, పౌరాణిక చారిత్రక నాటకాల ప్రదర్శనలను కొన సాగిస్తున్నారు. అయితే ఇటు వృద్ధ కళాకారులకు చేయూత, అటు నాటక ప్రదర్శన లకు తగిన ప్రత్సాహం అందించాల్సిన కనీస బాధ్యత




రామ కిష్టయ్య సంగన భట్ల...

# ప్రపంచ సృజనశీలురు మన అద్భుత కళాకారులు



కళాకారుడు అంటే జీవితాన్ని కళకు అర్పించిన మహామనీషి. పుట్టుకతోనే కొందరు సృజనశీల కళాకారులుగా ప్రకటితం అవుతారు. సృజన ప్రదర్శన ఓ అద్భుత కళ. మన నిత్య జీవితంలో ఎందరో కళాకారులు మన చరిత్రను, సంప్రదాయ కళలను సుసంపన్నం చేస్తూ చూపరులకు వీక్షణ, వీనుల విందులను వడ్డిస్తున్నారు. పెయింటర్స్, సంగీతకారులు, నాట్యకారులు, శిల్పులు, ఫోటోగ్రాఫర్లు, గాయకులు, రచయితలు, నటులు, డిజిటల్ కళాకారులు లాంటి ప్రత్యేక వర్గానికి చెందిన కళాకారులు తమ జీవితాలను కళలకు అంకితం చేసి ప్రపంచ మానవాళి మహోన్నత మన్ననలు పొందుతున్నారు. ప్రపంచానికి అందాలను అద్దే విలక్షణ నైపుణ్య ఆస్తులు మన కళాకారులు. గతాన్ని వర్తమానానికి అనుసంధానం చేసే వీరులు. వాస్తవాలను తవ్వి తీసే నేర్పరులు. సంస్కృతి వారసత్వాలను రేపటి తరానికి అప్పగించే నిస్వార్థ సేవకులు. గత చరిత్రను మన కళ్ల ముందుంచే ధీరులు. వివిధ వర్గాల ప్రజలను ఏకం చేసే శక్తివంతులు. అనేక అవలక్షణాల కలికాలంలో కళాకారులు మాత్రమే మనకు మనశ్శాంతిని ప్రసాదించే మహానుభావులుగా కళాకారులు వెలకట్టలేని సేవలను అందిస్తున్నారు, తమ తర్వాత తరాన్ని కూడా తయారు చేస్తున్నారు. అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం: కళకు భాషా భేదాలు లేవు. సరిహద్దులు వాటిని వేరు చేయలేవు. పవిత్ర కళకు జీవితాలను అర్పించి, కఠోర శ్రమ చేస్తూ, కళలో మెలకువలకు రంగులు అద్దుతూ, చూపరుల మదిలో అత్యుత్తమ స్థానాలను ఆక్రమిస్తున్న ప్రపంచ స్థాయి కళాకారులు ఎందరో. అలాంటి అత్యుత్తమ కళాకారుల జాబితాలో ప్రముఖులు ప్రపంచ ప్రఖ్యాత పబ్లో పికాసో. ఆయన ఒక పెయింటర్, ఒక శిల్పి, ఒక సిరామిసిస్ట్, ఓ కవి, ఒక నాటక రచయితగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి ప్రపంచ మన్ననలు పొందడం మనకు తెలుసు. అలాంటి ప్రపంచ ప్రఖ్యాత బహుముఖ కళాకారుడి జన్మదినం 25 అక్టోబర్ 1881ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 25 అక్టోబర్ రోజు "అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం (ఇంటర్నేషనల్ ఆర్టిస్ట్ డే)" పాటించడం 2004 నుంచి ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా మన చుట్టు ఉన్న కళాకారులను గౌరవించడం, ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పేద కళాకారులకు చేయూత ఇవ్వడం, విద్యాలయాల్లో కళల గూర్చి పోటీలు నిర్వహించడం, ఒక మంచి పెయింటింగ్‌ను కొని ఇంట్లో అమర్చడం, కళలకు సంబంధించిన తరగతులను నిర్వహించడం, ఆర్ట్ గ్యాలరీని సందర్శించడం, పిల్లలకు కాళ్ల పట్ల ఆసక్తిని జాగృతం చేయడం, సంగీత వాయిద్యాల గూర్చి తెలుసుకోవడం లాంటి అనేక కార్యక్రమాలను చేయవచ్చు. ఎందరో కళాకారులు – అందరికీ వందనాలు: ప్రతి ఒక్కరిలో నిగూఢంగా ఓ కళ దాగి ఉంటుంది. దానిని గుర్తించి, నిద్ర లేపి, సాధన చేయడం ప్రారంభం చేయాలి. కళా ప్రదర్శన ఓ పవిత్ర కార్యంగా భావించబడుతున్నది. రేపటి తరానికి నేటి కళలను బదిలీ చేయవలసిన కనీస కర్తవ్యం మన మీద ఉన్నది. మన పిల్లల ఆసక్తిని గమనించి ఏదో ఒక కళను నేర్పించే ప్రయత్నాలను నేడే మొదలు పెడదాం. కళాకారులు ఒక అద్భుత సృజనశీలురు అని, వినూత్న ప్రయోగాల ఆధ్యులని పూజ్య భావంతో గౌరవిద్దాం. భారత దేశానికి చెందిన రవి వర్మ, ఎం ఎఫ్ హుసేన్, రవీంద్రనాథ్ ఠాగూర్, నళిని, ఎస్ హెచ్ రాజా, ఎం ఎస్ సుబ్బలక్ష్మి, లతామంగేష్కర్ లాంటి ఎందరో ప్రఖ్యాత కళాకారులు మన వారసత్వ సంపదను సుసంపన్నం చేసారు, వారి శిష్యులు అవే కళ్లకు డిజిటల్ వెలుగులు అద్దుతున్నారు.

# భారత శిక్షాస్మృతి సృష్టి కర్త



లార్డ్ మెకాలే ... ఈ పేరు వినగానే వెంటనే స్ఫురణకు వచ్చేది భారత దేశంలో ఆంగ్ల విద్యకు పునాది వేసిన వ్యక్తి. కానీ చాలా మందికి తెలియని విషయం... మెకాలే భారత శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ 1860) సృష్టికర్త అని. ఆయన లా కమిషన్ ఛైర్మన్ గా నేటికీ చెక్కుచెదరని మూల రూపం గల ఐ పి సి చిత్తు ప్రతి తయారు చేయబడిందని. 19వ శతాబ్దపు కవి, చరిత్రకారుడు, రాజనీతివేత్త, లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే, ఫస్ట్ బేరన్ మెకాలే పి.సి. (1800 అక్టోబరు 25 .. 1859 డిసెంబర్ 28) జయంతి సందర్భంగా, ఇండియన్ పీనల్ కోడ్ పూర్వాపరాలను తెలుసుకుందాం. 1830కి ముందు, భారతదేశంలో, 'ది ఇంగ్లీష్ క్రిమినల్ లా', అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్లు.. బొంబాయి, కలకత్తా, మద్రాసులలో అమలు జరిగేది. లార్డ్ మెకాలే, నాటి "ఫ్రెంచి పీనల్ కోడ్", "లివింగ్‌స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా'' అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసుకుని, ఇండియన్ పీనల్ కోడ్ 'చిత్తుప్రతి'ని తయారు చేసాడు. భారతీయుల ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతి ని, యాజ్ఞవల్క్య స్మృతిని, నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసుకున్నాడు. శిక్షల విషయంలో, ఆ నాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాల కంటే, నాటి భారత దేశ మత, సాంఘిక, సామాజిక వ్యవస్థలకు, ఆచార వ్యవహారాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో 'ఇండియన్ పీనల్ కోడ్' చిత్తుప్రతి తయారు చేశాడు. ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ – కౌన్సిల్ కి నివేదించినా, 1860 సంవత్సరం వరకూ అది వెలుగు చూడలేదు. లార్డ్ మెకాలే తయారుచేసిన 'చిత్తుప్రతి' ని, నాటి ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, కలకతా సుప్రీమ్ కోర్టు న్యాయాధిపతి (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘంగా, పరిశీ లించి, పరీక్షించాడు. అయన సుదీర్ఘ పరిశీలన తర్వాత ఇండియన్ పీనల్ కోడ్ 1860 అక్టోబరు 6 నాడు చట్టసభ ఆమోదం పొందింది. ఇండియన్ పీనల్ కోడ్ మూలాలు 1860 నాటి ఆంగ్లేయుల వలస పాలనలో (బ్రిటిష్ ఇండియా) ఉన్నాయి. 1860 నాటి బ్రిటిష్ ఇండియా చేసిన 45వ చట్టం ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ అమలులోకి వచ్చింది. మొట్టమొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, మొదటి లా కమిషన్ అజమా యిషీలో జరిగింది. మొదటి లా కమిషన్ ఛైర్మన్ లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే). మొదటి ఇండియన్ పీనల్ కోడ్ 1862 సంవత్సరంలో, అమలులోకి వచ్చింది. నాటినుంచి ప్రపంచం లోను, భారతీయ సమాజాల లోను, విద్యాపరంగా, వైజ్ఞానికంగా, అనేక రంగాలలో,అనేక రకాలుగా జరిగిన సమస్తమైన మార్పుల ప్రాతిపదికగా భారతీయ శిక్షాస్మృతి అనేకమైన మార్పులు, చేర్పులకు గురి అవుతూ, నేటి రూపాన్ని పొందింది. అందుకు గృహ హింస సెక్షన్ 498–ఎ ఒక ఉదాహరణగా తీసుకో వచ్చు. మన భారతీయ శిక్షాస్మృతిలో 511 సెక్షన్లు ఉన్నాయి. వరకట్నం చట్టాలు మరో ఉదాహరణ. వరకట్న సమస్య, ఐరోపా, అమెరికా దేశాలలో లేదు కాబట్టి,

వరకట్న చట్టాలు, శిక్షలు వారి శిక్షాస్మృతిలో లేవు. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా పాకిస్తాన్ తన దేశంలో అమలు చేసింది. దాని పేరు "పాకిస్తాన్ పీనల్ కోడ్" (పి.పి.సి). బంగ్లాదేశ్ కూడా "బంగ్లాదేస్ పీనల్ కోడ్" పేరుతో అమలు చేసింది. బ్రిటిష్ వలస దేశాలైన, మియన్మార్ (నాటి బర్మా), శ్రీలంక (నాటి సిలోన్), మలేసియా, సింగపూర్, బ్రూనీ దేశాలు కూడా ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా అమలు చేస్తున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ జమ్ము కాశ్మీర్లో కూడా అమలులో ఉంది. కానీ, ఈ రాష్ట్రంలో ఇండియన్ పీనల్ కోడ్ అనరు. "రన్‌బీర్ పీనల్ కోడ్" (ఆర్.పి.సి) అని పిలుస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ సృష్టికర్త లార్డ్ మెకాలే, 1859 డిసెంబరు 28 న, తన 59వ ఏట, మరణించిన క్రమంలో తన కృషి సాకారమై , చట్టమై, అమలు జరగటం చూడనే లేదు. నాటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి, మూల రూపం, నేటికీ చెక్కు చెదరలేదు. దీనిమీద కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, ఈ నాటికీ, న్యాయశాస్త్రంలో, దీనికి తిరుగు లేదు. 165 ఏళ్లల్లో మార్పులు ఎన్ని వచ్చినా, శిక్షాస్మృతి చెక్కు చెదరకుండా ఉన్నది అంటే, మెకాలే దూరదృష్టి అమోఘం. మేధస్సు అద్భుతం. ఆయన కృషి అనితర సాధ్యం.

# కర్నూలు బస్సు ప్రమాదం.. గద్వాల కలెక్టర్, ఎస్పీ పరామర్శ



గద్వాల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద చోటు చేసుకున్న ఘోర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించింది. స్వయంగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావు ప్రమాదం జరిగిన తీరును నిశితంగా పరిశీలించి, కర్నూలు జిల్లా అధికారులతో మాట్లాడారు. సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం, మృతి చెందిన వారి మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించే ఏర్పాట్లను పర్యవేక్షించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయాలను అందించేందుకు రెండు జిల్లాల యంత్రాంగాలు కలిసి పనిచేస్తున్నాయి బాధితుల కోసం హెల్ప్ లైన్ కంట్రోల్ రూమ్లు బస్సు ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికుల కుటుంబ సభ్యులకు సమాచారం, సాయం అందించడానికి తెలంగాణ ప్రభుత్వం తక్షణమే హెల్ప్ లైన్ సహాయ కేంద్రంతో పాటు కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసింది. బాధిత కుటుంబాలు ఈ క్రింది అధికారులను, నంబర్లను సంప్రదించవచ్చు

హెల్ప్ లైన్ అధికారులు:రామచంద్ర, అసిస్టెంట్ సెక్రటరీ: 9912919545చిట్టిబాబు, సెక్షన్ ఆఫీసర్: 9440854433

కంట్రోల్ రూమ్లు:గద్వాల పోలీస్ కంట్రోల్ రూమ్: 8712661828గద్వాల కలెక్టరేట్ కంట్రోల్ రూమ్: 9502271122కలెక్టరేట్ హెల్ప్ డెస్క్: 9100901599, 9100901598కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కంట్రోల్ రూమ్: 9100901604

ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, డ్రైవర్, ఆపరేటర్ నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారు తెలిపారు.

# తీగల వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ♦ మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- ♦ మున్నేరు కేబుల్ బ్రిడ్జ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించి, భూ నిర్వాసితులకు కేటాయించే వెంచర్ అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, వుదయం ప్రతినిధి అక్టోబర్ -24 ఖమ్మం మున్నేరు నదిపై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం నగరంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూనిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రిటైనింగ్ వాల్ భూనిర్వాసితులకు ఇచ్చే ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల చొప్పున అంతర్గత రహదారి, నగరంకు సులుభతరం చేసే విధంగా అదనంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ఒక ప్రత్యేక వెంచర్ తో భూమి విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరుపై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడువు లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్%డ%బీ ఎస్ఇ యాకుబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రక్త దానం చేసిన పోలీస్ కమిషనర్



హనుమకొండ, అక్టోబర్ 24(వుదయం జిల్లా ప్రతినిధి) : పోలీస్ అమర వీరుల త్యాగాలు వృధా కావని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ప్రారంభించారు. ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్,స్థానిక పోలీస్ స్టేషన్ల అధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని రాణి రుద్రమదేవి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది యువతకు స్ఫూర్తి కలిగించే రీతిలో ఈ రక్తదాన శిబిరంలో ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ స్వచ్ఛందంగా రక్తందానం చేశారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్,లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడవే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్ , అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్,ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ,నాగయ్య, జాన్ నర్సింహులు, జితేందర్ రెడ్డి,ఆర్.ఐలు సతీష్, శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్,స్పర్జన్, రాజ్, హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు డా. విజయ్ చందర్ రెడ్డి, ఇ. వి శ్రీనివాస్ రావు, రమణ రెడ్డితో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్ అధికారులు, పరిపాలన మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధన్వాడ పెద్ద చెరువులో చేప పిల్లల విడుదల



ధన్వాడ అక్టోబర్ 24( వుదయం ప్రతినిధి) ధన్వాడ మండల కేంద్రంలోని శుక్రవారం పెద్ద చెరువులో నీవేటి నరసింహులు నాయుడు ముదిరాజు జిల్లా మత్స్య పరిశ్రామిక జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో రెండు లక్షల 18 వేల చేప పిల్లల్ని విడుదల చేయడం జరిగింది ముఖ్య అతిథిగా చిట్టా మాధవరెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే గారి వ్యక్తిగత సహాయకులు మరియు పేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి అధ్యక్షులు ఆళ్లగడ్డ శ్రీకాంత్ కుమార్ జిల్లా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మరియు బ్రహ్మానందం చేతుల మీదుగా చేప పిల్లలను చెరువులు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సింధుజ ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్ గుండ్లగుంట నరసింహులు సండే లక్ష్మయ్య బాలరాజ్ వెంకట రాములు భాస్కర్ మీద అశోక్ కుమార్ ఎద్దుల రాఘవేందర్ పటేల్ రాములు తదితరులు పాల్గొన్నారు

# బాలాజీ పాఠశాల యొక్క ఇంటిగ్రేటెడ్ అనుమతులు రద్దు చేయాలి.



అక్టోబర్ 24 భూపాలపల్లి వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బిట్స్ బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకుల ధర్నా పాఠశాల ముట్టడి బిట్స్ బాలాజీ పాఠశాలలో ఆడపిల్లలపై జరుగుతున్న అకృత్యాలు తీవ్రంగా ఖండించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోషల్ మాధ్యమాల ద్వారా అసభ్యకర మెసేజ్లు చేస్తూ పిల్లలను మానసిక వేదకు గురి చేస్తున్న ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలని ప్రదీప్ పటేల్ డిమాండ్ చేశారు. ఆడపిల్లలకు పాఠశాల దశలో కూడా రక్షణ లేకుండా పోతుంది యాజమాన్యం వ్యవహరిస్తూ పిల్లలపై చెడు ప్రభావం కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారు .ఇంతకుముందు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రవి పటేల్ బిట్స్ బాలాజీ స్కూల్ వ్యవహారంలో పలుమార్లు జిల్లా విద్యాధికారి కి అనేక వినతులు బిట్స్ పాఠశాల మీద ఇవ్వడం జరిగింది .అయినా కూడా పాఠశాలను సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి వాటిపైన చర్యలు తీసుకోకుండా ఉంటున్నారు పిల్లల తల్లిదండ్రులు నమ్మకం మీద పాఠశాలకు పంపిస్తే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి బిట్స్ బాలాజీ స్కూల్లో అధిక ఫీజులు పాఠశాలకు పూర్తిస్థాయిలో అనుమతి లేకపోవడం వెంటిలేషన్ లేకపోవడం ఫైర్ సేఫ్టీ లేకపోవడం అనుమతులకు మించి పిల్లల్ని తరలించడం లాంటి ఎన్నో తప్పిదాలతో పాఠశాల నడుస్తుంది అయినా కూడా కలెక్టర్ గాని డీఈఓ గాని ఎన్ని సార్లు వినతులు ఇచ్చినా కూడా స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తుంది బిట్స్ బాలాజీ స్కూల్ ను వెంటనే కలెక్టర్ డీఈఓ సందర్శించి బిట్స్ బాలాజీ ఇంటిగ్రేటెడ్ అనుమతులను వెంటనే రద్దు చేయాలి అని రవి పటేల్ డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ శ్రీనివాస్ రాంబాబు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో అన్నదానం.



మధిర,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న : పుల్ల ఖండం చంద్ర శేఖర్, సామాజిక సేవకులు. మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక సేవకులు పుల్లఖండం చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదాన కార్యక్రమానికి పుల్లఖండం చంద్రశేఖర్,దేవిశెట్టి శ్రీనివాసరావు, వేములపల్లి మల్లికార్జున్ రావు గార్ల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ శ్రీ గ్రంధి ప్రవీణ్,బండారు కృష్ణారావు, తాడికొండ రాము విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో వల్లపోతు ప్రసాదరావు, కుంచం కృష్ణారావు, చారుగుండ్ల నరసింహమూర్తి, కాజా చక్రధర్ రావు,చెదేరామకోటేశ్వరరావు, కొప్పురావూరి రామ యోగేశ్వరరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)క్యాన్సర్ వ్యాధి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కోస్గి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ప్రారంభించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులచే క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీ ఏ పీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ,అల్ట్రాసౌండ్ మెడ, అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్, సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహింస్తరన్నారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని, ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగా వారిలో 220 మహిళలు, 106మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇస్ట్యూట్ డాక్టర్లు, సిబ్బంది, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ జయచంద్రమోహన్, డాక్టర్ అనుదీప్, తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీ ధర్ ఆయా సబసెంటర్ ల వైద్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగింపు

**కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శ్రీ మొక్తాల శేఖర్**

వెల్దండ అక్టోబర్ 24 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం నుండి గ్రామపంచాయతీ పరిధి అయిన గొల్లోనిపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడం వలన బాటసారులకు మరియు వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది అయితే ప్రయాణికులకు



ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల భాగంగా కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ తన సొంత డబ్బులతో చెట్లను తొలగించారు.

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,



అలంపూర్ అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గంలోని వరసిద్ధి వినాయక కాటన్ మిల్లులో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయుడు,అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్లకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నీలి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఓ. పుష్పమ్మ , మార్కెట్ కమిటీ సెక్రెటరీ ఎల్లా స్వామి, మార్కెట్ కమిటీ మెంబర్స్ రుక్మానందరెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, నాగరాజు, శ్రీకాంత్, జింకలపల్లి రుక్మానందరెడ్డి, బోరవెల్లి మస్తాన్, వివిధ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ మురళి జన్మదిన వేడుకలు

- రాస రాజేష్ ఆధ్వర్యంలో కేక్,పండ్లు పంపిణీ



దామెర అక్టోబర్ 23 (వుదయం ప్రతినిధి): పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో కొండా మురళి వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాస రాజేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండా అంటేనే మాకు అండ అని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే మహోన్నత వ్యక్తి, మనసున్న మంచి మా నాయకుడు కష్టసుఖాల్లో కార్యకర్తలకు అండగా ఉన్న కొండా మురళి అన్న ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గ్రామస్తులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండా యువసేన కార్యకర్తలు కొయ్యల అనిల్ కుమార్ కొమ్మిడి మధుకర్ రెడ్డి చిర్ర భద్రయ్య చిర్ర రాజయ్య గోశాల ప్రవీణు పాత రాజు ఎండి గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ.

**ఎమ్మెల్యే దొంతి కుమారుడు అవియుక్త్ రెడ్డి.**




ఖానాపురం, అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):మండలంలోని బుధరావుపేట గ్రామ శివారు ఆదర్శ పాఠశాలలోని ఆరో తరగతి చదువుతున్న విద్యార్థులకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు యువ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి విద్యార్థులకు పంపించిన టీషర్ట్ లను విద్యార్థులకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడె%శీ% ఎల్లాగౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పేరుక సునీత, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు పరిటాల కృష్ణవేణి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, మండల ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు భూక్య అనిల్ రాథోడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎస్ కే ఖాదర్ పాషా, కార్యదర్శి కోడి శ్రీశైలం, నాయకులు మహేష్, గుడిసె సూరయ్య, అక్రమ్, సర్దార్, సాయి, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి పంట పొలాలకు కంకినల్లి ఆశిస్తుంది.

- వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచన రైతులు పాటించాలి.
- ఏవో భోగ శ్రీనివాస్.



ఖానాపురం, అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):వరి పంట పొలాలకు కంకినల్లి సోకి పంట పొలాలు ఎర్రబడి వడ్ల గింజలు తాలుగా మారుతాయని మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ మండల రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా మండల రైతులను ఉద్దేశించి ఏవో మాట్లాడుతూ రైతులు వరి పంట పొలాలను ప్రతిరోజు క్షుణంగా పరిశీలించి పంట పొలాలకు ఏమైనా చీడపీడలు వ్యాపిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియపరిస్తే చీడపీడలను నివారించే మందులను రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతారని ఏవో మండల రైతులకు తెలుపుతూ, ప్రస్తుతం అక్కడక్కడ మంట పొలాలకు కంకినల్లి ఆశించిన పంట పొలాలకు ప్రాపర్ జైట్ 500 ఎమ్మెల్ ఒక ఎకరాకు పిచికారి చేయాలని, ఎక్కువ మొత్తంలో కంకినల్లి పంట పొలాలకు సోకితే స్పైరోమెసిఫిన్ 250 ఎమ్మెల్ ఒక ఎకరానికి పిచికారి చేయాలని రైతులకు ఏవో తెలిపారు.

## పోలీసుల పనితీరుపై విద్యార్థులకు అవగాహన.

ఎస్ఐ రఘుపతి.



ఖానాపురం, అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీసుల పనితీరుపై విద్యార్థులకు స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థులకు వివరించి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లోని ఉండే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి అనంతరం కేసులను నమోదు పలు సెక్షన్లపై విద్యార్థులకు ఎస్ఐ వివరించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక (మానసిక వికలాంగురాలు) పై అత్యాచారం...

**అత్యాచారం కేసులో నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష...**

**5 వేల రూపాయల జరిమాన...**

**బాధిత మైనర్ బాలికకు 4 లక్షల రూపాయలు పరిహారం...**

**కీలక తీర్పును వెలువరించిన జిల్లా సీనియర్ జడ్జి రత్న పద్మావతి**

కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన మైనర్ బాలికను నిందితుడు టకూర్ అరవింద్ సింగ్ (22) సంవత్సరాలు అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద కోరుట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా అప్పటి కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు సబ్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి కేసును విచారించడం జరిగింది ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకి ఆధారాలు సమర్పించగా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి రత్న పద్మావతి శుక్రవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష 5 వేల రూపాయల జరిమాన బాధిత బాలికలకు 4 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ రాజశేకర్ రాజు కోరుట్ల ఎస్ఐ సురేందర్ రెడ్డి సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ కోర్ట్ కానిస్టేబుల్ మహేష్ సిఎంఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

## ధాన్యం కోనుగులు కేంద్రాలను ప్రారంభించిన ఐలయ్య

భువనగిరి, అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం లోని గౌరయిపల్లి, మాసాయిపేట, సైదాపూర్, మల్లాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, బయట ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దని ఆయన రైతులకు సూచించారు.

## ఖరీఫ్ సీజన్లో 15 లక్షల క్వింటాళ్ల దాన్యం సేకణ యే లక్ష్యం

కామారెడ్డి, అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఖరీఫ్ సీజన్లో ఐకేపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 15 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నాగిరెడ్డిపేట మండలం గోపాల్ పేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తేమ శాతం గుర్తించే యంత్రాన్ని పరిశీలించి, ధాన్యం తూకం వేయించారు. రైతులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## లింగంపేట్ మండలంలో భారీ వర్షం, రైతుల ఆందోళన

జుక్కల్, అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి):కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షం వల్ల ఎండబెట్టిన వడ్లు తడిసిపోయాయి. వరి, మక్కజొన్న పంటలు నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కారణంగా గ్రామాల్లోని రహదారులు చెరువులను తలపించాయి, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ హైటెక్స్ లో శుక్రవారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

# కావేరి సీడ్స్ భారతదేశంలోనే అతిపెద్ద వ్యవసాయ రంగ సంస్థ

### – కావేరి కంపెని, యూనివర్సిటీని సందర్శించిన గవర్నర్



సిద్దిపేట ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారంలో శుక్రవారం కావేరి విశ్వవిద్యాలయం, కావేరిసీడ్ కంపెనీని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. రాష్ట్ర గవర్నర్ ను జిల్లా కలెక్టర్ కె హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కావేరి విశ్వవిద్యాలయం, కావేరిసీడ్ కంపెని

ఈ రెండు సంస్థలు తమ తమ రంగాలలో సాధించిన అసాధారణ పురోగతి, విజయాలు, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను యూనివర్సిటీ చాన్సిలర్ జీ.వి. భాస్కరరావు, వైస్ ఛాన్సర్ డాక్టర్ వి.ప్రవీణ్ రావుల సమక్షంలో కావేరి యూనివర్సిటీ ప్రొఫైల్ ను పరిశీలించారు.

యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిశోధకులను అభినందించారు. ఈసందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలని, విజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయ ఉత్పత్తిని, సాంకేతికతను మరియు పరిశోధనలను అభివృద్ధి చేయాలని సూచించారు. కావేరి సీడ్స్ భారతదేశంలోనే అతిపెద్ద వ్యవసాయ రంగ సంస్థ అని కొనియాడారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగంలో తీసుకుంటున్న కార్యక్రమాల గురించి గవర్నర్ తెలిపారు. తదుపరి ఎంటమాలజీ , పాథాలజీ, సాయిల్ సైన్స్,బ్రీడింగ్ , ఫిజియోలజీ ల్యాబ్స్ ను మరియు విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్లో వివిధ రకాలైన డ్రోన్ టెక్నాలజీ ,రోబో టెక్నాలజీ, 3డి ప్రింటింగ్ ఏ.ఆర్ %ఎ% వి.ఆర్ మోడల్స్, మరియు అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ ఆయన పరిశీలించారు. తర్వాత గవర్నర్ వర్మ కంపోస్ట్ కార్యక్రమాలను పరిశీలించరు . తరువాత నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్ సెంటర్ ను గవర్నర్ ప్రారంభించారు. ఈ రీసెర్చ్ సెంటర్లో టిష్యూ కల్చర్, జినోమిక్స్, స్పీడ్ బ్రీడింగ్, ప్లాంట్ హెల్త్ ల్యాబ్స్, జీన్ బ్యాంక్ లు చాలా అదునాతనంగా ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు అభివృద్ధి కోసం విశ్వవిద్యాలయం తీసుకుంటున్న ప్రతిపాదనలు మరియు పథకాలను గవర్నర్ కు వరించారు. అనంతరం వైస్ చాన్సలర్ మాట్లాడుతూ కావేరి యూనివర్సిటీ పరిశోధనలో కొత్త దారిని చూపించడానికి కట్టుబడి ఉందని, కావేరీసీడ్స్ కంపెనీతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఎంతో ఆధునికతను తీసుకువస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో వి.చంద్రకళ, వర్గల్ తాసిల్దార్ రఘువీరా రెడ్డి, ఏసిపి నరసింహులు, సిఐ మహేందర్ రెడ్డి, కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి. శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్ష పొలసాని , అగ్రికల్చరల్ డీన్ ఏ .ప్రతాప్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ కొండా శ్రీనివాస్, ప్రొఫెసర్లు,శాస్త్రవేత్తలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారిపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక భద్రత చర్యలు



సిద్దిపేట ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ పోలీసులు, హెచ్కెఆర్ హైవే అథారిటీ సిబ్బంది సహకారంతో శుక్రవారం రాజీవ్ రహదారిపై చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్టు కొమ్మలు వాహనదారులకి ఇబ్బందికరంగా మారడంతో, సురక్షిత రవాణా కోసం ఈ కార్యక్రమాన్ని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ శ్రీ సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్గా చేపట్టారు. వంటిమామిడి రహదారి నుండి రామక్కపల్లి, రాజీవ్ రహదారిపై ఉన్న చెట్ల కొమ్మలను క్రేన్ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఏసీపీ సుమన్ కుమార్ మాట్లాడుతూలి వాహనదారుల భద్రత దృష్ట్యా రాజీవ్ రహదారిపై ప్రమాదాలకు కారణమయ్యే చెట్ల కొమ్మలను తొలగించడం అత్యవసరమని గుర్తించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పట్టణ పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, లైటింగ్ సదుపాయాలు మరియు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని హెచ్కెఆర్ హైవే అధికారులను కోరాం" అని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో లైటింగ్ లేకపోవడం వలన జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు, హెచ్కెఆర్ హైవే అథారిటీతో సమన్వయం చేసుకొని కావాల్సిన లైటింగ్ సదుపాయాలు మరియు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిఐ ప్రవీణ్ కుమార్, హెచ్కెఆర్ హైవే అథారిటీ ఏఈ రవీందర్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలి...

### చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి...

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని 10వ తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ విద్యాశాఖ అధికారి కే రాము తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు 10వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు సాయంత్రం ప్రత్యేక తరగతులను కచ్చితంగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత పెరిగేలా నాణ్యతతో కూడిన బోధన జరిగేలా చూడాలని కోరారు చదువులో వెనుకబడిన విద్యార్థులకు టీచర్లు వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని సూచించారు జిల్లాలో 7289 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు ప్రత్యేక తరగతుల నిర్వహణ సకాలంలో సిలబస్ పూర్తి, పోషకుల సమావేశముల నిర్వహణకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు నిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఉత్తీర్ణత పెరగడానికి మెరుగైన బోధన అందించాలని తెలిపారు విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశంలో పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలన్నింటినీ విజయవంతంగా శ్రద్ధతో బాధ్యతగా అమలు చేయాలని ఎటువంటి విషయాల్లో నిర్లక్ష్యం వహించరాదని ఏదైనా సహకారం ఉంటే తప్పనిసరిగా జిల్లా స్థాయిలో డిఇఓ గారికి అందజేయాలని వాటిమీద మేము చర్యలు తీసుకుంటామని తెలిపారు క్షేత్ర స్థాయిలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఎంఈఓ లు ' సీ' గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి వారు ఏ అంశాలు వెనుకబడి ఉన్నారో ఆయా అంశాల ప్రకారం ప్రణాళిక



తయారు చేసుకొని వాటిపై పిల్లల మీద తల్లిదండ్రులకు కూడా అవసరమైతే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారిని కూడా పిల్లలకు ప్రోత్సాహం అందించేలా చూడాలని తెలిపారు ప్రస్తుత సంవత్సరం మీ అందరికీ జీరో పర్సెంట్ ఫెయిల్యూర్ టార్గెట్ గా ఉండాలని 100శాతం పాస్ అయ్యేలా ఏంఈవో లు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని తెలిపారు ఎటువంటి ఇంటర్వెన్షన్స్ కావాలన్నా బెస్ట్ మెథడ్స్ కావాలన్నా ఎక్స్పర్ట్ టీచర్స్ కావాలన్నా ప్రొవైడ్ చేస్తాము కాని 100 శాతం రిజల్ట్ తీసుకురవడం అందరి బాధ్యత అని సూచించారు జాతీయ స్థాయిలో జిల్లా స్థానం ర్యాంకింగ్ తక్కువగా ఉందని క్షేత్ర స్థాయిలో మీరు చేసే కార్యక్రమాలు తప్పనిసరిగా ఆన్లైన్లో గాని ఆఫ్లోడ్ గాని డాటాని అప్డేట్ చేస్తేనే జిల్లాస్థాయి ర్యాంకింగ్ పెరుగుతుంది కాబట్టి అందరు ఎంఈఓ స్కూల్ కాంసెడ్ మాస్టర్లు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు సూచించి ఆ విధంగా అప్డేట్ చేయించగలరని మధ్యాహ్న భోజన విషయంలో గానీ టాయిలెట్స్ విషయంలో గానీ పాఠశాల పరిశుభ్రత అంశాలలో గాని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అందుకు అందరూ బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో ఏంఈవో లు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ లు ఏపివో లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మొదలైన శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవం

ఎల్లారెడ్డి, అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని–చింతల పోచమ్మ ప్రతిష్టాపన ఆలయ మహోత్సవ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు వేద పండితుల ఆధ్వర్యంలో గోపూజ, గణపతి పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయంలో ప్రతిష్టించనున్న విగ్రహాలను ఊరేగింపుగా తీసుకురానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పేకాట స్థావరం పై పోలీసుల మెరుపు దాడి

పేకాట శిబిరాలపై నిరంతరం నిఘా

ఎస్సై ఉదయ్ కుమార్



ధర్మపురి అక్టోబర్ 24(వుదయం విలేకరి):మండలంలోని దమ్మన్నపేట గ్రామ శివారులో గల ఒక గొర్రెల పారం లో పేకాట ఆడుతున్నారని విశ్వ సనీయ సమాచారం మేరకు ఎస్సై ఉదయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి దాడి చేయగా పేకాట ఆడు తున్న 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 33వేల2 వందల రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఎండి షఫీద్దీన్, అన్నందాసు శ్రీనివాస్,ఒడ్నా ల మల్లేశం,అక్కినపల్లి సంపత్,సాక. శేఖర్,పెంచాల. శ్రీనివాస్,గుండా.సురేష్,ముస్కు.దుర్గయ్య మాదాసు.కృష్ణ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో పేకాట,జూదం పై,నిరంతరం నిఘా పెట్టామని,జూదం ఆడుతూ దొరికితే కఠిన చర్యలు తప్పవనిఎస్సై హెచ్చ రించారు.

## పిట్లంలో లింగ వివక్షతపై వ్యాసరచన పోటీలు

బాన్సువాడ,,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో శుక్రవారం పోలీస్ అమరవీరుల దినోత్సవాల సందర్భంగా, పిట్లం పోలీస్ స్టేషన్లో సిబ్బందికి పని ప్రదేశంలో లింగ వివక్షత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎస్సై వెంకట్రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం జుక్కల్/పిట్లం ప్రాంతంలో జరిగింది.

## బడంగ్ పేట్ లో డ్రైనేజీ సమస్య

మహేశ్వరం, అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ లోని కాలనీ వాసులు డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ కు పలుమార్లు వినతిపత్రాలు అందించినా స్పందన లేదని, కార్పొరేషన్ కు పన్నులు చెల్లిస్తున్నా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపించారు.


## 9 నెలల్లో 77 బహుళ అంతస్తుల భవనాలకు అనుమతి

ఖైరతాబాద్, అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): మహానగరంలో ఆకాశమే హద్దుగా బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు వేగం పుంజుకుంటున్నాయి. హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) పరిధిలో ఈ ఏడాది 9 నెలల్లో 77 దరఖాస్తులకు అనుమతులు మంజూరయ్యాయి. నివాస, వాణిజ్య, వ్యాపార, కార్యాలయాల కోసం ఈ భారీ భవంతుల నిర్మాణం చేపడుతున్నారు. ముఖ్యంగా ఐటీ సెక్టార్లో పరిశీలిస్తే... హైదరాబాద్లో ఉన్నామా...లేదంటే వేరే దేశంలోనా...అనే రీతిలో స్కై స్క్రేపర్లు రూపుదిద్దుకుంటున్నాయి. ఒకప్పుడు 20–30 అంతస్తులే గొప్ప విషయం అనుకుంటే...తాజాగా 60 అంతస్తులు దాటి కొన్ని సంస్థలు నిర్మిస్తున్నాయి. ఎంత ఎత్తులో ఉంటే అంత ప్రశాంతం అన్న కోణంలో... నివాసాలు, కార్యాలయాల ఏర్పాటుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారు.

## మానసిక దివ్యాంగురాలిపై సామూహిక హత్యాచారం

వికారాబాద్, అక్టోబర్ 24(ఎ.ఎం.ఎస్): మానసిక దివ్యాంగురాలిపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు చికిత్స పొందుతూ మృతి చెందారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం శేరిగూడభద్రాయపల్లి గ్రామంలో ఆరు నెలల క్రితం జరిగిన ఈ విషాద ఘటనలో నిందితులను రిమాండ్ చేశారు. మొదట్లో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు.. అత్యాచారం జరిగిందని వైద్య నివేదికలో తేలడంతో దర్యాప్తు ఆ కోణంలో చేశారు. ఇన్స్పెక్టర్ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం... శేరిగూడభద్రాయపల్లికి చెందిన మానసిక దివ్యాంగురాలు(40) ఏప్రిల్ 30న ఉదయం స్థానిక ఆరోగ్య ఉపకేంద్రం వద్ద స్పృహ కోల్పోయి ఉంది. ఆసుపత్రికి తరలించగా కోమాలోకి వెళ్లింది. మరుసటి రోజు చికిత్స పొందుతూ చనిపోయింది. ఆమెపై అత్యాచారం జరిగిందని నిర్ధారణ కావడంతో పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలించారు. దర్యాప్తులో భాగంగా అదే గ్రామానికి చెందిన దండు చందు(25), కుమ్మరి నరేష్ (27), కొండపల్లి శ్రీశైలం(26)తో పాటు మహేశ్వరం మండలం అమీర్పేటకు చెందిన కొండపల్లి వెంకటేష్(28)ను నిందితులుగా గుర్తించారు. బీరప్ప ఉత్సవాల సమయంలో ఒంటరిగా ఉన్న ఆమెకు నిందితులు మద్యం తాగించి అఘాయిత్యానికి పాల్పడ్డారు.

## సీనియర్ సివిల్ జడ్జి జిల్లా కారాగారం పరిశీలన



కరీంనగర్, అక్టోబర్24(వుదయం ప్రతినిధి) జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ జిల్లా కారాగారాన్ని సందర్శించి ఖైదీలకు అందుతున్న సేవలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా విచారణ ఖైదీలతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డబ్బుపై వ్యామోహంతో గంజాయి సేవించిన, అమ్మిన, కలిగి ఉన్న కఠినమైన శిక్షలు కలవని, నేరాలు అలవాటు చేసుకోకూడదని, తెలియజేశారు విచారణ ఖైదీలు జిల్లా కారాగారాన్ని ఒక పరివర్తన కేంద్రంగా భావించాలని, కారాగారంలో గడిపిన కాలంలో సత్ప్రవర్తనతో మెలిగి బయటకు వెళ్లిన తర్వాత క్షణికావేశానికి లోను కాకుండా ఉండాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తో పాటు లీగల్ ఎడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జైలరు శ్రీనివాస్, సబ్ జైలర్ రమేష్ నాయక్ తో పాటు కారాగార సిబ్బంది, పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్పిటల్‌లో సుఖ ప్రసవాలు పెంచాలి:డాక్టర్ రామారావు



**మధిర,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)** తెలంగాణ ఆరోగ్యశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలు మేరకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,తెలంగాణ వైద్య విధానపరిషత్ సంయుక్తంగా స్థానిక మధిర రిక్రాయేషన్ క్లబ్ లో మధిర ప్రభుత్వ హాస్పటల్ పీహెచ్ సీ బనిగండ్లపాడు, పీహెచ్ సీ మాటూరుపేట, పీహెచ్ సీ దెందుకూరు వైద్య అధికారులు, పారా మెడికల్ సిబ్బంది,నర్సింగ్ ఆఫీసర్స్ సిబ్బంది కలిపి ప్రత్యేక ప్రభుత్వ హాస్పిటల్ లో సుఖ ప్రసవాలు పెంచాలి అనే విషయం మీద సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మధిర సివిల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కనక పుడి అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరుపున జిల్లా మాతాశిశు సంరక్షణ ప్రోగ్రాం,జిల్లా అసంక్రమిక ఎన్ సిడి వ్యాదుల నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామారావు ముఖ్య అతిధిగా పాల్గొని హాస్పిటల్ కానుపు మీద ప్రత్యేక దృష్టి పెట్టి డాక్టర్ లు డెలివరీలు పెంచాలని క్రింది స్థాయి పారామెడికల్ సిబ్బంది సూపర్ వైజర్ క్యాడర్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు హెచ్ఈఓ లు నర్సింగ్ ఆఫీసర్లు అందరూ ప్రతి గర్భిణీ స్త్రీ కీ సంపూర్ణ ముగా ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. మధిర ప్రభుత్వహాస్పిటల్ లో త్వరలో దియేటర్ ల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి సిజెరియేన్ ఆపరేషన్ లు నిర్వహించడం జరుగుతుంది అని మధిర హాస్పిటల్ సివిల్ సర్జన్, గైన కాలజిస్టు ప్రసన్న జ్యోతి తెలిపారు. స్కానింగ్ సౌకర్యం ఏర్పాటు మరియు గర్భిణీ స్త్రీ లు 5వ నెల నుండి 7వ నెల ప్రత్యేక చెకప్ లు తప్పకుండా అన్ని పీహెచ్ సీ లు నుండి మధిర ప్రభుత్వ హాస్పిటల్ కు పంపాలని సూచించారు. షుగర్ బిపి టెస్ట్ ల గురించి సంపూర్ణ వ్యాది నిరోధక టీకాలు కార్యక్రమం మొదలగు ప్రోగ్రాంలు టార్గెట్ పూర్తి చెయ్యాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, పీహెచ్ సీ డాక్టర్ లు వీరబాబు,పృథ్వీ రాజ్, ప్రశాంత్ రామ్మోహన్ నాయక్, మోదుగు వెంటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, షహనాజ్ తదితరడాక్టర్ బృందం వివధా పారామెడికల్ సిబ్బంది ఆశ నోడల్ పర్సన్ లు పల్లె దావఖాన్ సిబ్బంది బీడీకే సిబ్బంది ఎఎన్ఎమ్ లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఏమ్మెల్యే మెచ్చా చొరవతో రోడ్డుపై గోతుల సమస్యకు తాత్కాలిక పరిష్కారం



**దమ్మపేట అక్టోబర్ 2 వుదయం ప్రతినిధి** భద్రాద్రి కొత్తగూడెం(జిల్లా), అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రధాన రోడ్ల సమస్యపై అధికార పార్టీ నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. జగన్నాధపురం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు స్థానికులకు, ప్రయాణికులకు మరియు వాహనదారులకు నరకాన్ని చూపిస్తున్నాయి. ఈ సమస్యపై గ్రామస్తులు అధికార పార్టీ నాయకులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం జరుగుతుంది . ఈ నేపథ్యంలో, సమస్యపై సానుకూలంగా స్పందించిన అశ్వారావుపేట మాజీ ఏమ్మెల్యే, బి, ఆర్, యస్, పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు రంగంలోకి దిగి ఇటీవల రోడ్డుపై ఏర్పడిన గుంతల వద్ద సెల్ఫీ కార్యక్రమాన్ని చేపట్టి, వాటిని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాన్ని ఎండగట్టారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి ఆవేదనను తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, ప్రజా సమస్యల పట్ల మెచ్చా నాగేశ్వరరావు చొరవ చూపించారు. అధికారులు, అధికార పార్టీ నాయకులు కనీసం స్పందించకపోవడంతో, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచనల తో స్థానిక పార్టీ యువకులు(పీవీఆర్ యూత్)సంచలన నిర్ణయం తీసుకొని తమ సొంత ఖర్చులతో రంగంలోకి దిగి గుంతల్లో వెట్ మిక్స్‌ను పోసి తాత్కాలికంగా వాటిని పూడ్చి, ప్రయాణానికి ఉపశమనం కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార పార్టీ వైఫల్యానికి ఈ సంఘటన నిదర్శనంగా నిలవగా, బి.ఆర్.ఎస్. పార్టీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నాయకత్వం లో, ఆయన స్ఫూర్తితో యువత తమ సొంత ఖర్చులతో పూడ్చివేయడం బి.ఆర్.ఎస్.పార్టీ ప్రజాపక్షపాతి నిబద్ధతను, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు క్రియాశీలతను చాటిచెబుతోంది. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్న తీరు పట్ల ప్రజలు అభినందిస్తున్నారు.

# 30న ఉచిత కంటి చికిత్స శిబిరం..



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** జిల్లావైద్యఆరోగ్యశాఖ, జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 30న గురువారం నాడు ఉదయం 9నుండి 11.30గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ శుక్రవారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గదినెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9 నుండి 11.30గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటిఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు. రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480లో సంప్రదించాలన్నారు.

## సదరం శిబిరాలు నిర్వహణకు భవన స్థల పరిశీలన..



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ప్రతినెల నిర్వహించే సదరం శిబిరాల కొరకు భవన స్థల పరిశీలనను శుక్రవారం నాడు అదనపు కలెక్టర్ దేవ సహాయం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఓబులేష్ ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రస్తుతం నిర్వహిస్తున్న గదులు మరియు ఇతర ఖాలి స్థలం,అదేవిధంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఖాళీ స్థలము మరియు గదులను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సాధారణస్పత్రి డిప్యూటీ సూపరిండెంట్ ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ వి. శేఖర్, కార్యాలయ ఉపసంచాలకులు సీజే వసంత్ కుమార్, కార్యాలయం సూపరిండెంట్ మిర్ గాలిబ్ అలీ, డి ఆర్ డి ఓ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసులు, ఇతర సిబ్బంది సహదేవ్ పాల్గొన్నారు.

## మార్క్ ఔట్ ఇవ్వని లబ్ధిదారులతో త్వరగా పనులను ప్రారంభించాలి ఎంపీడీఓ కృష్ణయ్య



**ఊర్కొండ న్యూస్ 24వుదయం ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండల్ ఈరోజు ఇందిరమ్మ ఇండ్లు ప్రోగ్రెస్ పరిశీలనలో భాగంగా ముచ్చర్లపల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈరోజు వరకు ఇంకా మార్క్ ఔట్ ఇవ్వని లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా పనులను ప్రారంభించాలని, బేస్మెంట్ పూర్తి కాని వారు త్వరితగతిన కంప్లీట్ చేసుకోవాలని, బేస్మెంట్ డబ్బులు వచ్చిన లబ్ధిదారులు గోడల పనులు రూఫ్ లెవెల్ వరకు పూర్తి చేసుకోవాలని సూచనలు చేయడం జరిగింది. అలాగే 3 నుండి ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను తిరిగి వెరిఫికేషన్ చేయడం జరిగింది.

## 2లక్ష 25 వేలు రూపాయల ఎల్ ఓ సి. లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కె.టి దొడ్డి మండల పరిధిలోని సుల్తానాపురం గ్రామానికి చెందిన సిద్ధప్ప గౌడ్ తండ్రి పెద్ద బాదేన్న గౌడ్ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష 25వేలు రూపాయలు ఎల్ ఓ సి.లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, వీరేష్,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష 600 జరిమానా

**వెల్దండ అక్టోబర్ 24 (వు దయం ప్రతినిధి)** మద్యం త్రాగి వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష 600 జరిమానా విధించినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు వివరాల్లోకెళ్తే పోలీసు ఎన్ఫోర్స్మెంట్ విధులలో భాగంగా శ్రీశైలం హైదరాబాద్ హైవే పై వెల్దండ మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేయుచుండగా, ఎంజీ కాలనీ తండా వెల్దండ మండలం గ్రామానికి చెందిన రాతలవత్ రవి, అను వ్యక్తి మద్యం సేవించి వాహనము నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరకగా అతనిని వెల్దండ పోలీసు వారు కల్వకుర్తి కోర్టు నందు ప్రవేశపెట్టగా జడ్జి జాడ కావ్య అతనికి ఒక రోజు సాధారణ జైలు శిక్ష మరియు 600/- రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

## జోగులాంబ హుండీలో 1మిలియన్ డాలర్



**అలంపూర్ అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** జోగులాంబ ఆలయంలో 1 మిలియన్ అమెరికన్ డాలర్ దర్శనమిచ్చింది. గురువారం ఆలయ సిబ్బంది హుండీ లెక్కింపు చేశారు. అందులో 1మి. డాలర్ కనిపించడంతో సిబ్బంది అవాక్కయ్యారు. దాన్ని పరిశీలించిన బ్యాంక్ అధికారులు దాని విలువ ఇండియన్ కరెన్సీలో రూ.87 లక్షలు ఉంటుందన్నారు. అయితే అది ఒరిజనల్ లేదా డూప్లికేట్ అనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది. ఆ నోటును హైదరాబద్ కి తరలించి పపరీక్షించనున్నారు.

# మధిర లో కార్తీక మాసం సందర్భంగా పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



**మధిర అక్టోబర్ 24,(వుదయం ప్రతినిధి)** కార్తీక మాసం సందర్భంగా భక్తుల కోరిక మేరకు పుణ్యక్షేత్రాలకు బస్సులు నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ డి.శంకర్ రావు తెలిపారు. అన్నవరం, పంచారామాలు, అరుణాచలం కు సంబంధించిన పోస్టర్ను డిపో మేనేజర్ డి శంకర్ రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ పవిత్ర కార్తీకమాసం సందర్భంగా శైవ క్షేత్రాలకు మధిర డిపో నుండి పంచరామాలకు, అన్నవరం అరుణాచలానికి(కార్తీక పౌర్ణమి కి) ప్రత్యేక డీలక్స్ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్తీకమాసంలో ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మధిర నుండి పంచారామాలు,అన్నవరానికి డీలక్స్ బస్సు సర్వీసు ఏర్పాటు చేసిన్నట్లు ఆయన తెలిపారు ఈ సదవకాశాన్ని మధిర మరియు పరిసర ప్రాంతాల ప్రయాణికులు భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# సిపిఎం నాయకులు పిట్టల అర్జున్ కుమార్తెను దీవించిన

## తమ్మినేని వీరభద్రం



**దమ్మపేట అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):** దమ్మపేట మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించిన సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరై జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు ధనలక్ష్మి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా పెండ్లి కుమార్తె పిట్టల స్రవంతిని ఆశీర్వదించి దీవించారు. ఈ వివాహ కార్యక్రమానికి సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెక్రటేరియట్ మెంబర్లు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, అన్నవరపు సత్యనారాయణ, కారం పుల్లయ్య, రేపాక శ్రీనివాసరావు, కె బ్రహ్మచారి, కొక్కెరపాటి పుల్లయ్య, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మొరంపూడి పాండురంగారావు జాజిరి శ్రీనివాసరావు సిఐటి రాష్ట్ర కమిటీ సభ్యులు బి మధు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి ఎస్కే బీ. బి చిరంజీవి నాయుడు దమ్మపేట మండల కార్యదర్శి మొరంపూడి శ్రీనివాసరావు సీనియర్ దొడ్డ లక్ష్మీనారాయణ, సిపిఎం నాయకులు తదితరుల పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం టిఆర్ఎస్ నేతలు



**వెల్దండ అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామానికి చెందిన పోడేండ్ల అనూష అనారోగ్యంతో మృతి చెందింది తెలుసుకున్న టిఆర్ఎస్ యువ నాయకులు గండికోట రాజు 2000 ఉప్పల వెంకటేష్ అన్న ట్రస్ట్ నుంచి 3000 గుత్తి వెంకటయ్య 2000 మొత్తం 7000 ఆర్థిక సాయం బాధిత కుటుంబ సభ్యులకి అందజేసి అండగా నిలిచారు గుత్తి వెంకటయ్య గండికోట రాజు బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.


# బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ నేతలు



**వెల్దండ అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామానికి చెందిన పోడెండ్ల అనూష అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు హరికిషన్ నాయక్ పరామర్శించి 5వేల ఆర్థిక సహాయం భర్త మహేష్‌కు అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి వెంకట్ రెడ్డి, లక్ష్మయ్య, దేవూజ, సోమ్య, యాది రెడ్డి, రామచంద్రా రెడ్డి, గుత్తి వెంకటయ్య, ఇందా వెళ్లి, రమేష్, రఫి, 5వేలు.

# ఈనెల 30న గంగారంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరం..

## లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)** జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఈనెల 30న గురువారం నాడు గంగారంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రత్యేక క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరంను నిర్వహిస్తున్నట్లు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో క్షయవ్యాధి రోగులను గుర్తించుటకు, చాతిలో నొప్పి,రెండు వారాలకు మించి దగ్గు,బరువు తగ్గడం, ఆకలి మందగించడం, శ్వాస తీసుకోవడంలో సమస్య, అలసటవంటి ప్రధానలక్షణాలు క్షయ వ్యాధిలో ఉంటాయని అన్నారు. దగ్గు శ్వాసకోశ వ్యాధులు తీవ్రం గా ఉన్న ప్రతి ఒక్కరు కూడా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో రోగుల నుండి తెమడ సేకరించి సిబి నాట్ పరీక్ష, మరియు ఎక్స్-రే తీసి పరీక్షించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల అనుమానిత రోగులు మరియు గిరిజన తండాల వాసులు ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 9963583207లో సంప్రదించాలన్నారు.

# హనుమాన్ దేవాలయంలో కార్తీక పూజలు..

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని ట్యాంక్ బండ్ పక్కనగల హనుమాన్ దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు ఆకాశ దీపోత్సవం, తదుపరి ప్రత్యేక కార్తీక పూజలు, భజనలు రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఎనమండ్ల రాజేశ్వర్ శర్మ తెలిపారు. ఉదయకాలంలో సామూహిక కార్తీకదీపారాధన మరియు సాయంత్రం కార్తీకదీపారాధన, ఆకు పూజలు, సింధూర పూజలు, పరమశివునికి అభిషేకాలు,అర్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక భజన కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏలిమే ఈశ్వరయ్య, మిడిదొడ్డి పాండు,శివశంకర్, హనుమాన్ భజన మండలి సభ్యులు జంగిటి బుచ్చయ్య,జగన్, వెంకటేశ్వరరావు, చంద్రకళ సరోజ, లక్ష్మి,విద్యావతి తిమ్మాజిపేట రాములు, సత్యమ్మ, లక్ష్మమ్మ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి:

### చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్



నేడు 25వ తేదీ హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ శుక్రవారం పత్రికా ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ టెన్త్ నుండి ఎంబీఏ వరకు చదివి, 18-40సం.రాల మధ్య వయస్సు కలిగిన ప్రతి నిరుద్యోగి క్యూఆర్ కోడ్ ద్వారా తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే తమ వెంట ఐదు సెట్లు రెన్యూమ్‌లు తీసుకెళ్లాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో పాల్గొంటే నిరుద్యోగులు ఉద్యోగం పొందే అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక రంగాలలో జిల్లాను హుజూర్నగర్ కోదాడ ను అభివృద్ధి చేయడానికి మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతిలు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు చైర్ పర్సన్ తిరుపతమ్మ తెలిపారు.

## కోదాడ 18వ వార్డులో ప్రమాదకరంగా కల్వర్టు



కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు 18 వ వార్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్క వీధి మొదట్లో డ్రైనేజీపై నిర్మించిన కల్వర్టు సగభాగం కూలిపోయి తేలిన ఇనుప చువ్వలతో ప్రమాదకరంగా మారింది. కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు స్థానికంగా నివసించే ప్రజలు ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళలో ఇప్పటికీ అనేకమంది డ్రైనేజీ కాలువలో పడి గాయాలతో ఆసుపత్రిలో చికిత్సపొందారని ఎటువంటి ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు కల్వర్టును నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆ వీధిలో నివసించే స్థానికులు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**మధిర, అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)** మధిర పట్టణానికి చెందిన ఇల్లెందుల పాడు గ్రామ వాస్తవ్యులు మారుపోగు జానీ,రజిని దంపతుల అన్న కుమార్తె బ్యుల సుజిత్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమం దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో జరిగింది. వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మదిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, నాలుగవ డివిజన్ అధ్యక్షులు సామినేని రామనాథం, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, పట్టణ బీసీ సెల్ ఉద్దండయ్య పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోటా డేవిడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తాల్లూరు రూబెన్,తాళ్లూరి భాస్కర్, మారిపోగుల లాజరు, మారపోగు ఆదం,మారపోగు ప్రభుదాన తదితరులు పాల్గొన్నారు.

## పోషల్ వినోద్ గృహప్రవేశంలో నాయకుల సందడి



**నారాయణపేట అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో శుక్రవారం మాజీఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ఆర్ రెడ్డి,బీజేపీ నాయకులు సందడి చేశారు. మెమెంటో అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ,బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు,బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షుడు కంచే శ్రీనివాసులు, మదన్, చెన్నప్ప, మిర్చి వెంకటయ్య, లక్ష్మీకాంత్, బి ఆర్ ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ కాకర్ల భీమయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




# బిజినెస్



## ఎస్‌బీఐ కార్డ్ ఛార్జీలు పెంపు..

మీరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన క్రెడిట్ కార్డులు వినియోగిస్తున్నారా? అయితే మీకో బిగ్ అలర్ట్. ఎస్‌బీఐ కార్డ్ ఛార్జీలు సవరించింది. వివిధ రకాల సేవలపై ఫీ పెంచుతున్నట్లు ఇటీవలే ప్రకటించింది. సవరించిన కొత్త ఛార్జీలను నవంబర్ 1, 2025 నుంచే అమలులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. దీంతో ఎస్‌బీఐ కార్డ్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలి. లేదంటే రూ.1000 దాటితేనే భారీగా ఛార్జీలు చెల్లించుకోవాల్సి వస్తుంది. ఎడ్యుకేషన్ పేమెంట్లు, డిజిటల్ వాలెట్ లోడింగ్, కార్డుల మార్పిడి వంటి ట్రాన్సాక్షన్లను ఈ కొత్త ఛార్జీలు ప్రభావితం చేయనున్నాయి. క్రెడ్, మొబి క్విక్, చెక్ వంటి థర్డ్ పార్టీ అప్లికేషన్లతో ఎడ్యుకేషన్ సంబంధిత చెల్లింపులు చేసినట్లయితే ఇకపై కొత్త ఛార్జీలు వర్తిస్తాయి. లావాదేవీ మొత్తంలో 1 శాతం మేర ఛార్జీ చెల్లిం చాల్సి ఉంటుందని ఎస్‌బీఐ కార్డ్ వెల్లడించింది. అయితే నేరుగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో పీఓఎస్ ద్వారా నేరుగా పేమెంట్లు చేసినట్ల యితే వాటికి ఎలాంటి ఛార్జీలు ఉండ వని స్పష్టం చేసింది. వాలెట్ లోడింగ్ రూ.1000 దాటితే ఇకపై బాదుడే బాదుడు. వాలెట్ లోడింగ్ లావాదేవీలు రూ.1000కి మించి చేసినప్పుడు 1 శాతం ట్రాన్సాక్షన్ అమౌం ట్ ఫీ చెల్లించాల్సి వస్తుం ది. ఎంపిక చేసిన మెర్చంట్ కోడ్స్ పరిధి లోని లావాదేవీలకు ఈ కొత్త ఛార్జీలు ఉంటాయని ఎస్‌బీఐ కార్డ్ పేర్కొంది. థర్డ్ పార్టీ మెర్చంట్ల ఎడ్యుకేషన్ పేమెంట్ ఛార్జీలు మెర్చంట్ కేటగిరీ కోడ్‌ల ఆధారంగా విభజించింది. అవి ఎంసీసీ 8211, 8220, 8241, 8244, 8249, 8299గా తెలిపింది. నగదు చెల్లింపులు, చెక్ పేమెంట్స్, కార్డ్ రీప్లేస్మెంట్, ఆలస్యంగా చెల్లింపుల వంటి సర్వీసులకు ఛార్జీలు వసూలు చేస్తామని ఎస్‌బీఐ కార్డ్ తెలిపింది. ప్రస్తు తానికి అయితే ట్రాన్సాక్షన్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదని తెలిపింది. ప్రస్తుతం నగదు పేమెంట్లకు రూ.250, పేమెంట్ ఆలస్యమైతే 2 శాతం ఫీ పడుతుంది. ఇది కనీస ఫీ రూ.500గా ఉంటుంది. చెక్ పేమెంట్ ఛార్జీలు రూ.200గా ఉన్నట్ల తెలిపింది. క్యాష్ అడ్వాన్స్ ఫీ ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రాల్లో, ఇతర దేశీయ ఏటీఎంలల్లో 2.5 శాతంగా నిర్ణయించింది. కనీసం రూ.500గా పేర్కొంది. ఇంటర్నేషనల్ ఏటీఎంల్లో క్యాష్ అడ్వాన్స్ ఫీ 2.5 శాతంగా వసూలు చేస్తున్నట్లు తెలిపింది.




## ఈ ఏడాది ప్రథమార్ధంలో 99.8 శాతం డిజిటల్ చెల్లింపులే..

దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అత్యంత వేగవంతంగా వృద్ధిని సాధిస్తోందని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) తెలిపింది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో మొత్తం చెల్లింపుల్లో 99.8 శాతం డిజిటల్ చెల్లింపులే ఉన్నాయని గురువారం విడుదల చేసిన డేటాలో పేర్కొంది. విలువ పరంగా కూడా డిజిటల్ చెల్లింపుల వాటా 97.7 శాతం ఉన్నట్టు ఆర్‌బీఐ స్పష్టం చేసింది. సమీక్షించిన కాలంలో మొత్తం చెల్లింపుల విలువ రూ. 1,572 కోట్లు ఉండగా, ఇందులో రూ. 1,536 కోట్లు డిజిటల్ చెల్లింపులు ఉన్నాయి. 2025 ప్రథమార్ధం లో యూపీఐ లావాదేవీ లు 85శాతం వాటాతో అతిపెద్ద వాటాను కలిగి ఉన్నాయి. అయితే విలువ పరంగా లావాదేవీలలో దాని వాటా 9 శాతం మాత్రమే. ఇదే సమయంలో రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్‌టీజీఎస్) వ్యవస్థ విలువ పరంగా 69 శాతం వాటాను నమోదు చేశాయి. అయితే ఇవి వాల్యూ మ్ పరంగా అత్యల్ప వాటా 0.1 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మనదేశంలో అధిక-విలువ చెల్లింపు వ్యవస్థ అయిన ఆర్‌టీజీఎస్ 2019లో 14.8 కోట్ల నుంచి 2024 లో 29.5 కోట్లకు వాల్యూమ్ వృద్ధిని నమోదు చేసింది. అయితే ఇదే సమయంలో లావాదేవీ విలువ రూ. 1,388.7 లక్షల కోట్ల నుంచి రూ. 1,938.2 లక్షల కోట్లకు పెరిగింది. 2025 మొదటి ఆరు నెలల్లో ఆర్‌టీజీఎస్ 16.1 కోట్ల లావాదేవీలను నమోదుచేయగా, వీటి మొత్తం విలువ రూ. 1,079.2లక్షల కోట్లుగా ఉన్నా యి. యూపీఐ వ్యవస్థ చాలా పెద్ద సంఖ్యలో చిన్న-విలువ లావాదేవీలను ప్రాసెస్ చేస్తుంది. అందుకే వాల్యూమ్ పరంగా అధికవాటా కలిగిఉన్నప్పటికీ, కానీ విలువ పరంగా తక్కువవాటా ఉంటుంది. ఆర్‌టీజీఎస్ కనీస లావాదేవీ మొత్తం రూ. 2 లక్షల కావడంతో విలువ పరంగా అధిక వాటాను కలిగి ఉంటుంది.



## లారస్ ల్యాబ్స్ ఆకర్షణీయ ఫలితాలు

లారస్ ల్యాబ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి ఆకర్షణీయమైన ఫలితాలు నమోదు చేసింది. త్రైమాసికాదాయం రూ.1,653 కోట్లు ఉండగా, దీనిపై రూ.195 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.1,224 కోట్లు, నికరలాభం రూ.20 కోట్లు మాత్రమే ఉన్నాయి. దీంతో పోల్చితే ప్రస్తుత రెండో త్రైమాసికంలో ఆదాయం 35 శాతం పెరిగినట్లు అవుతోంది. నికర లాభం ఇంకా అధికంగా పెరిగింది. వాటాదార్లకు ఒక్కో షేరుకు 80 పైసల చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల కాలానికి లారస్ ల్యాబ్స్ రూ.3,223 కోట్ల ఆదాయం, రూ.358 కోట్ల నికర లాభం, రూ.6.6 ఈపీఎస్ నమోదు చేసింది. ఎబిటా మార్జిన్ 25.4 శాతం ఉండటం ప్రత్యేకత. ఏఆర్వీ విభాగంలో నాయకత్వ స్థానాన్ని కొనసాగిస్తున్నట్లు అదే సమయంలో సీడీఎంఓ విభాగంలో విస్తరిస్తున్నట్లు లారస్ ల్యాబ్స్ సీఈఓ సత్య నారాయణ చావ వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం సమీపంలో తమకు భూమి కేటాయించిందని, దీన్ని భవిష్యత్తులో చేపట్టే విస్తరణ అవసరాలకు వినియోగిస్తామని తెలిపారు. ఏడీసీ (యాంటీ బాడీ డ్రగ్ కంజుగేట్స్) సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించి, సేవలను విస్తరించే లక్ష్యంతో ఆర్విక్ థెరప్యూటిక్స్ అనే సంస్థలో 2 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. నికర రుణ పరపతి (నెట్ డెట్ లెవరేజ్) గత ఏడాదితో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు (1.3ఐ ఎబిటా) సీఎఫ్ఓ రవికుమార్ వెల్లడించారు. అదే సమయంలో మూలధన పెట్టుబడులను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా సంస్థకు, వాటాదార్లకు అధిక విలువ తెచ్చిపెట్టే సీడీఎంఓ/ సీఎంఓ వ్యాపారావకాశాలపై దృష్టి సారిస్తున్నామని ఆయన వివరించారు.




## భారత వృద్ధి అంచనాలను పెంచిన డెలాయిట్ ఇండియా

దేశవ్యాప్తంగా డిమాండ్ బలపడటం, ప్రభుత్వ సంస్కరణల నేపథ్యంలో భారత వృద్ధి రేటును సవరిస్తున్నట్లు డెలాయిట్ ఇండియా తెలిపింది. గురువారం సంస్థ విడుదల చేసిన 'ఇండియా ఎకనమిక్ ఔట్‌లుక్' నివేదికలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత ఆర్థికవ్యవస్థ 6.7-6.9 శాతం మధ్య వృద్ధిని నమోదు చేయనుందని అభిప్రాయపడింది. ఇది గతంలో అంచనా వేసిన 6.3 శాతం కంటే ఎక్కువ. వినియోగ గిరాకీ పెరగడం, సంస్కరణలు వృద్ధి స్థిరత్వాన్ని కొనసాగించడం వల్ల ఇతర దేశాల కంటే భారత్ బలంగా ఎదుగుతుందనే సంకేతాలిస్తోందని నివేదిక తెలిపింది. వృద్ధికి దేశీయ డిమాండ్, అనుకూల పాలసీ విధానాలు, జీఎస్టీ 2.0 నిర్మాణాత్మక సంస్కరణలు మద్దతిచ్చే అవకాశం ఉంది. కొనుగోలు శక్తి మెరుగుపడటంతో ద్రవ్యోల్బణం తగ్గుతుందని, తద్వారా ఖర్చులూ తగ్గుతాయని నివేదిక వివరించింది. వినియోగ వ్యయంలో గణనీయమైన పెరుగుదల వల్ల ఈ ఏడాది పండుగ త్రైమాసికంలో డిమాండ్ అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని డెలాయిట్ ఇండియా ఆర్థికవేత్త రుమ్కి మజుందార్ అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే స్థాయి వృద్ధికి అవకాశం ఉంది. కానీ వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించిన అనిశ్చితుల వల్ల వృద్ధిపై కొంత ఒత్తిడి ఉండే ఉండవచ్చని నివేదిక పేర్కొంది.




# ఆట

## ఫీల్డింగ్ తప్పిదాలే ఓటమికి కారణం

ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఓటమి పాలైంది. అడిలైడ్ ఓవల్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో ఓడిపోవడమే కాకుండా, వన్డే సిరీస్‌ను కూడా 0-2తో కోల్పోయింది. అయితే, ఈ ఓటమికి తమ ఫీల్డింగ్ తప్పిదాలే ప్రధాన కారణమని భారత కెప్టెన్ శభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. కీలక సమయంలో క్యాచ్‌లు జార విడచడం వల్లే 264 పరుగుల స్కోరును కాపాడు కోలేకపోయా మని ఆవేదన వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం గిల్ మాట్లాడుతూ, "బోర్డుపై మేం చేసిన పరుగులు సరిపోతాయనే అనుకున్నాం. కానీ, కీలక ఆటగాళ్ల క్యాచ్‌లను జారవిడిస్తే ఏ లక్ష్యాన్నైనా కాపాడుకోవడం చాలా కష్టం" అని అన్నారు. ఈ మ్యాచ్‌లో 74 పరు గులతో రాణించిన మ్యాట్ షార్ట్ క్యాచ్‌ను భారత ఫీల్డర్లు రెండుసార్లు నేలపాలు చేశారు. ఈ తప్పిదాలే మ్యాచ్ ఫలితాన్ని శాసించాయని గిల్ పరోక్షంగా అంగీకరించాడు. అయితే, రెండో మ్యాచ్‌లో టాస్ పెద్దగా ప్రభావం చూపలేదని, ఇరు జట్లు దాదాపు 50 ఓవర్లు ఆడాయని, పిచ్ కూడా 15-20 ఓవర్ల తర్వాత బ్యాటింగ్‌కు అనుకూలించిందని అభిప్రాయపడ్డాడు. ఇదే సమయంలో, చాలా కాలం తర్వాత తిరిగి జట్టులోకి వచ్చి అద్భుతంగా పోరాడిన రోహిత్ శర్మ (97 బంతుల్లో 73)పై గిల్ ప్రశంసలు కురిపించాడు. "సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగి ఇలా ఆడటం అంత సులభం కాదు. ఆరంభంలో ఎంతో పోరాడి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతను భారీ స్కోరు చేసే అవకాశాన్ని కోల్పోయాడని నేను భావిస్తున్నాను" అని గిల్ పేర్కొన్నాడు. మరోవైపు, సిరీస్ గెలుపుపై ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ ఆనందం వ్యక్తం చేశాడు. యువ ఆటగాళ్లు షార్ట్, కనోలీ అర్ధ సెంచరీలతో రాణించడం ఆస్ట్రేలియా క్రికెట్ ఉజ్వల భవిష్యత్తుకు సంకేతమని అన్నాడు. నాలుగు వికెట్లతో భారత పతనాన్ని శాసించి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన స్పిన్నర్ ఆడమ్ జంపా, ప్రపంచంలోని అత్యుత్తమ జట్టు అయిన భారత్‌పై గెలవడం ఆనందంగా ఉందని చెప్పాడు.



## టీ20 జట్టులోకి మళ్ళీ రానున్న బాబర్ ఆజం

పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజం దాదాపు ఏడాది విరామం తర్వాత మళ్లీ జాతీయ టీ20 జట్టులోకి పునరాగమనం చేశాడు. దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో పాటు, శ్రీలంక, జింబాబ్వేలతో జరిగే త్రైపాక్షిక సిరీస్ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు గురువారం 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. పేలవమైన స్ట్రైక్ రేట్ కారణంగా 2024 డిసెంబర్‌లో జట్టుకు దూరమైన బాబర్‌కు సెలక్టర్లు మళ్లీ అవకాశం కల్పించారు. ఇటీవల ముగిసిన ఆసియా కప్‌లో పాకిస్థాన్ రన్నరప్‌గా నిలిచినప్పటికీ, చిరకాల ప్రత్యర్థి భారత్‌తో ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ ఓటమి చవిచూసింది. ఈ ప్రదర్శన నేపథ్యంలో జట్టులో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్‌కు టీ20 జట్టులో చోటు దక్కలేదు. అతనితో పాటు ఓపెనర్ ఫఖర్ జమాన్, మహమ్మద్ హారీస్, ఫాస్ట్ బౌలర్ హారీస్ రౌవూఫ్‌లను కూడా పక్కనపెట్టారు. ఈ సిరీస్‌కు జట్టుకు ఆల్ రౌండర్ సల్మాన్ అఘా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. పేసర్ నసీమ్ షా, బ్యాటర్ అబ్దుల్ సమద్, వికెట్ కీపర్ ఉస్మాన్ ఖాన్‌లకు తొలిసారిగా జట్టులో చోటు కల్పించారు. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్ అక్టోబర్ 28న రావల్పిండిలో ప్రారంభం కానుంది. టీ20 సిరీస్ అనంతరం పాకిస్థాన్, దక్షిణాఫ్రికా మధ్య నవంబర్ 4 నుంచి 8 వరకు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కూడా జరగనుంది. ఈ వన్డే సిరీస్‌కు షాహీన్ షా అఫ్రిది కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. టీ20 జట్టులో స్థానం కోల్పోయిన మహమ్మద్ రిజ్వాన్, ఫఖర్ జమాన్, హారీస్ రౌఫ్‌లు వన్డే జట్టులో కొనసాగుతుండటం గమనార్హం.



## సెమీస్‌కు అమ్మాయిలు.. తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో కివీస్ చిత్తు



మహిళల వరల్డ్ కప్‌లో టీమిండియా అమ్మాయిలు సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో న్యూజిల్యాండ్ మహిళలపై పూర్తి ఆధిపత్యం చెలాయించి 53 పరుగుల తేడాతో విజయం సాధించారు. గత రెండు మ్యాచులుగా అద్భుతంగా రాణిస్తున్న ఓపెనర్ స్మృతి మంధాన (109) సెంచరీతో చెలరేగగా.. మరో ఓపెనర్ ప్రతీక రావల్ (122) వరల్డ్ కప్‌లో తొలి శతకంతో మెరిసింది. వీరికితోడు జెమీమా రోడ్రిగ్స్ (76 నాటౌట్) అజేయ ఇన్నింగ్స్‌తో అదరగొట్టింది. వీరి మెరుపులతో వర్షం కారణంగా 49 ఓవర్లకు కుదించిన మ్యాచులో భారత్ 3 వికెట్ల నష్టానికి 340 పరుగుల భారీ స్కోరు చేసింది. మ్యాచ్‌కు మరోసారి వర్షం అంతరాయం కలిగించడంతో కివీస్ లక్ష్యాన్ని 44 ఓవర్లలో 325 పరుగులకు కుదించారు. అయితే అద్భుతంగా బౌలింగ్ చేసిన భారత అమ్మాయిలు న్యూజిల్యాండ్ బ్యాటర్లను కుదురుకోనివ్వలేదు. ఆరంభంలోనే సుజీ బేట్స్ (1) అవుటవగా.. కాసేపు క్రీజులో నిలబడని ప్లిమ్మర్ (30), అమీలియా కెర్ (45) భారీ స్కోర్లు చేయకుండా భారత్ అడ్డుకుంది. కెప్టెన్ సోఫీ డివైన్ (6) విఫలమవగా.. బ్రూక్ హాలిడే (81), ఇజబెల్లా గేజ్ (65 నాటౌట్) అద్భుతమైన ఇన్నింగ్సులు ఆడారు. కానీ చేయాల్సిన రన్ రేట్ అంతకంతకూ పెరుగుతూ పోయింది. దీంతో భారీ షాట్లు ఆడే ప్రయత్నంలో మిగతా బ్యాటర్లు వికెట్లు సమర్పించుకున్నారు. దీంతో నిర్ణీత 44 ఓవర్లలో కివీస్ 8 వికెట్ల నష్టానికి 271 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్, క్రాంతి గౌడ్ చెరో రెండు వికెట్లతో సత్తాచాటారు. స్నేహ్ రాణా, శ్రీ చరణి, దీప్తి శర్మ, ప్రతీక రావల్ తలో వికెట్ తీసుకున్నారు.

## కుల్‌దీప్ ఉంటే కథ వేరేలా ఉండేదా? ఆల్‌రౌండర్ల ప్లాన్ అట్టర్‌ఫ్లాప్ అవుతోందా!


భారత్‌తో ఆడిలైడ్‌లో జరిగిన రెండో వన్డేలో ఆస్ట్రేలియా 265 పరుగుల లక్ష్యాన్ని మరో 22 బంతులు మిగిలి ఉండగానే ఛేజ్ చేసింది. దీంతో వరుసగా రెండో విజయాన్ని సాధించి.. మరో మ్యాచ్ ఉండగానే సిరీస్‌ను చేజిక్కించుకుంది. ముఖ్యంగా 17 ఏళ్ల తర్వాత ఆడిలైడ్ వేదికగా ఓ వన్డే మ్యాచ్‌లో భారత్ ఓడిపోయింది. ఈ నేపథ్యంలో టీమిండియా తుది జట్టు ఎంపికపై విమర్శలు వస్తున్నారు. కుల్‌దీప్ యాదవ్‌ను తప్పించడం ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫార్మాట్ ఏదైనా గంభీర్ హెడ్‌కోచ్‌గా వచ్చాక టీమిండియా తుది జట్టులో ఎక్కువ మంది ఆల్‌రౌండర్లకు చోటు దక్కుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో డెప్త్ కోసం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు మేనేజ్‌మెంట్ పదే పదే చెబుతూ వస్తోంది. కానీ ఇది నిజంగా వర్కౌట్ అయిందా? అంటే కచ్చితంగా అవును.. అని చెప్పలేని పరిస్థితి. బ్యాటింగ్ డెప్త్‌ను కారణంగా చూపుతూ.. వికెట్ టేకింగ్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌ను బెంచ్‌పై కూర్చోబెడుతోంది. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో కూడా ఇదే జరిగింది. ఐదు టెస్టులలో ఒక్క మ్యాచ్‌లో కూడా అతడిని తీసుకోలేదు. అయితే ఆసియాకప్ 2025లో కుల్‌దీప్ సత్తాచాటాడు. టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీలో 17 వికెట్లు తీసి.. లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఆ తర్వాత వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌లోనూ సత్తాచాటాడు. తొలి మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీశాడు. రెండో మ్యాచ్‌లో 8 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అలాంటి కుల్‌దీప్ యాదవ్‌ను ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో ఆడించకడపోవడం పట్ల క్రికెట్ ఫ్యాన్స్ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపా.. అడిలైడ్ వన్డేల్లో ఏకంగా 4 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కానీ టీమిండియా మాత్రం కుల్‌దీప్‌ను తుది జట్టులోకే తీసుకోలేదు. ఇక 265 పరుగుల ఛేజింగ్‌లో కుల్‌దీప్ ఉంటే.. ఆస్ట్రేలియా బ్యాటర్లను కచ్చితంగా ఇబ్బంది పెట్టేవాడే. వికెట్ టేకింగ్ బౌలర్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టడం వల్ల భారత్ భారీ మూల్యం చెల్లించుకుంటుందనే చెప్పొచ్చు.



## రెండో వన్డేలోనూ నిరాశే సిరీస్ 2-0తో ఆస్ట్రేలియా కైవసం

రెండో వన్డేలోనూ టీమిండియా ఓటమిపాలైంది. ఆడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలో నెగ్గిన ఆసీస్ జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా భారీస్కోర్‌ను నమోదు చేసినా.. ఆ స్కోర్‌ను కాపాడుకోవడంలో విఫలమైంది. 265పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 48ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి సాధించింది. తొలుత రోహిత్ శర్మ(73), శ్రేయస్ అయ్యర్(61) రాణించడంతో 264పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది.

రెండో వన్డేలో రోహిత్ శర్మ అర్ధ సెంచరీతో (73బీ 97 బంతులు, 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. పెర్త్‌లో జరిగిన మొదటి వన్డేలో 8 పరుగులకే పరిమితమైన హిట్‌మ్యాన్ ఈ మ్యాచ్‌లో పుంజుకున్నాడు. మరీ దూకుడుగా ఆడకుండా.. ఓపికగా బ్యాటింగ్ చేసి తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. తొలుత టాస్ గెలిచిన ఆస్ట్రేలియా మొదట బౌలింగ్ ఎంచుకుంది. మ్యాచ్ ప్రారంభంలో పిచ్ నుంచి లభించిన మద్దతును ఆసీస్ బౌలర్లు చక్కగా సద్వినియోగం చేసుకున్నారు. జేవియర్ బ్రేట్‌లెట్ ఒకే ఓవర్లో శుభ్‌మన్ గిల్ (6.1), విరాట్ కోహ్లీ (6.5)ని పెవిలియన్‌కు పంపాడు. కెప్టెన్ గిల్ (9బీ 9 బంతుల్లో, 1 ఫోర్) రెండో వన్డేలోనూ విఫలమయ్యాడు. విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లోనూ డకౌట్‌గా వెనుదిరిగాడు. మొదటి వన్డేలోనూ అతడు ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. వరుసగా రెండు మ్యాచుల్లో డకౌట్ కావడం కోహ్లీ కెరీర్‌లో ఇదే ప్రథమం. ఒక దశలో 17 పరుగుల వద్దే 2 వికెట్లు కోల్పోయిన టీమ్‌ఇండియాను రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (61.. 77 బంతులు, 7 ఫోర్లు) ఆదుకున్నారు. వీరు మూడో వికెట్‌కు 136 బంతుల్లో 118 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. రోహిత్ వెనుదిరిగిన తర్వాత క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్ (44బీ 41 బంతులు, 5 ఫోర్లు) కూడా బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేశాడు. త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. కానీ కేఎల్ రాహుల్ (11, 15 బంతులు, 1 ఫోర్), వాషింగ్టన్ సుందర్ (12.. 14 బంతులు), నితీశ్ కుమార్ రెడ్డి (8బీ 10 బంతులు, 1 ఫోర్) విఫలమవడంతో టీమ్‌ఇండియా 264 పరుగులకే పరిమితమైంది.



# చక్కని ఆరోగ్యం

## చేతి వేళ్ళపై మార్పులు కనిపిస్తున్నాయా!

సాధారణంగా వాతావరణంలో ఏర్పడే మార్పులు మానవ శరీరాన్ని ప్రభావితం చేస్తుందనడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే.. వాతావరణ అనుకూలతను బట్టి హ్యూమన్ బాడీ స్పందిస్తోంది.అలాగే వేసవి, చలి, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు కూడా వెంటాడుతాయి. ఎన్నో రకాల చర్మ వ్యాధులు సైతం చుట్టుముడుతాయి. అయితే.. కొందరికి కాలంతో సంబంధం లేకుండా నీటిలో కొంచెం సేపు చేతులను తడిపితే ముడతలుగా మారుతూంటాయి. మన చుట్టూ పక్కన వ్యక్తులలో కూడా గమనిస్తుంటాం. నీటిలో ఎక్కువ సేపు పని చేస్తే వారి చేతులు, కాళ్ల పై ముడతలుగా ఏర్ప డతాయి. మరికొందరికి మాత్రం నీటిలో కొద్దిసేపు ఉండగానే చేతులు, పాదాల పై ముడతలు వస్తాయి. దీనిపై ఉన్న పలు సందేహాల నేపథ్యంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ఈ ప్రక్రియను ఓస్మోటిక్ వ్యాప్తి అంటారని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ముడతలు నీటిలో ఉన్న వస్తువులను పట్టుకోవడానికి ఉపయోగపడతాయి. శరీరంలోని అటా నమిక్ నెర్వస్ సిస్టమ్ రక్త నాళాలను సంకోచింపజేయడం ద్వారా ఈ ముడతలను ఏర్ప రుస్తుందని పరిశోధకులు వివరించారు. ఈ ప్రక్రియ పూర్వం మొదటగా భూమిపై అవతరి ంచిన ఆదిమానవులు తడి వాతావరణంలో ఆహారం సేకరించేందుకు ఉపయోగపడిందని వారు అభిప్రాయపడుతున్నారు. వైద్యులు ఏం చెబుతున్నారంటే.. చేతులు కొంచెం సేపు నీటిలో ముంచి నప్పుడు వేళ్లపై ఉండే స్వేద గ్రంధులు నీటిని చర్మం లోపలికి పంపేందుకు తెరుచుకుంటాయి. దీని కారణంగా చర్మంలో ఉండే లవణాల్లో అసమతుల్యత ఏర్పడుతుంది. ఈ అసమతుల్యత వేళ్ళ నరాలను ఉత్తేజపరచడంతో స్వేద గ్రంధుల చుట్టూ ఉండే రక్త నాళాలు కుంచించుకుపోతాయి. దీంతో చర్మం ముడుచుకు పోయి ముడతలు ఏర్పడతాయి. ఈ ముడతలు చర్మం ఉపరితలం ఎపిడెర్మిస్ పై ఆధారపడి ఉంటాయి. ఇది సాధారణమని చేతి వేళ్ల పై ఇలా ముడతలు ఏర్పడితే భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. ముడతలు ఏర్పడినప్పుడు కాసేపు వేడి వాతావరణంలో చేతులు ఉంచితే మళ్లీ ముడతలు తొలగిపోతాయి.



## బెల్లీఫ్యాట్‌తో గుండె సమస్యలు



బెల్లీ ఫ్యాట్. ఇది చాలా మందికి ఉండే సమస్యే. కాస్తా తిన్నా, లేదంటే కొద్దిగా బరువు పెరిగినా ముందుగా బెల్లీ ఫ్యాట్ ముందుకొచ్చేస్తుంది. దీనిని కవర్ చేసుకోవడానికి ఎంతగానో కష్టపడతాం. దీని వల్ల అందంగా కనిపించకపోవడం మాత్రమే కాదు. మరెన్నో సమస్యలు ఉంటాయి. అందుకే, బెల్లీని తగ్గించుకోవాలి. అసలు బెల్లీ కారణంగా ఎలాంటి ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు వస్తాయో ముందుగా తెలుసుకోండి. దీంతో ఓ అవగాహన వచ్చి చాలా వరకు బెల్లీని తగ్గించుకుంటారు. బెల్లీ కామన్ అని అలా నిర్లక్ష్యం చేయకండి ఇది పెరిగితే ప్రాణాలకే ప్రమాదంగా మారుతుంది. బెల్లీ ఫ్యాట్ కారణంగా బెల్లీ చుట్టూ ఉండే అవయవాల్లో ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. దీని వల్ల బ్లడ్ ప్రెజర్, గుండె సమస్యలు, స్ట్రోక్ వంటివి కూడా పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, ఎప్పటికప్పుడు కూడా బెల్లీని తగ్గించుకోవడం చాలా ముఖ్యం. బెల్లీ పెరిగిందంటే గుండెకి ప్రమాదం పొంచి ఉన్నట్లే. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండాలన్నా, గుండె సమస్యలు రాకుండా ఉండాలన్నా ముందుగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించుకోండి. బెల్లీ ఫ్యాట్ కారణంగా విజెరల్ ఫ్యాట్ పెరుగుతుంది. దీని వల్ల ఈస్ట్రోజెన్, ఇన్సులిన్, కార్టిసాల్ లెవల్స్ పెరిగి హార్మోనల్ ప్రాబ్లమ్స్ వస్తాయి. అందులో ఆడవారికి ముఖ్యంగా ఇరెగ్యులర్ పీరియడ్స్, అలసట, బరువు పెరగడం వంటి సమస్యలు ఎక్కువగా వస్తాయి. కాబట్టి, ఇలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకు బెల్లీని పెంచుకోకుండా చూడండి. బెల్లీ ఫ్యాట్ కారణంగా మీ కణాలకి ఇన్సులిన్ నిరోధకతని కలిగిస్తుంది. రోజులు పెరిగేకొద్దీ, ఇది హై బ్లడ్ షుగర్ లెవల్స్, డయాబెటిస్‌కి కారణమవుతుంది. డయాబెటిస్ కారణంగా అదనపు సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి, బెల్లీ ఫ్యాట్ పెరగకుండా చూడండి. షుగర్ పెరిగితే ఆటోమేటిగ్గా బాడీలో ఇతర అవయవాలపై ఎఫెక్ట్ పడుతుంది. కాబట్టి, షుగర్ పెరగకుండా జాగ్రత్తగా పడాలి. బెల్లీ ఎక్కువగా ఉంటే చాలా సమస్యలొస్తాయి. దీని వల్ల బెల్లీ చుట్టూ ఫ్యాట్ పెరిగి ఆహారం జీర్ణమవ్వడానికి చాలా టైమ్ పడుతుంది. గట్ బ్యాక్టీరియాపై ఎఫెక్ట్ పడి బ్లోటింగ్, అజీర్ణం, మెటబాలిజంపై ఎఫెక్ట్ పడుతుంది. జీర్ణ సమస్యలు రావడానికి ముఖ్య కారణాల్లో ఒకటి బెల్లీ ఫ్యాట్. కాబట్టి, బెల్లీని తగ్గించుకోండి. బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీలో ఇన్‌ఫ్లమేషన్, మోలక్యూల్స్ రిలీజ్ అవుతాయి. వీటి కారణంగా త్వరగా వయసు పెరిగినవారిలా కనిపించడం, కొల్లాజెన్ డ్యామేజ్ అవ్వడం జరుగుతుంది. దీంతో మీ స్కిన్ డల్‌గా టైర్డ్‌గా కనిపిస్తుంది. చర్మ డల్‌గా కనిపించడానికి కారణమవుతుంది. అధ్యయనాల ప్రకారం విసెరల్ ఫ్యాట్ కారణంగా హై కార్టిసాల్, వాపుతో ఆందోళన పెరుగుతుంది. దీంతోపాటు మానసిక స్థితిలో మార్పులు, బ్రెయిన్ పనితీరు తగ్గుతుంది. కాబట్టి, బెల్లీ ఫ్యాట్‌ని ఎంత వీలైతే అంత తగ్గించుకోవాలి.


## ఉదయం ఈ డ్రింక్స్ తీసుకుంటే బీపీ అదుపులో!



పరిచయం, సమస్య తీవ్రత ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా చాలా మందిని వేధిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్యల్లో హై బ్లడ్ ప్రెషర్ (బీపీ) ఒకటి. ఆధునిక జీవనశైలి, ఒత్తిడి, ఆహారపు అలవాట్ల కారణంగా రక్తపోటు పెరగడం సర్వసాధారణమైపోయింది. దీర్ఘకాలంలో ఇది గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు దారితీయవచ్చు. అందుకే, బీపీని అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీనికి కేవలం మందులపైనే కాకుండా, రోజువారీ ఆహారపు అలవాట్లపై కూడా దృష్టి పెట్టాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఉదయపు డ్రింక్స్ పాత్ర, వాటి ప్రాముఖ్యత శరీ రంలో రక్తపోటు స్థిరంగా ఉండేలా చూసుకోవడంలో ఉదయం పూట తీసుకునే పానీయాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఖాళీ కడుపుతో కొన్ని రకాల డ్రింక్స్‌ను తీసుకోవడం వల్ల రక్తనాళాలు రిలాక్స్ అయ్యి, రక్త ప్రసరణ మెరుగు పడుతుంది. ఇది క్రమంగా బీపీని తగ్గించడానికి లేదా అదుపులో ఉంచడానికి సహాయ పడుతుంది. ఈ డ్రింక్స్ కేవలం బీపీకే కాక, శరీరానికి అవసరమైన పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లను అందించి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బీపీని కంట్రోల్ చేసే శక్తివంతమైన డ్రింక్స్ రక్తపోటును నియంత్రించడంలో అద్భుతంగా పనిచేసే కొన్ని డ్రింక్స్‌ను వైద్యులు, పోషకాహార నిపుణులు ప్రత్యేకంగా సిఫార్సు చేస్తున్నారు. వాటిలో ముఖ్యమైనవి: ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మ రసం కలుపుకుని తాగడం, నైట్రేట్లు అధికంగా ఉండే బీట్‌రూట్ జ్యూస్, ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా ఉండే కొబ్బరి నీళ్లు, యాంటీఆక్సిడెంట్ నిండిన గ్రీన్ టీ, ఇంకా రోగనిరోధక శక్తిని పెంచే ఉసిరి (ఆమ్లా) జ్యూస్. ఈ పానీయాలలో ఏదో ఒకదానిని రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవడం వల్ల బీపీని ప్రభావవం తంగా కంట్రోల్ చేసుకోవచ్చు. నిపుణుల సలహా, ముగింపు నిపుణుల అభి ప్రాయం ప్రకారం, ఈ సహజ సిద్ధమైన పానీయాలు బీపీ నియంత్రణకు దోహద పడినప్పటికీ, వీటిని రోజువారీ ఆహారం లో భాగంగా చేసుకోవడానికి ముందు ఒక సారి మీ వ్యక్తిగత వైద్యు డిని సంప్ర దించడం మంచిది. మందులు వాడుతున్న వారు కేవలం ఈ డ్రింక్స్‌పైనే ఆధార పడకుండా, సరైన వ్యాయామం, తక్కువ ఉప్పు, సమతుల్య ఆహారంతో పాటు ఈ పానీయాలను తీసుకోవడం ద్వారా హై బ్లడ్ ప్రెషర్ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. చిన్న మార్పులతో పెద్ద ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## వీటిని ముట్టుకున్నారో.. చిన్నతనంలోనే వృద్ధాప్యం!

ఆరోగ్యాన్ని సకాలంలో జాగ్రత్తగా చూసుకోకపోతే భవిష్యత్తులో అది చాలా తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందుకే మీరు కొన్ని ఆహారాలు తినే ముందు జాగ్రత్తగా ఆలోచించాలి. ముఖ్యంగా ఈ కింది ఆహారాలు అదే పనిగా తీసుకుంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీపావళి పంఆరోగ్యాన్ని సకాలంలో జాగ్రత్తగా చూసుకోకపోతే భవిష్యత్తులో అది చాలా తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందుకే మీరు కొన్ని ఆహారాలు తినే ముందు జాగ్రత్తగా ఆలోచించాలి. ముఖ్యంగా ఈ కింది ఆహారాలు అదే పనిగా తీసుకుంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.డగ చాలా మందికి ప్రత్యేకం. ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండగ సందర్భంగా దాదాపు ప్రతి ఇంట్లో తీపి వంటకాలు, స్వీట్లు కనిపిస్తాయి. కానీ, ఇటీవల మార్కెట్లో లభించే అనేక స్వీట్లలో కల్తీ జరుగుతుంది. ఇది మన ఆరోగ్యానికి ఎంతో ముప్పు కలిగిస్తుంది. దీపావళి పంఆరోగ్యాన్ని సకాలంలో జాగ్రత్తగా చూసుకోకపోతే భవిష్యత్తులో అది చాలా తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందుకే మీరు కొన్ని ఆహారాలు తినే ముందు జాగ్రత్తగా ఆలోచించాలి. ముఖ్యంగా ఈ కింది ఆహారాలు అదే పనిగా తీసుకుంటే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.డగ చాలా మందికి ప్రత్యేకం. ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండగ సందర్భంగా దాదాపు ప్రతి ఇంట్లో తీపి వంటకాలు, స్వీట్లు కనిపిస్తాయి. కానీ, ఇటీవల మార్కెట్లో లభించే అనేక స్వీట్లలో కల్తీ జరుగుతుంది. ఇది మన ఆరోగ్యానికి ఎంతో ముప్పు కలిగిస్తుంది. ముఖ్యంగా అకాల వృద్ధాప్యానికి దారితీసే ఆహారాల్లో మొదటిది చక్కెర. ఎక్కువ చక్కెర తీసుకోవడం వల్ల బరువు పెరుగుతుంది. దీనివల్ల చర్మంపై యవ్వనం మాయమవుతుంది. వేయించిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. వేయించిన ఆహార పదార్థాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీనివల్ల చర్మంపై అకాల ముడతలు ఏర్పడతాయి. అందుకే వేయించిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఆహారం చెడిపోకుండా నిరోధించడానికి ప్రిజర్వేటివ్‌లు, ఇతర రసాయనాలను ఉపయోగిస్తారు. దీనిని ప్రాసెస్డ్ ఫుడ్ అంటారు. మీరు అలాంటి ఆహారాన్ని తినకుండా ఉండాలి. ఎందుకంటే ఇది మీ చర్మాన్ని దెబ్బతీస్తుంది. అలాగే ఎక్కువ రోజులు నిల్వ ఉంచే ఊరగాయ పచ్చళ్లు కూడా అకాల వృద్ధాప్యానికి కారణం అవుతుంది. కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల నిద్ర చక్రం దెబ్బతింటుంది. ఫలితంగా శరీరం అలసిపోయినట్లు అనిపిస్తుంది. అందుకే టీ, కాఫీ తీసుకోవడం కూడా మానేయాలి. కెఫీన్ శరీరంపై చెడు ప్రభావాలను చూపుతుంది. ఇది బరువును పెంచుతుంది. దీని కారణంగా చిన్నతనంలోనే పెద్దవారిగా కనిపించడం ప్రారంభిస్తారు.



## చపాతీ ఇంత డేంజరా..?

నేటి మన జీవనశైలి చాలా మారిపోయింది. ఫాస్ట్ ఫుడ్ నిత్యం తినడం వల్ల చాలా మందికి కడుపు సమస్యలు పెరుగుతున్నాయి. ఈ సమస్యకు ప్రధానమైన కారణాలలో ఒకటి గోధుమలు. క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ తరంగ్ కృష్ణ ఇటీవల సోషల్ మీడియాలో ఈ విషయాన్ని వెల్లడించారు. నేటి మన జీవనశైలి చాలా మారిపోయింది. ఫాస్ట్ ఫుడ్ నిత్యం తినడం వల్ల చాలా మందికి కడుపు సమస్యలు పెరుగుతున్నాయి. ఈ సమస్యకు ప్రధానమైన కారణాలలో ఒకటి గోధుమలు. క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ తరంగ్ కృష్ణ ఇటీవల సోషల్ మీడియాలో ఈ విషయాన్ని వెల్లడించారు. కేవలం 21 రోజులు గోధుమలతో చేసిన ఆహారాలు మానేయడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏమిటో ఆయన వివరించారు. ఈ రోజుల్లో లభించే గోధుమలలోని గ్లూటెన్ కంటెంట్ చాలా మందిలో జీర్ణ సమస్యలను పెంచుతున్నాయి. అదే మన పూర్వికుల కాలంలో లభించిన గోధుమలతో ఈ సమస్య లేదు. వీటిని తినడం ద్వారా 80-100 సంవత్సరాలు జీవించారు. ఎందుకంటే ఆ కాలంలో గోధుమలను పొట్టుతో సహజంగానే తీసుకునేవారు. అయితే నేటి గోధుమలు చాలావరకు జన్యు పరంగా మార్పు చేయబడ్డాయి. దీని వలన దానిలోని గ్లూటెన్ జీర్ణం కావడం కష్టమవుతుంది. అందుకే మీ ఆహారంలో గోధుమలను తొలగిస్తే జీర్ణవ్యవస్థకు గొప్ప ఉపశమనం లభిస్తుంది. మీకు కడుపు ఉబ్బరం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సాధారణ జీర్ణ సమస్యలు ఉంటే మాత్రం వెంటనే మానేయాలి. కొవ్వు కాలేయం ఉన్నవారికి, గ్లూటెన్ చాలా ప్రమాదం.



## కల్తీ ఆహారం.. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం!

ప్రపంచవ్యాప్తంగా కల్తీ ఆహార పదార్థాల ముప్పు తీవ్రరూపం దాలుస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రతి సంవత్సరం దాదాపు 2.2 మిలియన్ల మంది ప్రజలు కల్తీ ఆహారాన్ని తీసుకోవడం వల్ల మరణిస్తున్నారు. ఈ భయంకరమైన సంఖ్య ఆహార భద్రతపై మనం దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతోంది. డయేరియా వంటి సాధారణ సమస్యల నుండి క్యాన్సర్, గర్భస్రావం వంటి ప్రాణాంతక, దీర్ఘకాలిక వ్యాధుల వరకు, సుమారు 200 రకాల రుగ్మతలు ఈ విషతుల్య ఆహార పదార్థాల ద్వారా వ్యాపిస్తున్నట్లు డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేసింది. ఆహార కల్తీ ప్రజారోగ్యానికి ఒక నిశ్శబ్ద ముప్పుగా మారి, కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేస్తోంది. నిత్యం మనం వాడే అత్యంత ప్రాథమిక ఆహార పదార్థాలలోనే ఈ కల్తీ విస్తృతంగా జరుగుతుండటం ఆందోళనకరం. పాలు, కారం, పసుపు, టీ పొడి, ఉప్పు, మిరియాలు, ఆవాలు వంటి కిరాణా సరుకులతో పాటు కూరగాయలు, పండ్లలో కూడా కల్తీ మాఫియా పంజా విసురుతోంది. లాభాపేక్షతో కేటుగాళ్లు ఆహార పదార్థాలలో డిటర్జెంట్, యూరియా, రంపపు పొట్టు, రంగుల కోసం కాంగోరెడ్, మెటానిల్ ఎల్లో వంటి ప్రమాదకర రసాయనాలను, అలాగే ఇనుము పొడి, సుద్దపొడి వంటివి కలుపుతున్నారు. కొన్ని సందర్భాలలో బొప్పాయి గింజలు, బ్రహ్మజెముడు గింజలు వంటి వాటిని కూడా కల్తీ కోసం ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ కల్తీ పదార్థాలన్నీ మనిషి శరీరానికి దీర్ఘకాలికంగా హాని కలిగిస్తాయి. అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలలో కల్తీని గుర్తించడం అనేది ప్రతి పౌరుడికి అత్యవసరం. వినియోగదారులు కొనుగోలు చేసేటప్పుడు నాణ్యత, రంగు, వాసన పట్ల అప్రమత్తంగా ఉండాలి. అధిక రంగు, అసాధారణమైన రుచి, లేదా అనుమానాస్పదంగా కనిపించే ఏ ఆహారాన్నైనా నివారించాలి. అధికారిక ముద్రలు, లైసెన్సులు ఉన్న సంస్థల నుండి మాత్రమే ఆహారాన్ని కొనుగోలు చేయడం మంచిది. అనుమానం ఉన్నప్పుడు సాధారణ గృహ పరీక్షలు లేదా ఆహార భద్రత అధికారుల సహాయంతో కల్తీని నిర్ధారించుకోవాలి. ప్రజలు ఈ కల్తీ ప్రమాదం పట్ల అప్రమత్తంగా ఉండటం, సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మాత్రమే తమ ఆరోగ్యాన్ని కాపాడుకోగలరు. స్వచ్ఛమైన, సురక్షితమైన ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా విషతుల్య వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చు. ఆహార కల్తీ అనేది కేవలం ఒక చట్టపరమైన సమస్యే కాక, ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి సంబంధించిన సవాలు. కాబట్టి, ప్రతి ఒక్కరూ కల్తీ ఆహారాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తమ ఆరోగ్యం పట్ల పూర్తి బాధ్యత వహించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.





# సినిమా



## జటాధరలోని జో లాలీ జో సాంగ్ ప్రోమో రిలీజ్




టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు తన తదుపరి చిత్రం 'జటాధర' తో ప్రేక్షకులను అలరించడానికి సన్నద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హాను ముఖ్యమైన పాత్రలో నటించారు.వెంకట్ కల్యాణ్ మరియు అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ తెలుగు-హిందీ ద్విభాషా చిత్రం పై భారీ అంచనా లు ఉన్నాయి. ఈ చిత్రం తెలుగు మరియు హిందీలో నవంబర్ 7న విడుదల కానుంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్ ఈ సినిమాలోని జో లాలీ జో సాంగ్ ప్రోమోని విడుదల చేసారు. అక్టోబర్ 24న ఈ ఫుల్ లిరికల్ సాంగ్ ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ ప్రాజెక్టును ఉమేష్ కెఆర్ బన్సాల్, ప్రెర్నా అరోరా, శివన్ నారంగ్ మరియు నిఖిల్ నంద భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శిల్ప శిరోద్కర్, రవి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ఒక ఫాంటసీ సూపర్‌నేచురల్ థ్రిల్లర్‌గా ప్రచారం చేయబడింది. శివన్ నారంగ్, ప్రేరణ అరోరా, నిఖిల్ నందా మరియు ఉజ్వల్ ఆనంద్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జీ మ్యూజిక్ కంపెనీ సౌండ్‌ట్రాక్ ఉంది.

## ప్లాస్టిక్ సర్జరీపై స్పందించిన జాన్వీ

అందం కోసం హీరో, హీరోయిన్లే కాకుండా సాధారణంగా ప్రజలు కూడా పలు ప్రయత్నాలు చేస్తున్నారు. బ్యూటీ పార్లర్స్‌కు వెళ్లడం పలు విధాల ప్రయత్నాలు చేస్తూ అందంగా మారిపోతున్నారు. ఇక హీరోయిన్ల విషయానికొస్తే.. ఇండస్ట్రీలో రాణించేందుకు ఎంతకైనా తెలగించేస్తారు. కొందరు గ్లామన్ డోస్‌తో పాపులారిటీ దక్కించుకుంటే.. మరికొందరు మాత్రం తమ అందంతోనే మంత్రముగ్ధులను చేస్తుంటారు. ఇంకా కొందరైతే.. ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుని తమ బాడీలో సరిగ్గా లేని భాగాన్ని సరి చేసుకుంటుంటారు. ఇలా సినిమా ఇండస్ట్రీలో ఎంతోమంది ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారు. ఇక అతిలోక సుందరి శ్రీదేవి కూతురుగా వచ్చిన జాన్వీ కపూర్ కూడా ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, జాన్వీ కపూర్ 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో పాల్గొని క్లారిటీ ఇచ్చింది. "నా ప్రతి నిర్ణయం వెనుక మా అమ్మ సలహా ఉంది. ఆమె అనుభవం వల్ల నేను తప్పులు చేయకుండా ఉంటున్నాను. యువతులు సోషల్ మీడియాలో చూసిన దాన్ని బ్లైండ్‌గా ఫాలో అవ్వకూడదు. ఎవరో చేసినట్లు మనం సర్జరీ చేయించుకోవాలని అనుకోవడం ప్రమాదకరం. అందుకే పారదర్శకత చాలా ముఖ్యం. ఎవరో డాక్టర్లుగా నటిస్తూ, ఒక నటికి చేసిన సర్జరీల లిస్ట్ చూపిస్తూ వీడియోలు చేస్తారు. అలా నా ఫొటో పెట్టి బఫెలో ప్లాస్టీ చేసుకుందట అని చెప్పారు. అది చూసిన నేను షాక్ అయ్యా. అలాంటి తప్పుడు సమాచారం విని ఎవరైనా యువతి ప్రయత్నించి ఏదైనా తప్పు జరిగితే, అది భయంకరమైన విషయం యువతులు తమ శరీరాన్ని ప్రేమించాలి. మనం మనల్ని అంగీకరించడం సిగ్గు కాదు. సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు మన మనసును ప్రభావితం చేయొద్దు. ప్రతి ఒక్కరికీ అందం అంటే వేరు. ఎవరు చెప్పిన స్టాండర్డ్స్‌కి లోబడవద్దు" అని చెప్పుకొచ్చింది.



## రెడ్ డ్రెస్‌లో సెగలు పుట్టిస్తోన్న శ్రీలీల

ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది.పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది.పెళ్లి సందడి తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి.



వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా లు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు తో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా లు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి.తర్వాత మళ్లీ పుష్ప2 లో కిసక్కీ డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## విద్రోహి సినిమా అందరనీ అలరిస్తుంది

రవి ప్రకాష్, శివకుమార్, చరిష్మా శ్రీఖర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటించిన 'విద్రోహి' సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని దర్శక నిర్మాత వెంకట సుబ్రహ్మణ్యం విజ్జన అన్నారు. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో శుక్రవారం విడుదల అవుతుందని తెలిపారు. అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన దర్శక నిర్మాత వీఎస్వీ మీడియా కు చిత్ర విశేషాలను వివరించారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని ఇటీవలే హీరో శ్రీకాంత్, ఫస్ట్ సాంగ్‌ని వివి వినాయక్ , సెకండ్ సాంగ్ ఆర్ పి పట్నాయక్ విడుదల చేశారని, ఆడియో ప్రేక్షకాదరన పొందుతున్నాయన్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుని ఈ నెల 24 న విడుదలకానున్న ఈసినిమా ట్రైలర్‌ను కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఆవిష్కరించారని తెలిపారు. విద్రోహి సినిమాలో రవిప్రకాష్, శివ కుమార్ అద్భుతంగా నటించారని, ఇందులోని ప్రతి క్యారెక్టర్ ఆకట్టుకునేలా ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు రాని సరికొత్త పాయింట్‌తో సస్పెన్స్ క్రైమ్



థ్రిల్లర్‌గా ఈ సినిమాను రూపొందించామని వెల్లడించారు. సినిమాలో తాగుబోతు రమేష్, మధునందన్, కోటేశ్వరరావు, జబర్దస్త్ బాబీ, రణ్వీర్ సాయి, ఆర్ కర్ణ, నవికేత్ పాటిల్, రాఘవేంద్ర పప్పుల, అన్వేష్ తదితర తారాగణం నటించిందని, ఈసినిమాకు సంగీతం భీమ్స్ సిసిరోలియో అద్భుత బాణిలను అందించారని, ఎడిటింగ్ ఉపేంద్ర, ఎంఎన్ఆర్, డీవోపీ సతీష్ ముత్యాల, లిరిక్స్ సురేష్ గంగుల, దేవ్ పవార్, ఉమా వంగూరి, కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, డైరెక్షన్ తన సారథ్యంలో సాగిందన్నారు.

## బిగ్‌బాస్ ఎపిసోడ్‌లో సల్మాన్ ఖాన్ ప్రవర్తన



బుల్లి తెరపై అత్యంత ప్రజాదరణ పొందిన రియాలిటీ షో బిగ్ బాస్. ఈ కార్యక్రమం పలు భాషలలో సక్సెస్ ఫుల్‌గా నడుస్తూ అత్యంత ఆదరణ పొందింది. ఇక హిందీలో కూడా ఈ షోకి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ షో కి హోస్ట్‌గా బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ ఎప్పటినుంచో ఉన్నారు. పవర్ ఫుల్ హోస్టింగ్‌తో ప్రేక్షకుల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. మత్కా రమైన వ్యాఖ్యలు, కౌంటర్లతో షోకు ఎనలేని క్రేజ్ తెచ్చారు. అయితే, తాజా వీకెండ్ ఎపిసోడ్‌లో సల్మాన్ ప్రవర్తనపై సోషల్ మీడియాలో వివాదం రేగింది. నెటిజన్లు సోషల్‌మీడియాలో షేర్‌చేస్తున్న వీడియో ల్లో సల్మాన్ ముఖం ఉబ్బిపోయినట్లు, కళ్లు వాచినట్టు కనిపిం చిందని చెబుతున్నారు. కొంతమంది ఆయన ప్రవర్తన కూడా విచిత్రంగా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో "సల్మాన్ ఖాన్ మద్యం తాగి బిగ్ బాస్ ఎపిసోడ్ హోస్ట్ చేశాడా?" అనే ప్రశ్న చర్చనీ యాంశమైంది. ఇక సల్మాన్ అభిమానులు మాత్రం ఈ ఆరోపణలను పూర్తిగా ఖండించారు. వాస్తవానికి, సల్మాన్ ఇటీవల చాలా బిజీ షెడ్యూల్‌లో ఉన్నా రని, దాంతోనే ఆయన అలసిపోయి కనిపిం చారని చెబుతున్నారు. మహాభారత్ సీరి యల్ నటుడు పంకజ్ ధీర్ మరణిం చడంతో సల్మాన్ ఆయన అంత్య క్రియలకు హాజరయ్యాడు. ఆ తర్వాత సౌదీ అరేబియా లోని రియాద్ వెళ్లి ఒక కార్యక్రమం లో పాల్గొ న్నారు. అక్కడ ఆమిర్ ఖాన్, షారుఖ్ ఖాన్లతో వేదిక పంచుకున్నారు. అనంతరం నేరుగా భారత్‌కి తిరిగి వచ్చి తన కొత్త సినిమా షూటింగ్‌లో పాల్గొని, వెంటనే బిగ్ బాస్ వీకెండ్ ఎపిసోడ్‌కి హాజరయ్యాడు. టైట్ షెడ్యూల్ కారణంగానే సల్మాన్ సరిగా నిద్రపోలేదని, అందువల్ల కళ్లలో వాపు, ముఖం ఉబ్బినట్లు కనిపించిందని అభిమానులు స్పష్టంచేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో ఈ వీడియోలు విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.


## వినని కథను వినేందుకు సిద్ధమా..

బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరిస్తున్న మలయాళ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో వస్తున్న లేటెస్ట్ మూవీ 'వృషభ'. నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకోగా..అక్టోబర్ 16న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కావాల్సి ఉండగా వాయిదా పడి.. నవంబర్ 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతున్నది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మరో అప్డేట్ ఇచ్చాడు మోహన్ లాల్. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదికగా.. 'కొన్ని కథలు చెప్పడానికే ఉంటాయి.. మరికొన్ని గర్జించడానికి ఉద్దేశించబడ్డాయి. ఎప్పుడు వినని 'వృషభ' కథను వినేందుకు మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి.. అక్టోబర్ 25న బిగ్ అనౌన్స్‌మెంట్ రాబోతున్నది' అంటూ ఓ స్పెషల్ పోస్టర్ షేర్ చేశాడు. ఇందులో మోహన్ లాల్ రెండు డిఫరెంట్ క్యారెక్టర్స్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నాడు. కాగా.. ఈ మూవీని భారీ బడ్జెట్‌తో షోభా కపూర్, సికె పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సైరభ్ మిశ్రా, అభిషేక్, విశాల్ గుర్నాని, ఎక్తా ఆర్. కపూర్ నిర్మిస్తున్నారు. ఇందులో సమర్జిత్ లంకేష్, షానయా కపూర్, జహ్రా ఎస్, ఖాన్, శ్రీకాంత్, రాగిణి ద్వివేది కీలక పాత్రలో కనిపించనున్నారు.




## ఫౌజీలో ఆ బ్యూటీ ఫిక్స్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా.. నెట్టింట సెలబ్రేషన్స్ స్టార్ట్ అయ్యాయి. సెలబ్రిటీల దగ్గర నుంచి ఫ్యాన్స్ వరకు సోషల్ మీడియాలో ప్రభాస్ పోస్టర్లు షేర్ చేస్తూ బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు. అలాగే నిర్మాణ సంస్థలు కూడా పోటాపోటీగా రెబల్ స్టార్ నటిస్తున్న సినిమాల నుంచి వరుస అప్డేట్స్ ఇస్తూ ఫ్యాన్స్‌కు మరింత ఖుష్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే.. ప్రభాస్ హను రాఘవపూడి కాంబోలో వస్తున్న సినిమా నుండి కీలక అప్డేట్ వచ్చింది. వీరిద్దరి కాంబోలో రాబోతున్న మూవీ టైటిల్ అనౌన్స్ చేశారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ పేరు ఫౌజీగా ప్రకటించారు. చాలా కాలం నుండి ఫౌజీనే టైటిల్ అని ప్రచారం జరుగుతుండగా చిత్ర యూనిట్ దాన్నే ఫైనల్ చేసింది. ఇక ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉండగా పాన్ ఇండియా లెవల్‌లో దీనిని తెరకెక్కిస్తున్నారు. పోస్టర్‌లో ప్రభాస్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నాడు. అంతే కాకుండా 'ఏ బెటాలియన్ హూ ఫైట్స్ ఎలోన్' అంటూ షేర్ చేసిన పోస్టర్ ప్రజెంట్ ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులను కూడా ఆకట్టుకుం టుంది. అలాగే



ప్రభాస్ వరుస ప్రాజెక్టులలో 'ది రాజాసాబ్' ఒకటి. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతి స్పెషల్‌గా రిలీజ్ కాబోతుండగా.. అందులో నుంచి కూడా డార్లింగ్ స్పెషల్ పోస్టర్‌ను షేర్ చేశారు చిత్ర బృందం. ప్రజెంట్ ప్రభాస్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా.. ప్రభాస్ 'ఫౌజీ'కు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట సందడి చేస్తుంది. ఇందులో 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ చైత్ర ఆచార్ ఓ కీలక రోల్‌లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈమె ఫైనల్ కాగా.. త్వరలో దీనిపై కూడా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు టాక్.

## ఏడాదికి మూడు సినిమాలు: శర్వా

ఒక ప్పుడు విరామం లేకుండా సినిమాలుచేస్తూ.. అడపాదడపా హిట్లు కొడుతూ ఉండేవాడు శర్వానంద్. కానీ 2022లో 'ఒకే ఒక జీవితం'తో ఓ మోస్తరు ఫలి తాన్ని అందుకున్నాక అనూహ్యంగా అతడి కెరీర్లో పెద్ద గ్యాప్ వచ్చేసింది. రెండేళ్ల పాటు తన నుంచి సినిమానే రిలీజ్ కాలేదు. ఈ విరామం తర్వాత గత ఏడాది 'మనమే' సినిమాతో పలకరించాడు శర్వా. కానీ ఆ సినిమా అతడికి నిరాశనే మిగిల్చింది. ఈ ఏడాది శర్వా నుంచి రిలీజే లేదు. అంటే మూడేళ్ల వ్యవధిలో కేవలం ఒక్క రిలీజ్‌తో సరిపెట్టాడు శర్వా. ఒక యంగ్ హీరో కెరీర్లో ఇలాంటి గ్యాప్ రావడం తన కెరీర్‌కు తీవ్ర ఇబ్బంది కలిగించే విషయమే. ఐతే ఈ గ్యాప్‌నంతా వచ్చే ఏడాది కవర్ చేసేయబోతున్నాడు శర్వా. 2026లో అతడి సినిమాలు మూడు రిలీజయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి.



'సామజవరగమన' దర్శకుడు రామ్ అబ్బరాజు దర్శకత్వంలో శర్వా నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారీ నారీ నడుమ మురారి' వచ్చే సంక్రాంతికి షెడ్యూల్ అయింది. ఆ సీజన్లోనే సినిమా వస్తుందా లేదా అనే సందేహాలున్నాయి. కానీ పండక్కి మిస్ అయినా ఇంకో నెలరోజుల్లోపే సినిమా విడుదలయ్యే అవకాశముంది.

# పోలీసుల విధుల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

**ఎస్సై కే. పవన్ కుమార్**



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి):పోలీసుల విధుల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి అని మహాదేవపూర్ ఎస్సై కే. పవన్ కుమార్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాలు లో భాగంగా శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి మహాదేవపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ పోలీసుల విధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు అసువులు బాసిన పోలీస్ అమరవీరులు అయ్యారని అన్నారు వారి సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాలు లో భాగంగానే నేడు మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో జరిగే రోజు వారి విధులు, కేసుల గురుంచి స్టేషన్ లో మైంటైన్ అయ్యే రికార్డుల గురుంచి, డైల్ -100 ప్రాముఖ్యత, సైబర్ నేరాలు జరిగినపుడు 1930 ఎలా సంప్రదించాలి అనే విషయాల మీద అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమం లో మహాదేవపూర్. 2వ ఎసై, సాయి శశాంక్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ భూ సేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి):చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ భూ సేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ మొదటి, రెండు దశలకు భూ సేకరణ ప్రక్రియపై, ఎస్‌డీసీ, ఎల్ఏ, ఆర్%డ%ఆర్ మరియు ఇరిగేషన్, మెగా కంపెనీ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్న కాళేశ్వరం చాలా ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ అని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి చేయడంలో భూ సేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులు, మ్యుటేషన్ ప్రక్రియలు, పరిహారం చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఎస్‌డీసీ, భూ సేకరణ, ఆర్%డ%ఆర్, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో వనిచేసి ప్రాజెక్టు వనుల్లో ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు తగిన పరిహారం అందేలా, పునరావాస కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టు పురోగతిపై ప్రతి వారం సమీక్షలు నిర్వహించి, ప్రగతిని అప్‌డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి,ఇరిగేషన్, మెగా కంపెనీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ ఎల్. విజయలక్ష్మి శుక్రవారం పరిశీలించారు మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం గ్రామ పంచాయతీలో నూతనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులచే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ వేగవంతంగా ఇల్లు కట్టడం పూర్తి చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహప్రవేశం చేసేటట్లుగా వేగవంతంగా పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరయి నిర్మాణ పని మొదలు చేయని లబ్ధిదారులు వెంటనే నిర్మాణం పని ప్రారంభించాలని లేనిచో వారికి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు రద్దు పరచడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్, ఉపాధి హామీ ఏపీవో సునీత, ఎలికేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి గాయత్రి, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ.



ఖానాపురం, అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యుడు కొండా శ్రీనుసరిత దంపతుల కుమార్తె పుష్పాలంకరణ వేడుకలకు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై చిన్నారి కొండ ప్రణవిపై పుష్ప అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాషబోయిన ఐలయ్య, సీనియర్ నాయకులు దుగ్యాల రాజేశ్వర్ రావు, గుగులోతు లక్ష్మణ్ నాయక్, జాటోత్ సదర్ లాల్, జాటోత్ బాలునాయక్, భూస అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ రమేష్, బందరపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఆలేటి వీరాస్వామి, అన్నబోయిన శ్రీను, పీనింటి రామారావు, వెంకన్న, రవి, బిక్షపతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న**



పెద్దవంగర, అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌనీ వెంకన్న, జిల్లా అధ్యక్షుడు యమగాని వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేజీకేఎస్ రాష్ట్ర సలహాదారులు గునిగంటి మోహన్ తో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలోని గీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఎం, మంత్రులను ఎన్నిసార్లు కలిసిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్గ్రేషియా బాధితులు స్వయంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపట్టినా, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రమాదకరమైనప్పటికీ బతుకుదెరువు కోసం గీత వృత్తిని కొనసాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు దూరమైతే ఆ కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. ఏళ్ల తరబడి గీత కార్మికులకు చెల్లించాల్సిన ఎక్స్గ్రేషియా పెండింగ్ లో ఉందని, ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఏడాది గడిచినా, ఇరవై వేలు మించలేదని తెలిపారు. ఈ విధంగా పంపిణీ చేస్తే పదేళ్లు గడిచిన కాటమయ్య రక్షణ కవచాలు అందించలేరని పేర్కొన్నారు. ఎన్నికల్లో గీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానం మేరకు రూ. 4000 పెన్షన్ చెల్లించాలన్నారు. ఎక్స్గ్రేషియా 10 లక్షలకు, మద్యం షాప్ టెండర్లలో 25 శాతం పెంచాలన్నారు. సాఫ్ట్ డ్రింక్ లను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును దండుకుంటున్నాయని ధ్వజమెత్తారు. పక్కా ఆర్గానిక్, ప్రకృతి పానీయం నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదు అని ప్రశ్నించారు? ఇన్ని ఏండ్లలో కేంద్రంలోని బీజేపీ సర్కారు ఒక్క పథకమైనా గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశ పెట్టిందా అని నిలదీశారు. పెంచిన జీఎస్టీని తగ్గించి, ప్రజలకు మేలు చేశామని కేంద్రం చెప్పుకోవడం సరికాదన్నారు. గీత వృత్తిని ఆధునీకరించి, నీరా, తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నారు. యువతీ యువకులకు ఉపాధి కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.

**కేజీకేఎస్ మండల కమిటీ ఎన్నిక.**

కల్లుగీత కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అనపురం చంద్రమౌళి, ఉపాధ్యక్షుడిగా బీసు వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడి యాకయ్య, గౌరవ అధ్యక్షుడిగా బొమ్మెర వెంకన్న, సలహాదారుగా బీసు యాదగిరి, సహాయ కార్యదర్శిగా ఎరుకుల సమ్మయ్య, కోశాధికారిగా బొమ్మెర సోమయ్య, సభ్యులుగా మద్దెల గురువయ్య, ముత్యం సోమయ్య, తండాల సంపత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తొర్రూరు మండల గౌరవ అధ్యక్షుడు నలమాస శ్రీనివాస్, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శి దీకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ 96వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



రాయపర్తి, అక్టోబర్ 24( వుదయం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా జూబ్లీహిల్స్ 96వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే ధ్యేయంగా శుక్రవారం 96వ డివిజన్లో ఇంటి ఇంటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలుపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీపీసీసి అధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు రెండు లక్షల రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లు ఉచిత కరెంటు, రైతులకు బోనస్, ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, 60 వేల ప్రభుత్వ టీచర్స్ భర్తీ, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె తెలిపారు.జూబ్లి హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని కార్యకర్తలకు తప్పనిసరిగా గెలిపించాలని కోరారు.

# గోరక్షకులకు భద్రత కల్పించాలి

**గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చెయ్యాలి**



ధర్మపురి అక్టోబర్ 24(వుదయం విలేకరి):తెలంగాణ రాష్ట్రంలో గోసంరక్షణ చేయాలని గోసంరక్షకులకు భద్రత కల్పించాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ డిమాండ్ చేశారు.బుగ్గారం మండల కేంద్రంలో సాంబశివ ఆలయ ఆవరణలో ప్రారంభించిన అగస్త్య కామధేను గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన తర్వాత ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో గోరక్షకులపై దాడులు ఎక్కువ అయ్యాయని, వారిని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని వారికి పరోక్షంగా ప్రభుత్వం సహకరిస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపకులు అగస్త్య మహారాజ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొమ్ము రాంబా బు,జిల్లా అధికార ప్రతినిధి మర్రి పల్లి సత్యం,పట్టణ ప్రధాన కార్యద ర్శిలు తిరుమందాస్ సత్యనారా యణ,సంఘీ మాధవ్,మండలజీ సూరజ్ మనోజ్,సుంకం ప్రశాంత్,విలా సారపు పోచారాజు,శివకు మార్,సుంకం తిరుపతి,జగదల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

**పగలు - రాత్రి యథేచ్ఛగా తరలింపు**

**- స్మగ్లర్లకు నాయకుల అండదండలు**

**మా కడుపులు కొట్టద్దని వేడుకుంటున్న ట్రాక్టర్ ఓనర్లు**



బెల్లంపల్లి, అక్టోబర్24 (వుదయం ప్రతినిధి) : కొమురం భీమ్ జిల్లా రెబ్బెన మండలంలోని ఇసుక స్మగ్లర్లు పలు వాగుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల పేరుతో రాత్రి పగలు తేడాలేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తూ తాండూరు ట్రాక్టర్ ఓనర్ల డైవర్ల కడుపులు కోరుతున్నారని ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని శనివారం సంత నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెబ్బెన మండలం నుండి పగలు రాత్రి తేడాలేకుండా ట్రాక్టర్లలో ఇసుకను అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. నయబ్ తహశీల్దార్ కల్పనకు ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. అనంతరం తాండూర్ మండల ట్రాక్టర్ యజమానుల సంఘం అధ్యక్షుడు పి భాస్కర్ గౌడ్, కార్యదర్శి మామిడాల రాజేశం మాట్లాడుతూ.. వేము గత కొన్ని సంవత్సరాలుగా పెరిగిన డిసిల్ మరియు డ్రైవర్ వేతనాలు ఫైనాన్సు కిస్తులు చెల్లిస్తూ మండలంలో ఇసుక రవాణా చేస్తూ జీవనోపాధి పొందుతున్నామని నెలలో కేవలం 8 నుండి 10 ట్రిప్పులు కొడుతూ తక్కువ ఆదాయంతో ట్రాక్టర్లను నడిపిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం మంజురు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు మేము నెన్నెల మండలము కర్జీ వాగు నుండే తాండూర్ మండలమునకు ఎనభై కిలోమీటర్ల దూరం నుండి మూడు వేల మూడువందలకె ఇసుకను ఇంటికి చేరవేస్తున్నాము కొందరు అండూర్ మండలానికి చెందిన నాయకులూ తమ స్వార్థం కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రెబ్బెన నుండి అక్రమ ఇసుకను తెప్పిస్తూ ఇదే దళారులు కిరాయి తీసుకొని వారికీ తక్కువ చెల్లిస్తూ మీగిలిన డబ్బులను దండుకుంటున్నారు అని చెప్పారు. మా ట్రాక్టర్ యజమానుల జవోనపాది లేకుండా చేసి మాకు నష్టము కలిగిస్తున్నారు. రెబ్బెన మండలానికి చెందిన ఇసుకను చేసుకురావడానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తి ట్రాక్టరు ఇసుకను రెండువేల రెండువందలకే రవాణా చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మామిడాల రాజేశం, పిరా శంకర్, పుదరి అనిల్ కుమార్, ముదం జనార్ధన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్డీ పట్టా అందుకున్న మండల వాసి



జన్నారం, అక్టోబర్ 24(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కలమడుగు గ్రామ మాజీ సర్పంచ్ బొంతల మల్లేష్ కుమారుడు బొంతల మధుకర్ వ్యవసాయ అంశంలో పీహెచ్డీ పట్టాను సాధించారు.పంటలపై వివిధ నీటిపారుదల పద్ధతులు డ్రోన్ తో మందుల పిచికారి కలుపు నియంత్రణ తదితర అంశాలపై ఆయన పరిశోధన చేశారు. దీంతో ఆయనను హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ వి రాములు చేతుల మీదుగా బొంతల మధుకర్ కు పిహెచ్డి పట్టాను అందజేశారు.ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించి కలుపు నియంత్రణలో సమర్థతను పెంచడంలో, నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో, కలుపు నియంత్రణ ఖర్చులను తగ్గించడంలో,మొక్కజొన్న పంట దిగుబడిని పెంచడంలో రైతులకు శాస్త్రీయ మార్గదర్శకాలు అందిస్తాయన్నారు.భవిష్యత్తులో రైతులకు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వ్యవసాయ ఉత్పాదకత పెంచే విధానాలపై దృష్టి సారిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మధుకర్ ను గ్రామస్తులతో పాటు పలువురు అభినందించారు.

# పత్తిని అమ్మేందుకు రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలి:ఏ ఓ సంగీత



జన్నారం, అక్టోబర్ 24(వుదయం విలేఖరి) సీసీఐలో పత్తిని అమ్మేందుకు రైతులు ముందుగానే స్లాట్ ను బుక్ చేసుకోవాలని జన్నారం మండల వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓ త్రిసంధ్య సూచించారు.శుక్రవారం జన్నారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో రైతులకు కిసాన్ కపాస్ పై అవగాహన కల్పించారు. సీసీఐలో పత్తిని అమ్మేందుకు పద్ధతి మారిందని ఇందులో భాగంగా ముందుగానే రిజిస్టర్ మొబైల్ నెంబర్ తో కపాస్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఫోన్ నెంబరు తప్పుగా ఉన్నవారు ఏఈఓ లను సంప్రదించి సరి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బావిలో దూకి తల్లి,కూతురు ఆత్మహత్య



జన్నారం, అక్టోబర్ 24(వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని మందపల్లి గ్రామంలో బావిలో పడి తల్లి, కూతురు మృతి చెందారని స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. ఆమె కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన భూదారపు స్పందన (24),చిన్న కుమార్తె వేద(9 నెలలు) తో పాటు బావిలో పడి మృతి చెందారన్నారు.కాగా స్పందన మానసిక స్థితి బాగా లేకపోవడంతో కొన్ని రోజుల నుండి చనిపోతానంటూ తరుచు అంటుండేదని ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం ఆమె ఇంటికి దగ్గరలో ఉన్న బావిలో చిన్న కుమార్తెతో పాటు దూకి ఆత్మహత్య చేసుకుందని సారంగాపూర్ గ్రామానికి చెందిన స్పందన తల్లి ఈశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.స్పందనకు నాలుగు సంవత్సరాల మరో కూతురు కూడా ఉంది.

# జగ్గయ్యపేటలో విషాదం ,హార్ట్ స్ట్రోక్తో 15 సంవత్సరాల బాలుడు మృతి





జగ్గయ్యపేట ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): జగ్గయ్యపేట పట్టణంలో హార్ట్ స్ట్రోక్ తో పదవ తరగతి చదువుతున్న 15 సంవత్సరాల బాలుడు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. శుక్రవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ట్యూషన్ కి వెళ్లేందుకు సైకిల్ పై బయలుదేరిన గోలి వెంకట గణేష్ కాగితాల బజార్లో సైకిల్ ట్యూషన్ కి వెళుతూ సైకిల్ పై నుంచి కింద పడిపోవటంతో చుట్టుపక్కల వారు స్పందించి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో వైద్యులు తక్షణమే స్పందించి వైద్య సేవలు అందించినప్పటికీ వెంకట గణేష్ మృతి చెందారు. హార్ట్ స్ట్రోక్ కారణంగానే మృతి చెందినట్లు వైద్యులు భావిస్తున్నారు. వెంకట గణేష్ తండ్రి గోలి రామారావు గతంలోనే మృతి చెందారు. తల్లి శిరీష వాలంటీర్ గా పనిచేసి ప్రస్తుతం ఆమె మిషన్ కుడుతూ కుమారుడ్ని కుమార్తెను పోషిస్తున్నారు. మృతుడు చెల్లి గోలి లక్ష్మీ నవ్య ఏడవ తరగతి చదువుతోంది. ఉన్నత చదువులు చదివి కొడుకు ఎదిగి వచ్చి ఆదుకుంటాడు అనుకుంటే కళ్ళముందే కొడుకు చనిపోవడంతో తల్లి శిరీష కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పరామర్శ గోలి వెంకట గణేష్ మృతి చెందిన వార్త తెలియగానే శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ హుటాహుటిన గణేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చైర్మన్ రాఘవేంద్ర పదివేల రూపాయల ఆర్థిక సాయం మృతి చెందిన గణేష్ కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

పత్రికా ప్రతినిధులు అల్లి కిషోర్, మెటి కల శ్రీనివాసు లు కుటుంబ పరిస్థితిని చైర్మన్ రాఘవేంద్ర దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి తక్షణ సహాయంగా పదివేల రూపాయలను అందించారు.

బాలుడు మృతితో అనాధగా మారిన ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# మాస్టర్ ఓరేటర్ సీజన్ 6 నారాయణ స్కూల్ ఆధ్వర్యంలో

మున్సిపల్ కమిషనర్







ప్రొద్దుటూరు, అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి): 1 నుండి 5వ తరగతి చిన్నారులకు. పిల్లల్లోని సృజనాత్మకత, నైపుణ్యం వెలికితీసే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం. సాఫ్ట్ స్కిల్స్, స్పీకర్ అంటే వారికి తెలిసిన విషయాన్ని తెలపడంఆరేటర్ అంటే పరిస్థితులకు తగిన విధంగా మాట్లాడటం. స్పీకర్ లను ఎలాగైనా తయారు చేయవచ్చు కానీ ఆరేటర్ లను తయారు చేయడం కష్టతరం. చిన్నారులను అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలి. పిల్లలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించాలి.డాక్టర్ రుక్సానా హసన్ ప్రస్తుతం వున్న ఆధునిక సాంకేతికతను అనుసరించి విద్యార్థులు అన్ని బాషాలు నేర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయులు వారి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తప్పనిసరిగా ఉపాధ్యాయులదే కీలకపాత్ర. విద్యార్థులకు క్రమశిక్షణ, సమయ పాలన ఉపాధ్యాయులు తొలిగా నేర్పాలి. ప్రతి ఒక్కరికీ తల్లి ప్రథమ గురువు. ఆమె పాఠశాల కు రాకముందే మనకు చాలా విషయాలు నేర్పుతుంది. విద్యార్థుల అభివృద్ధికి తల్లి పాత్ర కీలకం అని అన్నారు.

# ఉద్యోగుల డిఏ బిక్షం కాదు, రాజ్యాంగ హక్కు

- పలు ఉద్యోగ సంఘాల నాయకులు



ఉపాధ్యాయుడు కేవీ రత్నం, ఏ.పి.యు.ఎస్ నాయకులు



ఉపాధ్యాయులు మణి సుబ్బు, బి.టి. ఏ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి



ఉపాయాలు మాస ప్రసాద్, బి.టి. ఏ నాయకులు

నెల్లూరు, ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే డి ఏ బిక్షం కాదని అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని కూటమి ప్రభుత్వం గుర్తించుకోవాలని పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. జిల్లాలోని పలు ఉద్యోగ సంఘ నాయకులను పలకరించగా వారి ఆవేదనలు ఇలా వర్ణిస్తూ రావడం గ్రహించడం జరిగింది. యుటిఎఫ్, ఏపీటీఎఫ్, బి టి ఏ, ఏపీయుఎస్ ఇలా ప్రభుత్వానికి అనుకూలం, ప్రతికూలం కలిగిన సంఘ నాయకులు పేర్కొన్న అంశాలను గమనిస్తే. ఈ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు డిఏలు ఇచ్చి దీపావళి కానుకను ఇస్తారనుకుని ఆశపడ్డ ఉద్యోగులకు భంగపాటు మిగిలిందని పేర్కొన్నారు. మంత్రివర్గంతో కూడిన కమిటీ ఉద్యోగ సంఘ నాయకులతో చేసి చర్చలు సఫలం అవుతాయని భావించామన్నారు. స్వయాన ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘ నాయకులతో చర్చలు జరిపి నిరుత్సాహంతో కూడినటువంటి ఒక డీఎని ఇస్తాము సర్దుకొనండి అంటే అది తమకు భిక్షమా అని మండిపడుతున్నారు. ప్రభుత్వం మొదట ఒక్కడిఏ ఇచ్చి మిగిలినవి రిటైర్మెంట్ తర్వాత ఇస్తామని చెప్పడం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరిగి జీవోలో 2027 లోపు మిగిలిన డీఏలు ఇస్తామనడం కవ్వింపు చర్యగా భావిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వవలసిన డిఏలు అన్ని ఇచ్చి కూటమి ప్రభుత్వ సంపూర్ణ నిజాయితీని రుజువు చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఉద్యోగులకు పిఆర్సి పై ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘ నాయకులతో ఎలాంటి హామీ ఇచ్చారో అనేది కూడా స్పష్టత లేకుండా పోయిందని, ఇది బాధాకరమన్నారు. గత ప్రభుత్వంలో వారు ఇవ్వవలసిన డిఎలు ఇచ్చాము అని ప్రకటిస్తున్నప్పటికీ, ఈ ప్రభుత్వం ఇచిన హామీలను తుంగలో తొక్కుతూ, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందని తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా ఉద్యోగులకు ఇవ్వవలసిన పిఆర్సి, ఐఆర్ లపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాటిని సాధించుకునేందుకు పోరాటం సాగిస్తామని పలువురు పేర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలు పెట్టినప్పటికీ ఉద్యోగులు శక్తి వంచన లేకుండా సహకరిస్తూ విధులు నిర్వహిస్తున్నారని వారికి ఇచ్చే జీతభత్యాల విషయంలో అంత నిర్లక్ష్యం వహించడం బాధను కలిగిస్తుందని అంటున్నారు. ఏపీ యుఎస్ నాయకులు కే.వి.రత్నం మాట్లాడుతూ 22నెలల బకాయిలు తనకు రావాలని, అవి 50వేల వరకు రావలసి ఉందన్నారు. కుటుంబ పోషణ, పిల్లల చదువులు, వ్యాధి బాధలు, ఇలా ఎన్నో బాధలను ఉద్యోగులు అనుభవిస్తుంటారని పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యప్రసాద్ యాదవ్ కేవలం ఉద్యోగుల ఓట్లతోనే నేడు మంత్రి స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఉద్యోగుల పట్ల సానుకూల వైఖరితో స్పందించాలని కోరుతున్నారు. నెల్లూరు జిల్లా బీటీఏ శాఖ నాయకులు మాట్లాడుతూ డిఏ, ఏరియర్స్ ఇనిస్టాల్మెంట్ లలో ఇస్తామనడాన్ని తీవ్రంగా ఖండి స్తుంది అన్నారు. ఎంతో కాలంగా ఉద్యోగులు ఎదురుచూస్తున్నటువంటి డి ఏ ను ఎట్టకేలకు ప్రభుత్వం ప్రకటించినదనే సంతోషం జారీ చేసిన జీవోతో ఆవిరై పోయిందన్నారు. జీవోలో అరియర్స్ సంవత్సరం తర్వాత మూడు సంవత్సరాల పాటు ఇన్స్టాల్మెంట్లలో ఇస్తామనడం ఉద్యోగస్తులను మోసగించడమేనని ఆ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మణి సుబ్బు, మాస ప్రసాద్ లు తీవ్రంగా ఖండించారు. ఈ విధంగా ప్రకటన చేయడం బకాయిలు ఎగొట్టే కుట్ర లో భాగమేనని, ఇప్పటికే చాలా అరియర్స్ పెండింగ్ లో ఉన్నాయని వారు అన్నారు. ప్రభుత్వం ఎన్నెన్నో వృధా ఖర్చులు చేస్తూ ఉద్యోగస్తుల దగ్గరకు వచ్చేటప్పటికి పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా, ఉద్దేశపూర్వకంగా ఎగొట్టాలనే కుటిల బుద్ధితో ఇలాంటి జీవోలు ఇస్తుందని, ఇది ఎంత మాత్రం తగదని అన్నారు. ఈ జీవో ని వెంటనే ఉపసంహరించుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేసే ఇట్లాంటి చర్యలు తగవని హితవు పలికారు. ఈ విధానాన్ని కొనసాగిస్తే ఈ ప్రభుత్వానికి కూడా గత పాలకుల గతే పడుతుందని హెచ్చరించారు. బకాయిలు వెంటనే చెల్లించి చిత్తశుద్ధి ప్రకటించుకోవాలని కోరారు. ప్రభుత్వాలు ఈ విధంగా మోసం చేస్తుంటే కొంతమంది పోటీ పడి బాకాలు ఊదడం సిగ్గు చేటని, అట్టివి మానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వానికి అనుకూల వాతావరణంలో సాగుతున్న అనేక సంఘాల నాయకులు సైతం ప్రభుత్వం వదిలిన జీవోను ఉపసంహరించుకుని ఉద్యోగులకు సముచిత న్యాయం చేయాలని కోరుతున్నారు.

# వక్కిలేరు వాగు ఉద్ధృతి రాకపోకలు బంద్

ప్రజలు తీవ్ర ఇబ్బందులు వంతెన ఎప్పుడో?



ఖాజీపేట, అక్టోబర్ 24, (వుదయం ప్రతినిధి) ఖాజీపేట రావులపల్లె మార్గమధ్యంలోని వక్కిలేరు వాగు నీటి ప్రవాహం ఉద్ధృతంగా మారడంతో రహదారి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వక్కిలేరువాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో రెండు గ్రామాల మధ్య ప్రయాణం నిలిచిపోయింది. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు సహా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వర్షాలు పడినప్పుడల్లా ఇదే దృశ్యం మళ్లీ మళ్లీ తలెత్తుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్రతిసారి వాగు ఉద్ధృతంగా మారగానే మా గ్రామం బయటి ప్రపంచానికి వేరుపడిపోతుంది. పిల్లలు పాఠశాలకు వెళ్లలేరు, రోగులు ఆస్పత్రికి చేరలేరు'' అని స్థానికులు వాపోతున్నారు.మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ చొరవ చూపి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు. ఎన్నో ఏళ్లుగా హై లెవెల్ వంతెన నిర్మించాలంటూ ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రతి వర్షాకాలంలో ఈ వాగు వేదన పునరావృతం కావడం ప్రజల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది.

## వాగ్దేవి అధ్యాపకులు గోపిరెడ్డి భువనేశ్వర రెడ్డి కి డాక్టరేట్



ప్రొద్దుటూరు, అక్టోబర్ 24, (వుదయం ప్రతినిధి) స్థానిక బొల్లవరం లో నివసిస్తున్న గోపిరెడ్డి రామచంద్ర రెడ్డి, లీలావతి ప్రథమ కుమారుడు భువనేశ్వర రెడ్డి డాక్టరేట్ పొందారు. ఇతను వాగ్దేవి కాలేజీ ఈఈఈ విభాగం లో అధ్యాపకునిగా పని చేస్తున్నాడు ఇతనికి సామాజిక సేవకు సంబంధించి మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ అండ్ కామర్స్ అఫైర్స్ కు సంబంధించిన హెల్పింగ్ భారత్ న్యూఢిల్లీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఇతను ఇండియన్ రెడ్ క్రాస్ జీవిత సభ్యునిగా ఉన్నారు. కడప జిల్లా డివిజనల్ రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అతని తల్లిదండ్రులు, బంధుమిత్రులు మరియు కళాశాల మేనేజ్మెంట్, అధ్యాపక బృందం, మిత్రులు అభినందనలు తెలిపారు.

## భారీ వర్షాలకు గ్రామాలలో ప్రజలను అప్రమత్తంగా ఉంచాలి.

- తహసిల్దార్ రాజేంద్ర సూచన



నాయుడుపేట, ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం అన్ని గ్రామాలలోని ప్రజలు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండేలా గ్రామ రెవెన్యూ అధికారులు తగు చర్యలు చేపట్టాలని తహసిల్దార్ ఎం రాజేంద్ర సూచించారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఐదు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలోని ప్రజలను అప్రమత్తంగా చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాలకు ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణా నష్టం కలగకుండా ఉండేవిధంగా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయంలోని సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లేకుండా చూడాలన్నారు. తాహసిల్దార్ కార్యాలయంలో వాతావరణ పరిస్థితిని బట్టి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాయి, అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పోలియోరహిత సమాజాన్ని నిర్మిద్దాం..!

ఇచ్ఛాపురం, అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు అందరం బాధ్యతగా కృషి చేద్దామని ఇచ్ఛాపురం సీఐ చిన్నం నాయుడు అన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జన చైతన్య ప్రదర్శన నిర్వహించారు. రోటరీ కార్యదర్శులు వెంకటేష్, రామ్కోటి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని పుర బాలికొన్నత పాఠశాల వద్ద సీఐ ప్రారంభించారు. పట్టణ వీధుల మీదుగా జరిగిన ర్యాలీలో విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు ప్ల కార్డులను ప్రదర్శించారు.

## పోస్టులు ఖాళీ.. పనుల్లో జాప్యం

శ్రీకాకుళం, ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): జిల్లా పంచాయతీ ఇంజినీరింగ్ శాఖలో కీలమైన ఈఈ, డీఈ, ఏఈ పోస్టులు ఖాళీగా ఉండటంతో పనుల ప్రతిపాదనలు తయారు చేయడం, మంజూరు, టెండర్లు పిలవడంలో జాప్యం జరుగుతోంది. దీంతో జిల్లా అభివృద్ధి, గ్రామీణ ప్రాంత ప్రజలు మౌలిక సదుపాయాలకు నోచుకోలేకపోతున్నారు. ఏఈ వంటి పోస్టులు ఖాళీగా ఉండటంతో క్షేత్ర స్థాయిలో పనుల్లో పర్యవేక్షణ లేకపోవడంతో నాణ్యత దెబ్బ తింటోంది.

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖలో ఎస్ఈ తరువాత అత్యంత కీలకమైన శ్రీకాకుళం, టెక్కలి డివిజన్ల ఈఈ పోస్టులకు రెగ్యులర్ ఈఈలు లేకపోవడంతో ఇన్చార్జిలకు బాధ్యతలు అప్పగించారు.

## పొగాకు బ్యారన్ రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

పొదిలి, అక్టోబర్ 24(ఎ.ఎం.ఎస్): జిల్లాలో 2025-26 పొగాకు పంట కాలానికి వచ్చే నెల 24 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా బ్యారన్ రిజిస్ట్రేషన్ గడువును విధించారు. రూ.100 ఆలస్య రుసుముతో డిసెంబరు 10 వరకు, రూ.400 ఆలస్య రుసుముతో డిసెంబరు 22 వరకు దరఖాస్తు చేసుకోచ్చునని పొగాకు బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 పంట కాలంలో ఎస్ఎల్ఎస్ రీజియన్ 48.10 మి.కిలోలు, ఎస్బీఎస్ పరిధిలో 42.10 మి.కిలోలు పంట ఉత్పత్తికి అనుమతించింది. రైతులు ఎస్ఎల్ఎస్ పరిధిలో బ్యారన్కు 36.65 క్వింటాళ్లు, ఎస్బీఎస్ పరిధిలో 35.65 క్వింటాళ్లను ఉత్పత్తి చేసుకోవచ్చు. అంతకు మించి ఉత్పత్తి చేస్తే అపరాధ రుసుం చెల్లించి అమ్ముకోవాల్సి ఉంటుంది. ఈ ఏడాది లైసెన్సు పొందిన రైతులు 2027-28 వరకు పొగాకు అమ్ముకునే హక్కు ఉంటుందని పొదిలి వేలం కేంద్రం నిర్వహణాధికారి గిరిరాజ్కుమార్ తెలిపారు.

## కొండ జారిన ప్రాంతాన్ని పరిశీలించిన టిడిపి యువనేత గద్దె క్రాంతి కుమార్



విజయవాడ ,అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి): శుక్రవారం మధ్యాహ్నం విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని 6వ డివిజన్ మారుతీ నగర్,

కోకోకోలా వీధి బెల్లపు శ్రీరాములు హై స్కూల్ వద్ద ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కొండ జారిపడిన విషయం తెలుకున్న టిడిపి యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అక్కడకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ స్థానికులతో మాట్లాడుతూ కొండ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలు జాగ్రత్తగా ఉండాలని వర్షాలు కొనసాగుతున్నందున ఎప్పుడైనా కొండ మట్టి జారిపడే ప్రమాదం ఉందని ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి'' అని సూచించారు. తాను ఇక్కడి పరిస్థితిని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కి తెలియజేసి, సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని కోరినట్లు తెలిపారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వ అధికారులు చేపట్టారని వారికి ప్రజలు సంహరించాలని కోరారు.వర్షాల తీవ్రత తగ్గే వరకు కొండ ప్రాంతాల్లో నివసించే వారు అవసరమైతే తాత్కాలిక వసతి గృహాలకు వెళ్లి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా స్టానికి టిడిపి కార్యకర్తలను ఎటువంటి ఇబ్బంది వచ్చినా తనకు గాని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కు గాని తెలియజేస్తే అధికారులను అప్రమత్తం చేసి తగు జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. గద్దె క్రాంతి కుమార్ తో పాటు డివిజన్ టీడీపీ అధ్యక్షులు పడాల గంగాధర్, కొండ్రు రాంబాబు, పి. వాసు, భార్గవ్ తదితరులు ఉన్నారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.